1154



కొత్త తాళి

పాలకోడేటి సత్యనారాయణరావు

4682
1184

'విజయ' అనుబంధ మాలికలో

వెలువడ్డ తొమ్మిదవ నవల

విజయ
80. ధనలక్ష్మీ కాలనీ
మద్రాసు-26

1

విజయ అనుబంధం

'VIJAYA' SUPPLEMENT No: 10
SEPTEMBER 1976

'KOTTHA THALI'

P. SATYANARAYANA RAO

ముఖచిత్రం: గంగాధర్


వెల: చెల్లింపలేనిది
(ఇది 'విజయ' పత్రికతో పాఠకులకు
యివ్వబడ్డ అమూల్య కానుక)

అన్ని హక్కులూ రచయితవి.

ప్రింటర్స్:

విజయా గ్రాఫిక్స్,
8, ఆర్కాట్ రోడ్,
మద్రాసు-600 026.

TPWA133M130



కెరటాలు....

ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్లుగా ఎగిసి ఎగిసి పడుతున్నాయి. ఆ కెరటాలు చేస్తోన్న ధ్వని చెవుల్లో గింగురు మంటోంది. అంత ప్రళయధ్వని చేస్తూ మనుషుల మారణ హోమం చేయడమే తమ లక్ష్యం అన్నట్లుగా ముందుకు వస్తున్నట్లు కెరటాలు ముందుకు వస్తున్నాయి. ఆ కెరటాల తాకిడికి ఒంటరిగా ప్రయాణం సాగిస్తున్న ఆ నౌక తునాతునకలై పోతుందా అన్నట్లుగా వుంది. కుడి పక్కకే ఒరిగిపోవాలో. ఎడమవైపుకే ఒరిగి పోవాలో ఇంకా నిర్ణయించుకోనట్లుగా ఆ నౌక అటూ ఇటూ ఊగుతోంది. ఓడలో ఉన్న....ఎవరది? తనే—అపుసు. తనే....తన ప్రాణాలంటే అపారమైన ప్రేమ ఉన్నా....ప్రేమ వుంటే మాత్రం అవకాశం ఉండొద్దూ? ఆ అవకాశం కోసమే అటూ ఇటూ పరిగెడుతోంటే.... తనతో కూడా రావాల్సిన విజయ చిద్విలాసంగా అలా నవ్వుకోవటం ఏమిటి?....గాలివేగం పెరిగింది. దాంతోపాటుగా కెరటాలు ఇంకా ఎత్తుకు ఎదిగటం ప్రారంభించాయి. ఇలా ఎదిగి, ఎదిగి....ఈ నౌకను ముంచేస్తే?....ఒక చినుకు, రెండు చినుకులు....ఒక కెరటం విరుచుకు పడింది నౌక మీదకు. నౌక ఆ దెబ్బకు బెంబేలు ఎత్తి

పోయింది. అందుకే అటూ ఇటూ ఊగటం మాని, ఒక వైపుకే ఒరగటం ప్రారంభించింది. అంతే?...తను గట్టిగా పట్టుకొన్న ఆ కర్రముక్క కూడా విరిగిపోయి, నీళ్ళకేసి చూస్తోంది. తను పడిపో తున్నాడా?....నీళ్ళలోకి, ఈ తుఫానులో, ఈ కెరటాల వలలోకి పడి పోయి....పడిపోయి... అయినా విజయ అక్కడే అలాగే నిలుచుంది. తనకు సాయం చెయ్యకుండా....మరొక్క కెరటం....తను నీళ్ళలోకి పూర్తిగా జారిపోయినట్లే....తన చెయ్యి అందుకొనే యత్నమైనా, తన చెయ్యి అందించే యత్నమైనా చెయ్యదేం విజయ?....ఇంకొక్క కెరటం వచ్చి తన్ను పూర్తిగా కబళించి వేసింది....

—మురళికి హఠాత్తుగా మెలుకువ వచ్చింది. అతనికి ఇంత క్రితం వచ్చిన కల ఇంకా నిజంలాగే అనిపిస్తోంది: ఒళ్ళంతా పట్టిన చెమట, నిజంగా సముద్రంలో మునిగినట్టే అనిపించింది.

కల గుర్తు తెచ్చుకొంటే మురళికి ఆశ్చర్యం కలిగింది. విజయ అలాగే చేస్తుందా?—తను సముద్రంలో మునిగిపోతున్నా చేయూతను ఇవ్వనే ఇవ్వదా? తన నాశనం అంతా తేలికగా చూస్తూ ఉండుకోగలదా?

తెలీదు.

తెలీదు అని ఈ రోజున అయితే మురళి అనుకోగలుగు తున్నాడుగానీ ఇంత క్రితం అలా అతను ఏ రోజూ అనుకోలేక పోయేవాడు.

విజయకేసి చూశాడు మురళి.

విజయ నిశ్చింతగా గుండెలమీద రెండు చేతులూ వేసుకొని నిద్రపోతూ ఉంటుందని అతను అనుకొన్నాడు. కానీ విజయ ఆ క్షణంలో అలా లేదు—విజయ మెలుకువగానే ఉన్నట్లు ఆమె కదలి కల వల్లనే తెలుస్తోంది. విజయ ఇంకా నిద్రపోలేదన్నమాట!

మురళి తలెత్తి కిటికీలోంచి బయటకు చూశాడు. పుచ్చపువ్వు లాంటి వెన్నెల ప్రపంచాన్ని అంతా పరికించి చూస్తోంది. ఆ వెన్నెలలో ముద్దమందారపు చెట్టు తనకున్న పూలతో నిండుగా నవ్వుకొంటు న్నట్లుగా వుంది. వాటి పక్కనే వున్న నైట్‌క్వీన్ పూలు తమ పరి మళాన్ని ప్రవాహంలా పంపి అన్నిటికీ వాసన కలుగజేస్తోంది.

మురళికి బాధ కలిగింది—విజయ ఎందుకు ఇలా అయి పోయింది?

ఇంతక్రితం జీవితం ఇంత నిస్సారంగా గడిచేది కాదు. ఇంతటి అందమైన వెన్నెల వృథాగా పోయేదే కాదు. ఇంతటి ఇంపైన రాత్రి ఎందుకూ పనికిరాకుండా గడిచేదే కాదు....

ఈ రోజు....

ఈ రోజు వేరు. విజయ తనకు అందేంత దూరంలోనే వున్నా, మానసికంగా ఎంతో దూరంలో వుంది.

విలువైన వెన్నెలనంతా కాలం కాజేస్తోంది. ఏమీ చేయలేని అసమర్థుడిలాగా వుండిపోయాడు మురళి.

అతనికి ఆ క్షణంలో, ఆ వెన్నెల్లో విజయ అందం అంతా జుర్రుకు తాగాలని అనిపించింది. అయినా అది ఈ క్షణంలో జరగని పని అని అతనికి తెలుసు. అందుకే—[illegible]

మురళి పక్కమీద నుంచి లేచాడు.

తలగడకింద వున్న [illegible] నవల "[illegible]" తీశాడు. ఎంత అందమైన నవల! ఎంత [illegible] సమ్మోహనం [illegible]— [illegible] శీలం చెడితే, సముద్రం ఈదుకు [illegible] క్షేమం పొందవచ్చు!—తెలుగు దేశంలో ఇంతా అలాంటి [illegible] రాలేదు. వచ్చినా తనకు [illegible]. అలాంటి సాహసాలే వుంటే... విజయ ఇలా ఇంత నిర్లిప్తంగా వుండేది కాదు.

నైట్‌స్టార్ వెలుగులో కింద వున్న ఫొటోఫ్రేములో అందంగా తామిద్దరూ....ఎంత అందమైన క్షణాలవి! ఎన్ని యుగాల పుణ్యమో అది!! ఎక్కడికి పోయింది ఆ గతం? ఎక్కడ చిక్కుకు పోయింది తాను పొందాల్సిన ఆ భవిష్యత్తు?

పుస్తకంలో అక్షరాలు అతనికి కనపడటంలేదు. ఆ గుడ్డి వెలుగులో చదువుతోంటే కష్టంగా వుంది.

లేచి లైటు వేశాడు. ఆ లైటు వెలుగు భరించలేకున్నట్లుగా విజయ కళ్ళొకసారి గట్టిగా మూసుకొన్నాయి.

మురళి నెమ్మదిగా విజయ దగ్గర కొచ్చాడు. గట్టిగా పిలవటం

ఇష్టం లేదన్నట్లుగా ఏదో రహస్యం చెబుతున్నవాడిలాగ పిలిచాడు.
"విజయా!"

విజయ పలకలేదు.

పలుకుతుందని మురళి అనుకోలేదు. అయినా ఆశ!

మళ్ళీ వచ్చి తలగడ సరిచేసుకొని, పుస్తకం తీసి, అక్షరాలు చదవటమే తప్ప భావం మనసులోకి ఎక్కక పోవటంతో—తలగడ కింద నుంచి సిగరెట్ తీసి నోట్లో పెట్టుకొన్నాడు మురళి. అగ్గిపెట్టె కోసం వెతుక్కుంటే అది విజయ చేతుల్లో వుంది.

"విజయా....అగ్గిపెట్టె ..."

విజయ చేతుల్లోంచి అగ్గిపెట్టె బయట పడింది.

సిగరెట్టు వెలిగించుకొని అగ్గిపుల్ల ఆర్పేసాడు.

రెండుసార్లు పొగ పీల్చి, బయటకు వూది ఆ తర్వాత నెమ్మదిగా సిగరెట్ కిటికీలోంచి బయటకు విసిరేశాడు. అది ఆ వెన్నెల్లో నగ్నశిలా ప్రయాణం చేసి మందారపు చెట్టు మొదల్లో పడింది. కొంచసేపు యుద్ధంచేసి ఆ తర్వాత ఆరిపోయింది.

గడియారంకేసి చూశాడు మురళి—పన్నెండూ ఇరవై అయింది.

తెల్లవారాలంటే ఇంకా చాలా సమయం పడుతుంది

మురళి నెమ్మదిగా విజయమీద చెయ్యి వేశాడు. విజయ ఒక సారి తలెత్తి అతన్ని చూసి పక్కకు తిరిగి పడుకుంది ఏమీ అనకుండానే.

మురళికి చివుక్కుమంది.

చేయనినేరానికి ఈ శిక్ష అయితే, అదే నేరంచేస్తే....! ఏమో!

"విజయా!...."

విజయ ఏమీ జవాబివ్వలేదు.

"విజయా! అంతా అబద్ధం విజయా!"

"ఏదంతా?" అనడిగింది విజయ హఠాత్తుగా.

"అదే! నువ్వు అనుకొంటున్నది...."

"నేనేం అనుకొంటున్నానో మీకు తెలుసా?"

"ఆ—"

"అది అబద్ధం అని అనుకొంటున్నారా!"

"ఆ—"

"అలా నేను అనుకోవటం లేదు. మీకు మీ ఇష్టం వచ్చినట్లు అనుకో గలిగితే, నేనూ నా ఇష్టం వచ్చినట్లు అనుకోవచ్చుగదా!"

"సారీ, విజయా!...."

విజయ విసురుగా అంది—"సారీ-సన్నింక డిస్టర్బ్ చెయ్య కండి. మీరేం చెప్పినా నమ్మేంత ఘోరమైన స్థితిలోంచి ఎప్పుడో బయట కొచ్చేశాను."

"నేనేం అంత ఘోరమైన అబద్ధాలు ఏవో ఇంతవరకూ ఆడలేదు."

"ఇకముందు ఆడతారేమో!"—విజయ అన్న మాటకి నవ్వొచ్చింది మురళికి

"తప్పు చెయ్యబోయే నేరానికి ఈ రోజు శిక్ష..."

"చెయ్యబోయే నేరమేగా!"

"అదికాదు విజయా ..."

"నాకు నిద్ర వస్తోంది" అంది విజయ సంభాషణ తుంచేస్తూ. దుప్పటి తీసుకొని ముసుగెట్టుకొంది.

మురళికి అంతక్రితం వరకూ విజయను చూసే అవకాశమైనా వుండేది. ఇప్పుడదీ లేదు.

విజయ మనసంతా మబ్బులు కమ్ముకున్నాయి. ఆ మబ్బుల ప్రభావంవల్ల అతని జీవితంలో వానలు కురవబోతున్నాయి. ఆ వానలు ...ఏమో! వరదలై అతని కుటుంబాన్నే ముంచేస్తే—

మురళి పుస్తకం తీశాడు. పుస్తకంలో తుఫాను భీకరంగా వుంది. సముద్రం మధ్యలో ఆ ఓడ ప్రకృతికి ఎదురు తిరగడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది.

2

పెళ్ళయింది కాబట్టి పందిట్లో హడావిడి తగ్గిపోయింది. అప్పుడో పట్టు చీర, అప్పుడో పట్టుపంచె అటూ ఇటూ హడావిడిగా తిరుగుతు

న్నాయి. పందిట్లో మధ్యగా అగ్నిహోత్రం ఇంకా సన్నగా మండుతోంది—అటు ఇటూ ఊగుతూ ఆ సన్నని జ్వాల అందర్నీ పరిశీలనగా చూస్తోంది.

పందిట్లో ఒకమూల పేకాట జోరుగా సాగుతోంది. పేకలో రాజులు, రాణులు, యువరాజులు అందరూ హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. అక్కడ పేక ఆడుతున్న వాళ్ళల్లో యువరాజ శిఖామణులు పేక ఆడుతూనే పందిట్లో తిరుగుతూ ఉన్న కన్యామణులను వెతుక్కుంటూ నేత్రపర్వం చేసుకుంటున్నారు.

భోజనాలయిపోయాక కుర్రకారంతా పేకాటదగ్గర చేరితే కొంచెం పెద్దతరహా వాళ్ళంతా ఇంకోచోట సమావేశమయ్యారు. పెళ్ళిలో జరిగిన విశేషాలగురించీ, జరగవలసి ఉన్న - జరగని కొన్ని లాంఛనాలగురించీ, చేయవలసిన మర్యాదలగురించీ....ఇలా ఎన్నో విషయాలగురించి ఒకేసారి అందరూ మాట్లాడుకొంటున్నారు.

అప్పుడు ఎలా మళ్ళిందో ప్రసంగం కానీ, జాతకాలమీదుగా ఆ తర్వాత నెమ్మదిగా సాముద్రికం మీదకు మళ్ళింది. హస్త సాముద్రికం అసలు ఓ శాస్త్రమా కాదా అనే విషయం చర్చించినంతసేపు తర్కించాక, అసలు సాముద్రికం ఓ హంబక్ అని అందరూ అన్నా విన్తోండే ఒకతను అన్నాడు ఉన్నట్టుండి-

"హస్త సాముద్రికం ఇప్పుడు సరిగ్గా-ఎవరూ సరిగ్గా చెప్పలేకపోతున్నారు కాబట్టి మీరంతా ఇలా అంటున్నారేగానీ సరిగ్గా స్టడీ చేస్తే సాముద్రికంవల్ల భూత భవిష్యత్తు కాలాలు సరిగ్గా చెప్పొచ్చు."

ఎవరో నవ్వారు: "సరిగ్గా చేస్తే అని చెప్పటం తేలికేగాని, సరిగ్గా చెయ్యటం ఎంత కష్టమో మీకేం తెలుసు!"

"అందుకే అంటున్నాను....సరిగ్గా స్టడీ చేస్తేనే సరిగ్గా చెప్పగలగటం జరుగుతుందని! ఇప్పుడు చెట్టుకింద ఓ చెయ్యి చూపిస్తే కాని పావలాకో, పదిపైసలకో మీ జీవితం గురించి చెప్పగలిగేవాళ్లే ఎక్కువయిపోయారు. ఇలాంటివారి వల్లే హస్తసాముద్రికం హంబక్ అనిపిస్తోంది!"

"అంటే పావలా బదులు పాతిక రూపాయలు తీసుకుంటే మంచి శాస్త్రజ్ఞుడన్నమాట!"

అతను నవ్వి అన్నాడు: "నేను చెప్పేది అదికాదు. పాతిక రూపాయలు తీసుకోవటంవల్ల శాస్త్రం విలువ పెరగదు. అలాగని పదిపైసలు తీసుకొంటే శాస్త్రం విలువ తగ్గినట్లు కాదు. కానీ శాస్త్రం పట్ల దీక్ష, గౌరవం ఉన్నవాడు ఊరకే చెప్పినా శాస్త్రం విలువ తగ్గనే తగ్గదు. ఆ గౌరవంలేకపోవటం వల్లే, చేతిలో ఉండే ఏవో రెండు రేఖల పేర్లు తెలుసుకోగానే సాముద్రికం అంతా వచ్చుననే భావంతో బయలుదేరి చెట్లకింద చేరి చేతులు చూసేవారి వల్ల మీకు ఇలాంటి అభిప్రాయమే కలుగుతుంది. ప్రతివాడి జీవితంలో కష్టాలు ఉంటాయి. కష్టంలో ఉన్న సమయంలోనే దేవుడు, జాతకం, సాముద్రికం గుర్తొస్తాయి. చేతిలో డబ్బులు నాలుగు ఆడేరోజున ఎవడూ మంచి రోజులు ఎప్పుడున్నాయా అని ఆలోచించడు. ఈ మాత్రం ఆలోచించగలగటం వల్లనే ఈ చెట్లుకింద సాముద్రికం చెప్పేవారు ఇంకా చెప్పగలుగుతున్నారు!"

ఇంత దీర్ఘంగా అతను చెప్పేసరికి అందరికీ అతనంటే కొంచెం గౌరవం పెరిగింది.

ఒకతను అడిగాడు: "మీకు చెప్పటం వచ్చా. చేతులు చూసి మా జీవితాలు ఎలా ఉంటాయో?"

నవ్వాడు అతను.

"మీరు ఏమీ అనుకోరనే అడుగుతున్నాను—కొంచెం నా చెయ్యి చూసి చెప్పండి."

ఆ మొదటివ్యక్తి ఏమీ అనలేదు. చిన్నగా నవ్వి ఊరుకున్నాడు!

"మీరు అనుమానించవలసిన అవసరంలేదు. చెప్పండి. మీకెంత ఫీజు ఇవ్వాలంటే అంతా ఇచ్చేస్తాను!"

"అంటే పాపలా అడిగితే అది అబద్ధం, పాతికరూపాయలు పుచ్చుకొంటే నిజమూ చెప్తుందనా?"

"ఛ, ఛ—నాకా ఊహలేదు. మీరు చెప్పింది వింటే, మీకు ఈ శాస్త్రంలో మంచి పరిచయం ఉందని తెలుస్తోంది. అందుకని.... భవిష్యత్తులోకి చూడగలగటం గొప్ప వరం. అలా ఒక్కసారి నా భవిష్యత్తులోకి తొంగి చూసి చెబితే, నేనెంతో సంతోషిస్తాను!"

అతను క్షణం ఆగి చెయ్యి చూపాడు. మొదటి వ్యక్తి చిన్నగా నవ్వుతూ అన్నాడు. "సరే—మీరన్నది నిజమే! నాకు ప్రవేశం ఉన్న మాట నిజం. అది సరదాగా అభ్యసించినా, ఆ శాస్త్రం అంటే నాకు అపారమైన గౌరవం వుంది! మీరు నాకేమీ ఫీజు ఇవ్వనక్కర్లేదు—చెబుతాను." అంటూ చెయ్యి అందుకొన్నాడు,

క్షణం ఆగి చెయ్యి వదిలేస్తూ అన్నాడు. "చెప్పటం మరిచాను! మీకు నమ్మకం కలగటంకోసం మీ జీవితంలో జరిగిపోయిన సంఘటనలు ఒకటి రెండు చెబుతాను. అవి జరిగాయి అనిపిస్తేనే, మీకు నా మీద నమ్మకం కలిగాకనే, భవిష్యత్తు గురించి ఆలోచిద్దాం! సరేనా! మంచైనా, చెడు అయినా ఏవో కొన్ని సంఘటనలు చెబుతాను. నిజమో కాదో చెప్పండి!" అంటూ చెయ్యి అందుకొని అతను ఏవో ఒకటి రెండు సంఘటనలు చెప్పాడు. ఆ రెండూ ఇవతలి వ్యక్తి తన జీవితంలో జరగాయనే చెప్పటంతో అందరికీ అతనంటే ఆసక్తి పెరిగింది

ఒకరు, ఇద్దరు ... ముగ్గురు, నలుగురు.... సందిట్లో అందరూ అతన్ని తమ చెయ్యి చూడండంటే తమ చెయ్యి చూడమని కోరి మరీ అందరూ చెప్పించుకోవడం ప్రారంభించారు.

సందిట్లోంచి, ఆడవాళ్ళల్లోకి పాకింది ఈ వార్త. ఆసక్తి ఉన్న వాళ్ళంతా అతని చుట్టూ చేరారు.

—విజయకూ ఆ క్షణంలో తన గురించి తెలుసుకోవాలనిపించింది. కానీ అక్కడ ఆడవాళ్ళల్లో ఎవ్వరూ ఇంతవరకూ ముందుకు వెళ్ళి తమ చెయ్యి చూడమని అడగలేదు.

విజయకు తన చెయ్యి చూపించుకోవాలనిపించినా అది బాగుండదనుకొని, భర్త మురళిని ముందుకు తోసింది అతను వద్దంటున్నా వినక.

మురళి చెయ్యి చాపాడు ముందుకు.

అతను చెయ్యి అందుకున్నాడు.

అందరికీ చెప్పినట్లే ముందే చెప్పాడు: "నేను చెప్పేది మీకు అబద్ధం అనిపిస్తే చెప్పండి. కానీ నిజమైనా అబద్ధమని మాత్రం అబద్ధం చెప్పొద్దు! సరేనా?"

"సరే!" అన్నాడు మురళి.

"ఇంకోటి—"

"చెప్పండి!—"

"కొన్ని మీకు కష్టం కలిగించేవి ఉన్నా చెబుతాను. మనసు కష్టపెట్టుకోకూడదు."

మురళి దానికీ సరే అన్నాడు.

చెయ్యి చేసి జాగ్రత్తగా చూసి అన్నాడతను. "మీ జీవితంలో ఇంతవరకూ జరిగిపుండకపోతే జరగాల్సినవి కొన్ని బాగా తెలుస్తున్నాయి. మొదటిది మీ పెళ్ళి...."

ఎవరో నవ్వారు—"నిజమే, ఈ యీడులో ఉన్నవాడికి పెళ్ళి జరిగి అయినా ఉండాలి, లేకపోతే జరగాల్సి అయినా ఉంటుంది."

"అదికాదు నేనసేది—పూర్తిగా వినకపోతే నా చెప్పేది వినండి, మళ్ళీ చెబుతున్నాను—మీకు పెళ్ళి ఇప్పటికే జరిగి ఉంటే—ఇంతకు పూర్వమే ఒక పెళ్ళి తప్పిపోయి వుండాలి. అంటే చివరవరకూ వచ్చి ఆగిపోయి ఉండాలి, ఒకవేళ ఇంకా పెళ్ళికాకపోతే, మీ పెళ్ళి ఇప్పుడు మీరనుకుంటున్న అమ్మాయితో కాక ఇంకోరితో జరుగుతుంది. చెప్పండి మీకు పెళ్ళయిందా, లేదా?"

"అది మీరే చెప్పండి!" ఎవరో అన్నారు.

"చూడండి. ఏ శాస్త్రానికైనా కొన్ని నియమాలు ఉంటాయి వర్తిస్తోంది. రైలు ఉన్నంత మాత్రాన అది నడవదు. దానికి డ్రైవర్ కావాలి, బొగ్గు కావాలి, నీళ్ళు కావాలి. ఇదీ అంతే—కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగితే, మరికొంత దూరం పోగలం లేకపోతే ఇంతే...."

"నాకు పెళ్ళయింది." అన్నాడు మురళి.

"అయితే, మీకు ఇంతకుపూర్వమే ఒక పెళ్ళి కొంచెంలో తప్పిపోయింది కదూ?"

మురళి ఉలిక్కిపడ్డాడు....ఏం చెబుతున్నాడు ఇతను? ఇంతకు పూర్వమే ఒక పెళ్ళి తప్పిపోయిందనా?

విజయ కేసి చూడనక్కర్లేదు. విజయ రెండు చెవులు, రెండు కళ్ళూ ఈ క్షణంలో తనమీదే ఉంటాయనుకున్నాడు మురళి.

"చెప్పండి."

"తప్పిపోలేదు...." అన్నాడు మురళి.

"నిజంగా"—ఆశ్చర్యంగా అడిగాడు అతను.

"అవును!"

"అరె—!" అనుకొని క్షణం ఆగి మళ్ళీ అన్నాడు— "పోనీండి, బహుశా నేనే తప్పయి ఉండవచ్చు. ఇంకోటి అడుగుతాను —దీని సంగతి చెప్పండి—మీకు మీ భార్య కాకుండా ఇంకో స్త్రీతో పరిచయం ఉందా?"

"పరిచయం అంటే...."

"పరిచయం అంటేనా....మీ భార్యకు మీరు ఇవ్వాల్సిన స్థానం ఇంకొకరి కెవరికయినా ఇవ్వటం జరిగిందా? మీరు మీ భార్యతో పంచుకోవల్సిన కొన్ని క్షణాలు ఇంకొకరితో పంచుకోవటం జరిగిందా అని అడుగుతున్నా!" అన్నాడు అతను.

మురళికి నవ్వొచ్చింది. "ఉహూ లేదు."

"అయితే ఆ అవకాశం—సారీ—అలా జరిగేరోజు ఓ క్షణంలో వచ్చి తీరుతుంది. మీ భార్యతో కాకుండా మీరు ఇంకొకరితో ఉండే రోజులూ ఉన్నాయి."

మురళి నవ్వాడు—"బహుశా అలా జరగదు."

"జరిగితీరుతుంది!" అన్నాడు ఆ వ్యక్తి.

మురళి మళ్ళీ నవ్వుతూ అన్నాడు. "అలా మీరు అనుకోవచ్చు గానీ అలా జరగదు...."

—అంటూనే విజయకేసి చూశాడు. విజయ చూపులు అదో రకంగా వున్నాయి. మురళికి నవ్వొచ్చింది—క్షణంలో ఎలా మారిపోయింది? విజయ ఆడది. ఇంకో ఆడదాని పొత్తు సాధారణంగా గిట్టదు. అదీ ముఖ్యంగా ఇంటి విషయంలో....

కొంచెంసేపు తర్వాత మురళి విజయ దగ్గరగా చేరాడు. నవ్వుతూ అడిగాడు—"అతను చెప్పింది అంతా నిజమేననుకొంటున్నావా?"

విజయ ఏమీ అనలేదు. ఆ మౌనంలోనే మురళి చాలా అర్థం చేసుకోగలిగాడు.

"పెళ్ళయిపోయింది కదా—యింటికి పోదాం ఇంకః" అంది విజయ మాట మారుస్తూ.

రిక్షాలో తిరిగి వస్తూంటే మళ్ళీ అన్నాడు మురళి. "వద్దు అంటోంటే విన్నావు కాదు—ఇలాటివి అన్నీ విని మనసు పాడుచేసుకోవటం దేనికి?"

"జరగటంలో తప్పులేదు కానీ అది వినడంలో తప్పు ఉందనా మీ ఊహ?"

"అతను చెప్పినవాట్లో ఏదీ జరగలేదు. విజయా!"

"జరగకపోయినా జరుగుతుందని చెప్పాడు కదా...."

"అదంతా నమ్మాల్సిన పనిలేదు."

"అవును. మామూలుగా అయితే నమ్మేదాన్ని కాను కానీ .."

"ఊఁ....చెప్పు" అన్నాడు మురళి.

"ఎందుకు చెప్పుకోవటం కూడానూ!.... మీ ఝాన్సీగురించి మీరు మర్చిపోయినట్లే మాట్లాడతారేం?" అంది విజయ.

మురళి ఉలిక్కిపడ్డాడు. ఔను, తను ఝాన్సీ సంగతి మర్చే పోయాడు. మర్చిపోబట్టే ఇలా మాట్లాడగలిగాడు. లేకపోతే....

"ఝాన్సీ!....ఎక్కడ వున్నావు ఝాన్సీ....?" అనుకున్నాడు ఒకసారి మురళి తనలో తనే.

3

మనిషి అనుకొన్నవన్నీ అనుకున్నట్లే జరిగితే ఈ లోకంలో ఇప్పుడు ఉన్నదానికన్నా దుఃఖం తక్కువగానే వుండి వుండేది. ఇప్పుడు ప్రతి పనికీ దైవేచ్ఛ అని సరిపెట్టుకుంటూంటే, అప్పుడు అంతా—ఏదైనా ఎదురుతిరిగితే—చేతులారా చేసుకున్నదనీ, చేసుకొన్నవారికి చేసుకొన్నంత అనీ అనుకోవాల్సి వచ్చేది.

మురళి అనుకున్నట్లు జీవితంలో ఏ సంఘటనా జరగలేదు.

పుట్టుక దగ్గర్నించీ అంతే—అతనికి తన పుట్టుక విషయంలో ఏం కొంచెం స్వాతంత్ర్యం ఉండి ఉన్నా, అతను ఏ బిర్లాకో, ఏ టాటాకో కొడుకుగా పుట్టి వుండేవాడు. దేశంలో-ప్రపంచంలో అలాటి బిర్లాలు,

ఎంతోమంది ఉన్నా. తను మధ్యతరగతి కుటుంబంలో పుట్టటం అతని కెంతో బాధ కలుగచేసే విషయం.

—పోనీ పుట్టుక విషయంలో దెబ్బతిన్న తను. కనీసం చదువు విషయంలోనైనా ముందడుగులో ఉండి వుంటే బాగుండేది. ఏ క్లాసైనా అత్తెసరు మార్కులతో పాసవటమే తప్ప క్లాసులు ఫస్టు రావటం అనేది అతని జీవితంలో జరగని సంఘటన.

ఉద్యోగమూ అంతే-"నువ్వేం కావాలనుకుంటున్నావ్?" అని దేపుడో, ఎవరో ఆ పని చేయగలిగినవాళ్ళు అడిగి వుంటే-అతను తడుముకోకుండా అనేవాడు-ప్రధానమంత్రి కావాలనేంత దురాశ అతనికి లేదు-అతని కనీస కోరిక ఏ అయ్యేయస్ ఆఫీసరుగానో వుండి వుంటే....

అవన్నీ కలలు. నిజజీవితానికి చాలా దూరం.

వాస్తవంలో జీవితాన్ని చూసుకొంటే ఏముంది?—కలలన్నీ ఎండమావుల్లా అయిపోయాయి. బిర్లా కొడుకు కాలేకపోయినా బికారికి కొడుకుగామాత్రం పుట్టలేదు. ప్రధానమంత్రి కాకపోయినా, ఏ జిల్లాకో రాజో కాకపోయినా, కనీస సుఖాలతో జీవితం గడుపుకోగలిగే వీలున్న ఉద్యోగం దొరికింది. వీటిల్లో దేనిలోనైనా తృప్తి వెతుక్కొంటే దొరికేదే-కానీ మురళికి తృప్తిలేదు. ఏదో నిరాశావాదంలో గడిపేవాడు జీవితం.

అలాటి జీవితంలో యూన్నీ ప్రవేశించింది—మెరుపులాగ!

వచ్చి....వచ్చి అతని జీవితాన్ని ప్రభావితంచేసి, అతనికి జీవితం అంటే ఆశ, బ్రతుకు అంటే కోరిక కలిగించింది. బ్రతికితే ఇలాగే బ్రతకాలి—ఇంకొకరిలా ఎందుకు? అనే దారికి లాగింది అతన్ని.

జీవితంలో ఇంతవరకూ ఏమీ పొందని మురళికి యూన్నీలో తన కోరిక లన్నిటికీ ప్రతిరూపం కనబడింది.

యూన్నీ....యూన్నీ....

యూన్నీ తప్ప మురళికి "ఇంకేమీలేదు. ఇంకేమీ వద్దు!" అనే అనుకొన్నాడు మురళి.

అలాటి పరిస్థితుల్లో అడిగేవాడు మురళీ యూన్సీని- "నాతో ఏం చూశావ్!"

"నిన్ను!"

"ఏం చూసుకొని పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నావ్!"

"జీవితం!"

"ఏం కోరుకొని నా దరి చేరుతున్నావ్!"

"భవిష్యత్తు!—" అని నవ్వి అనేది యూన్సీ—"నా కోరిక నువ్వు. నా జీవితం నువ్వు. నా భవిష్యత్తు నువ్వు!"

మురళికి నవ్వొచ్చేది. ఆశ్చర్యం కలిగేది. అతనికి ఎంతసేపు ఆలోచించి చూసుకున్నా. తనలో ఎవరైనా కోరుకోగలిగేది ఏముందో అతనికి తెలిసేదికాదు. అందులోనూ యూన్సీ లాటి ఆడది....

"యూన్సీ!— ఎంత చురుకైనదో. అంత అందమైనది. ఆ కళ్ళెంతటి విశాలమో. మనసూ అంత విశాలం; ఆ నవ్వెంతటి నిష్కల్మషమో. ఆ వయసూ అంతే.

యూన్సీ—బహుశా ఏ పురుషుడికైనా కలలరాణి అయ్యే అయి వుండాలి!

జీవితం వసంతంగానే కలకాలం ఉండదు. గ్రీష్మంతో బాటు హేమంతమూ వుంటుంది.

మురళి జీవనం ఎప్పుడూ అలాగే ఉండిపోతుందనుకున్నాడు అతను. కానీ... ఈ విషయంలోనూ మురళి దెబ్బతిన్నాడు. యూన్సీ ఊరికి వెడుతున్నా అని చెప్పి వెళ్ళింది. నెల. రెండు నెలలు ఆమె గురించి తెలియకపోయేసరికి ఆఖరికి మురళే ఆ ఊరు వెళ్ళాడు.

ఆ ఊళ్ళో యూన్సీ లేదు-ఇంకో వూరు వెళ్ళిపోయింది. ఆ రెండో వూరు ఏదో మురళి ఎంత ప్రయత్నించినా తెలుసుకోలేక పోయాడు.

కళ్ళముందు గతం వసంతంలా కదలాడుతోంటే. వాస్తవం అతన్ని తొంగదీసుకొంది.

జీవితంలో పోరాటం ఎరగని అతను. విధికి ఎదురు నిలబడక రాజీపడ్డాడు భవిష్యత్తుతో.

అతను పడ్డ రాజీకి ఫలం-విజయ!

పెళ్ళి జరిగిన రోజునే అనుకొన్నాడు మురళి—గతం అస్పృతం. వర్తమానం....? తెలేదు.

రూన్సీ అతని జీవితంలో గతం అయితే, వర్తమానంలోకి, భవిష్యత్తులోకి దూసుకుపోతూ విజయ....

4

చీకట్లు తొలగిపోయి, తెల్లగా తెల్లవారింది.

మురళికి ఏదో చప్పుడు వినిపించి నిద్రలేచాడు. బాత్ రూమ్ లోంచి నీళ్ళ చప్పుడు. కళ్ళు నులుముకొంటూ లేచాడు. గుండెల మీద నుంచి పుస్తకం ఒళ్ళోకి పడింది.

పుస్తకం తీసి పక్కన పెట్టాడు.

విజయ ఏం చేస్తూ వుండి వుంటుంది అని క్షణం ఆలోచించాడు! మామూలుగా అయితే తను నిద్ర లేచిన వెంటనే భర్తను లేపటం విజయకు అలవాటు. ఈ రోజు అలా జరగలేదు.

అంటే....ఇంకా విజయ కోపం ఇంకా తగ్గలేదన్నమాట!

కోపం రావడానికి తను కారణం కాదు. ఇది అనవసరమైన ఘర్షణ, కోరి కష్టాలు కొనితెచ్చుకోవటం అనుకొన్నాడు మురళి.

అయినా తను చేయగలిగింది ఏమీ లేదు.

—ఎపుడో, ఏదో బలహీనపు క్షణంలో తనే చెప్పాడు రూన్సీ గురించి. ఆ క్షణం అలాటిది! తను రూన్సీగురించి చెప్పిన సంగతి అపుడే మర్చిపోయాడు. అసలు రూన్సీ గురించే మర్చిపోయాడు.

కానీ....విజయ ఇపుడు రూన్సీ గురించి తనకు గుర్తుచేసింది. అంటే, ఇన్నాళ్ళూ....రూన్సీ విజయ గుండెల్లో కాపురం ఉందన్న మాట!

—రూన్సీ గురించి విజయకు చెప్పటం తను చేసిన తెలివి తక్కువ పని అని అనుకొన్నాడు మురళి.

కానీ అదంతా గతజల ప్రేమబంధనం. ఇపుడు దానికి ప్రయోజనం సున్నా.

—సిగరెట్ పెట్టె అందుకొని, సిగరెట్టు అంటించాడు. గుండెల్లోకి పొగ నింపుకొని మళ్ళీ వదిలాడు.

సిగరెట్ పూర్తిచేసి అవతల పారేశాడు. లేచి బ్రష్ అదీ అందుకొని ముఖం కడుక్కోవటం పూర్తిచేసి వచ్చి, వంటింటి గుమ్మం దగ్గర కూలబడ్డాడు.

విజయ కాఫీ గ్లాసు అందించింది. మౌనంగా అందుకొన్నాడు. విజయ కోపం ఇంకా తగ్గలేదు. ఎలా తగ్గించాలి? ఏం మాట్లాడితే యీ కోపం పోతుంది అనుకొంటూ పిల్చాడు.

"విజయా!...."

విజయ ఏమీ జవాబివ్వలేదు.

"....విజయా!—తెగేంత వరకూ దేన్నీ లాగకూడదు విజయా! నేను నిజం చెబితే నమ్మటం లేదేం!"

విజయ చిరాకైన ముఖం చేసి చూపింది. అయినా ఏమీ అనలేదు.

"నిజం విజయా!—నా మాట నమ్ము. ఎవరో వీధిలో ఒకడు చెప్పింది నమ్ముతానంటావు కానీ, నీతో జీవితం పంచుకుంటున్న నా మాట నమ్మవేం?"

"నమ్మవలసింది నిజం!"

"అవును-నేను నిజమే చెబుతున్నాను!"

"మీరు....!? మీరా నిజం చెప్పటం?"

"అవును విజయా!...."

"నిజమే మరి. మీరు చెప్పేదంతా నిజమే!—మరి అతనితో మీకో పెళ్ళి తప్పిపోయినట్లు ఎందుకు చెప్పారు కారు?"

"....అది పదిమందికీ తెలియాల్సిన అవసరం లేదని!"

"కానీ, నిజం చెబుతానని చెప్పారుగా!"

"చెప్పటం వేరు...."

"నిజమే! చెప్పటం వేరు. అలా వుండటం వేరు!—పెళ్ళి తప్పిపోయింది అని చెబితే అది మీ మగతనానికి చిన్నతనంకాబోలు!"

"చిన్నతనమని చెప్పలేకపోవటం కాదు - నా జీవితంలో కొన్ని సంఘటనలు జరిగాయి. అవును, నిజమే! అవి పదిమందికీ చెప్పాల్సిన అవసరమూ లేదు. పదిమందికి తెలుసుకోవాల్సిన అగత్యమూ లేదు!"

"అంత రహస్యంగా ఉండాల్సిన సంఘటనలా?"

"కాదు. కానీ, చెప్పటం అనవసరం. వాళ్ళేం చేయగలరని చెప్పుకోవటం! పదిమంది ముందూ పలచన అయిపోవటం తప్ప ఇంకేం పొందటం ఉండదు!"

"మరి నిజం చెబుతానన్న మీ వ్రతం...."

"వ్రతం లేదు, ఏమీ లేదు. చెప్పదలుచుకోలేదు, చెప్పలేదు. అయినా ఆ క్షణంలో నాకు నిజంగా యివన్నీ గుర్తులేదు."

"ఎందుకొచ్చిన అబద్ధాలు? నేను నమ్ముతాననుకోండి. చెప్పగలవాడు కాబట్టి, అలా జరిగి ఉంటుందని గట్టిగా చెప్పలేక పోయాడు అతను!"

"నిజమా! అతను చెప్పింది జీవితంలో ఇంతవరకూ జరిగి లేదంటే నమ్మవేం?"

"ఎలా నమ్మమంటారు! .... పెళ్ళి ఒకటి కొంచెంలో తప్పిపోయిందని చెప్పగలిగేంత ధైర్యంలేని మీరు నిజం చెప్పటం ఏమిటి? నిజం చెప్పాలంటే ధైర్యం కావాలి! పరికించటం నిజం చెప్పినా చెప్పలేదు. ఇంకోరు చెప్పినా నిజం ఒప్పుకోరు."

"అంతే?...."

"నిజం చెప్పటానికి ధైర్యంలేని మీకు నిజాన్ని నిజంగా ఒప్పుకోగలిగే ధైర్యం ఉంటుందనీ నేను అనుకోను!"

"నిజం చెప్పి నమ్మించలేకపోతున్నాను — ఇక నిజానికి నీవు ఇస్తున్న విలువ ఏమిటి?"

"మీరు ఏది చెబితే అది నిజం అనుకోవడానికి, ఏది కావాలంటే అది అబద్ధం అనుకోవడానికి నేను పిచ్చిదాన్ని కాను!"

"కావు— నీకు ఈ క్షణంలో ఏది చెప్పినా అర్థం కాదు. నీకు కావాల్సింది ఏదో, అది అబద్ధం అయినా నేను అది చెప్పుకుంటూ ఒప్పుకొంటేనే నీకు తృప్తి! అయినా నేనలా చెయ్యను!"

విజయ క్షణం ఆగి అంది "ఒకటి అడుగుతా. చెప్పండి!"

"అడుగు!"

"అతను మీ జీవితంలో గతం గురించి చెప్పిందంతా నిజమే కదా!"

మురళి నవ్వాడు.

నవ్వి నెమ్మదిగా అన్నాడు - "విజయా! ఈ క్షణంలో నేనేది చెప్పినా నమ్మే ఊహలో లేవు. అయినా చెబుతాను - ఏం చెప్పాడు అతను - అతను నాకే కాదు. ఎవరికైనా అదే చెబుతాడు. ఆ సంగతి అతనే చెప్పాడు — కష్టనష్టాల్లో ఉన్నవాడికే జాతకాలూ, హస్త సాముద్రికం అనేవి! సుఖాల్లో తేలేవాడికి వీటి గురించి ఆలోచించే అవసరమే ఉండదు. ఇక ప్రతివాడి జీవితంలోనూ ఏవో ఉండే ఉంటుంది. బజారి స్త్రీల్లో పడటమో, కళ్ళు తిరిగి నేల మీద పడటమో .. ఇవీ ప్రమాదాలు! ఇవీ గండాలు!! ప్రతివాడి జీవితంలోనూ ఇలాంటివి వుండనే వుంటాయి."

విజయ మురళి అంటున్నది ఆపి అంది: "కానీ, మీ జీవితంలో జరిగిందనీ కానీ, జరుగుతుందనీ కానీ చెప్పింది మాత్రం అందరి జీవితాల్లోనూ ఉండదు!"

— మురళి క్షణం ఆగి అన్నాడు: "విజయా! కొంచెం ఆలోచించు. ప్రతి యువకుడికి ఏవో కొన్ని కలలుంటాయి. ఆ కలలకు ప్రతిరూపం ఎవరో ఒక యువతిలో చూసుకోవటము జరుగుతుంది ఆ వయసులో ప్రతి యువకుడికీ అది సహజమైన అనుభవం. ఆ సంగతే చెప్పాడు అతను."

"ఏమిటీ.— మీరెవర్నో ప్రేమించారని చెప్పటమూ, పెళ్ళి తప్పిపోయిందని చెప్పటమూ ఒకటేనని మీ ఉద్దేశ్యమా?— అలాగే, కట్టుకున్న భార్యతో కాక ఇంకోరితో మీకు ఉండి తీరుతుందని చెప్పటమూ సహజమేనని మీ ఉద్దేశ్యమా?.... మీ ఊహలో ఇవన్నీ ప్రతి యువకుడి జీవితంలోనూ జరిగే మామూలు సంఘటనలు కాబోలు!.... మాట్లాడరేం? చెప్పండి!"

విజయ ఆవేశంగా అంటున్నదే ఏమనాలో తోచలేదు మురళికి. కొంతసేపు తర్వాత అన్నాడు నెమ్మదిగా. "చూడు విజయా!....

[illegible]

ఇవేవీ మామూలు సంఘటనలు అని చెప్పటంలేను. కానీ. జరగని సంఘటనలు గురించి బాధపడటం తెలివ తక్కువపని."

"జరగలేదని ఎవరికి చెబుతారు మీరు?"

"అంటే....?"

"అంటేనా? ఝాన్సీతో మీరు సినిమాలకు వెళ్ళారా. లేదా?"

"వెళ్ళాను."

"షికార్లకు?"

"వెళ్ళాను."

"ఝాన్సీని పెళ్ళి చేసుకొందామనుకొన్నారా. లేదా?"

"అనుకొన్నాను. కానీ...."

"జరగలేదు. పోనీయండి. ఝాన్సీ మీ రూంకు వచ్చేదా. కాదా?"

"వచ్చేది."

"మరింకేం? - ఝాన్సీతో ఇన్ని చొరవ గలిగిన మీరు... అతనన్నట్లు ఆ క్షణాలూ పంచుకోలేదని అనుకోమంటారా?"

"విజయా....ఇది అన్యాయం!— నువ్వు ఝాన్సీని చూడలేదు. ఆమెతో మాట్లాడలేదు. ఆమె గురించి ఇలా నీ యిష్టం వచ్చినట్లు అనటం బాగా లేదు." -మురళి కొంచెం గట్టిగా అన్నాడు.

"ఝాన్సీని నేను చూడలేదు. నిజమే. కానీ ఝాన్సీ అందమైనదని నాకు తెలుసు. ఝాన్సీతో మాట్లాడలేదు కానీ పలికితే పగడాలు. నవ్వితే నవరత్నాలు రాలేవని నాకు తెలుసు!"

"విజయా...."

"అలాటి అందమైన స్త్రీకి సాధారణంగా శీలం ఉండదంటారు. అది నిజమే కాబోలు అనిపిస్తోంది ఈ రోజున!"

"విజయా...."

"అవునండీ—ఏం తప్పుంది నేను అంటున్న దాంట్లో?"

"ఝాన్సీని ఆడిపోసుకోవటం నీ ఆడలక్షణం...."

"ఆడలక్షణం అంటే. నీ ఝాన్సీలాగా పెళ్ళయిన వాడితో కాపురం వెలగబెట్టటం కాబోలు!"

"విజయా, ఎంతసేపునుంచో చూస్తున్నాను: చెబితే అర్థం చేసుకోలేకపోతున్నావు. యూన్సీ కాలిగోటికి కూడా నుపోని స్త్రీవి నువ్వు."

"ఆ సంగతి మీరు వేరుగా చెప్పటం దేనికి; అసలంగా అగ్ని సాక్షిగా పెళ్ళాడిన భార్యను కాదని, ఆ యూన్సీని నెత్తికెక్కించుకున్న సంగతి తెలియగానే తెలిపింది ఇదీనూ!"

"యూన్సీ....యూన్సీ .... అని యూన్సీని ఆడిపోసుకోవటం ఎందుకూ? ఎంతసేపూ యూన్సీ గురించి ఆలోచనలే తప్ప, ఇంకెవరైనా అలా ఉంటారనుకోవేం?"

"అంటే....యూన్సీ కాక ఇంకొకరు ఉన్నారన్నమాట!"

"నా మాటకు అర్థం అదికాదు!"

"అర్థం అదో, కాదో ఇంకోసారి మీరన్నది ఆలోచించి చూడండి, తెలుస్తుంది!"

—మురళి ఏమీ అనలేదు, విజయ ఆలోచనలు అన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఈ క్షణంలో ఏమి చెప్పినా, అన్నీ విజయను వేరే అర్థాన్నే స్ఫురింపజేస్తున్నాయి—ఇలాటి క్షణాల్లో ఏమీ చెప్పకపోవడమే ఉత్తమం అనుకొన్నాడు మురళి.

ఇంకొంచెంసేపు అక్కడే మౌనంగా కూర్చొని లేచాడు మురళి.

మురళి గది దాటి బయటకొస్తోంటే అతనికి విజయ అంటు న్నది వినిపిస్తూనే ఉంది—"మనిషి తప్పుచేస్తేనే భయపడాలి. భయపడే మనిషి అంతకు తప్పుచేసే వుండాలి. లేకపోతే ఎందుకొచ్చిన భయం?...."

మురళి ఆదేదీ విననట్లు బయటకొచ్చి బట్టలువేసుకొని వీధి లోకి నడిచాడు.

అల్లదిగో—ఆయిదారు అడుగుల ముందు వెడుతూ కనబడింది సుజాత.

అడుగులు వేగంగా వేసి సుజాతను కలుసుకొన్నాడు మురళి.

5

క్రొందరి జీవితాలు వడ్డించిన విస్తళ్ళయితే, ఎక్కువమంది జీవితాలు చిరిగిన విస్తళ్ళు! వడ్డించేవాడు, చింపేవాడు మళ్ళీ ఒకడేనని అందరి అభిప్రాయము గూడాను! ఏం జరుగుతుందో, ఎందుకు జరుగుతుందో, ఇలా జరగటంవల్ల తమ జీవితాలకు మంచి జరుగుతోందా, లేకపోతే కీడే జరుగుతోందా, అని కూడా ఆలోచించుకునేంత సమయం కూడా ఉండదు సామాన్య మానవుడికి. కొంచెం తర్కించి ఆలోచించే లోపునే ఇంకో ఘటన, తద్వారా జీవితంలో మరో మలుపు—కళ్ళప్పగించి చూడడం వినా చేయగలిగేది ఏదీ ఉండదని పిస్తూ ఉంటుంది ఒక్కొక్కసారి జీవితాన్ని గురించి ఆలోచిస్తుంటే.

సుజాత జీవితం చదువు విషయంలోనూ, ఉద్యోగ విషయంలోనూ, వడ్డించిన విస్తరే అయింది. అందుకోవాలనుకున్నది అందుకోవటంతో బాటుగా ఆ చదువుకు పర్యావసానించే ఉద్యోగమూ అందుకోగలిగింది. ఈ రెంటితోబాటు ఆడదాని జీవితంలో మలుపు తెచ్చే పెళ్ళి కూడా ఏ గొడవా లేక సజావుగా జరిగిపోవడంతో సుజాత తన జీవితం తెరిపిన పడిందనే అనుకొంది.

సుజాతకు అలా అనుకోవటమే మిగిలింది చివరకు—రమణా రావుతో జరిగిన పెళ్ళి కలే అనుకోవాలో, నిజమే అనుకోవాలో కూడా తెలీలేదు సుజాతకు. పెళ్ళయి ఏడాది గడిచిందో లేదో విధి వక్రించి అనుకోని మలుపులోకి తిప్పింది.

రమణారావు స్వతహాగా మంచివాడు. కానీ ప్రతి మనిషి మంచితనానికీ హద్దులున్నాయి. ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క వీక్‌నెస్. కొందరు కాంతకైతే, కొందరు కనకానికి—ఇవంతా దొరకనంతసేపు దొరతనంగా చెల్లుతుంది. దొరికిన రోజునే దొంగ!

ఆ రోజు వాళ్ళ ఆఫీసు చరిత్రలో ఏమో గానీ రమణారావు జీవితంలోనూ, సుజాత జీవితంలోనూ చాలా చెడ్డరోజు. రోజూ చేసే పనే—అది అయినా ఆ రోజున రమణారావుకు ప్రాణంలో

ప్రాణంలేదు. కాష్ కౌంటర్‌లో ఆ క్షణంలో తప్పు జరిగిందో పదివేల రూపాయలు చేతుల్లో తప్పక కనబడ్డాయి రమణారావుకు.

ముచ్చెమటలు పోస్తుంటే ఆ సంగతి బ్రహ్మాజీరావు హెడ్ కాషియర్‌కు చెప్పాడు. ఆయనా, రమణారావు....ఇద్దరూ అన్నీ మళ్ళీ మొదట్నుంచి లెక్కవేసి చూశారు — ఏముంది? పదివేల తరుగూ పదివేలగానే మిగిలింది!

ఒకటా....రెండా.... డు, పదివేలు!

ఎన్నేళ్ళు కష్టపడితే అంత విలువ వేసేటట్లు!- రమణారావుకు ఆలోచిస్తున్నకొద్దీ భయం ఎక్కువయిపోయింది. ఆ క్షణాలలో ఎవరో అన్నారు, "ఎంతసేపు లెక్కేస్తే మాత్రం ఏముంటుంది? పోలీసులను పిలవండి. లెక్కంతా వాళ్ళు చూస్తారు. ఎక్కడినుంచి డబ్బు రావాలో అక్కడినుంచి వాళ్ళే తెప్పిస్తారు!"

రమణారావుకు గుండెలొకసారి ఆవిరిపోయాయి. అంటే.... వీళ్ళు పోలీసులను పిలిస్తే....వాళ్ళొస్తారు....వచ్చి....

వచ్చి, ఏం చేస్తారు?....

తెలీదు.

తెలీదు కానీ ఊహించుకోవటం కష్టంకాలేదు రమణారావుకు. పదివేలు దొరకటం కానీ, ఏదో ఒకటి జరిగేటంతవరకూ తను దోషి. తన నిర్దోషిత్వం ఎలా తెలుస్తుంది ఎవరికైనా... ఏం చెబితే నమ్మతారు ఎవరైనా?

పదివేలు కళ్ళబడితే, ఎవరైనా నీతి నియమాలను నీళ్ళు వదులుకుంటారనేది రమణారావుకు ఎవరూ వేరేగా చెప్పనక్కర్లేదు.

ప్రపంచంలో హరిశ్చంద్రులు, శ్రీరామచంద్రులు. వీళ్ళందరూ కథల్లోనే మిగిలారు కానీ నిజజీవితంలో ఒక్కరూ అలా ఉండరు. అలాంటప్పుడు, ఎవరో, ఆ మహానుభావుడు, ఎవరు కొట్టేసాడో- పొరబాటున తనే ఎక్కువ ఇచ్చేసాడో....ఏమో. ఏది జరిగినా జరిగింది ఒకటే—ఆ పదివేలు పొందిన ఆ వ్యక్తి. నీతి నియమం అనుకొంటూ ఆ డబ్బు తెచ్చి మళ్ళీ అప్పజెప్పటం అనేది ఎప్పటికీ జరగని సంగతి—

అంటే....

రమణారావుకు స్పష్టంగా తెలుస్తోంది — చెయ్యని నేరం తనది. అయినా శిక్ష మాత్రం తనకే.

రమణారావుకు జీవితం అంటే భయమూ, ఆశా రెండూ కలిశాయి. బతికి ఉంటే బలుసాకు తినవచ్చుననుకొంటూ క్షణం అతని ఆలోచనలను పక్కకు తిప్పాడు.

ఏడాదికిందట పెళ్ళయింది సుజాతతో. ఇంకా ఆ కొత్త మోజయినా తీరలేదు. ఈ పరిస్థితిలో అతనికి సుజాత - ఇలాటి ఇంపటి అఘాతానికి తట్టుకుంటుందో లేదోనన్న సందేహం కలిగింది.

అయినా సుజాత చదువుకొన్నది. ఉద్యోగం చేసుకు ంది. క ప తెలిసినంతవరకూ ఈ దెబ్బకు కొంచెం బాధపడినా ని కొనే ి పంది—అయినా ఉద్యోగం ఉన్న ఆడది ాబట్టి జీవికకు కష్టం చేసుకొన్నాడు.

ఆలోచనలు అలా ఇంకా ఏ రూపూ దిద్దుకోక పూర్వమే, దూరంగా పోలీసు జీపు రావటం చూశాడు రమణారావు.

ఇంకేమీ ఆలోచించకుండా, నెమ్మదిగా రంగంలోంచి అజ్ఞాత వా ంత్రా—నాగ్వకంలోంచి ఏదో తెలీని ప్రపంచంలోకి, ఎక్కడో పారిపోయాడు. బ్రతుకుపై భయపడి- పారిపోయాడు.

సాయంత్రం ఇల్లు చేరేవరకి సుజాతకు భర్తను గురించి పోలీసులు వివరంగా చెప్పారు.

జరిగినదంతా మౌనంగా వింది. ఆ తర్వాత లోపలికి ఇంట్లోకి అడుగు పెట్టింది. ఆ క్షణంలో సుజాతకు దుఃఖం ఏడుపొచ్చింది.

రమణారావు ఆ పని చేసి ఉండడన్న సంగతి సుజాతకు తెలుసు, కానీ ఎవరు నమ్మగలిగే విజం అది?

ఆ రోజు రాత్రి అంతా భర్తకోసం కళ్లు కాయలు కాచేలా వేచి చూచింది సుజాత. ఏ క్షణంలో వచ్చి ం ఏ క్షణంలో ఏ వార్త వినాల్సివస్తుందోనన్న భయమే ఆమెను అలా మేల్కొనేలా చేసింది. క్షణం కళ్ళుమూసుకొంటే ఆ చెవులకు పోలీసుల విజిళ్ళు, పరుగులు, పిస్తోలు చప్పుళ్ళు....ఇవే వినిపించాయి. మనసంతా భయం ఆక్రమించుకొంటే, భవిష్యత్తు జీవితం ఏమవుతుందో తెలీని

సుజాత, భర్తకోసం రాత్రంతా కళ్ళల్లో వత్తులు వేసుకొని కావలా కాసింది.

ఆ రోజు రాత్రి సుజాత జీవితం ఏ మలుపు తిరగబోతుందో అన్న ఆత్రుతతో నింగిలోంచి చుక్కలు చూస్తూనే ఉన్నాయి. ఆ ఇంటి మధ్యగా ఉన్న గాలి ఊపిరి బిగబట్టుకొని కూర్చునిపోయింది.

ఆ కూర్చోవటం రోజులు దాటి, వారాలు దాటి, నెలలు దాటి, ఆఖరికి సంవత్సరాల లెక్కలో పడింది.

ఇప్పుడు సుజాత మనసులో రమణారావు మోహం తగ్గింది. అతని గురించి ఆలోచనలు నెమ్మదిగా తగ్గిపోయాయి

బ్రతుకు ఎందుకో, ఏమి సాధించాలనే కోరికా లేకపోయినా బతుకు బ్రతకటంకోసమే జీవనం సాగిస్తోంది సుజాత.

రమణారావు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో, ఏం చేస్తున్నాడో వస్తాడో, రాడో-ఈ జీవితం మళ్ళీ చిగురించి పుష్పించే అవకాశం ఉందో లేదో సుజాతకు తెలీదు.

6

మురళిని చూసి పలకరింపుగా నవ్వింది సుజాత. తనూ నవ్వుతూ అన్నాడు మురళి - "ఇంకా సరిగ్గా తెల్లవారనైనా లేదు. అప్పుడే ఎక్కడికి బయలుదేరారు?"

సుజాత నవ్వింది.

"ఆడదానికి రెండే స్థలాలు. ఉంటే ఇంట్లో. లేకపోతే...."

"మీలా వీధిలోనా....?"

సుజాత చివాలున తలెత్తింది-ఏమంటున్నాడు ఇతను?

"సారీ....నా ఉద్దేశం ఇలా వీధిలోంచి ఆఫీసుకేనా అని..."

సుజాత నవ్వు ఆపుకుంటూ అంది-"చెప్పాగా, ఆఫీసుకే. నిన్న ఓ ఆఫీసరు వచ్చి ఎంతో బతిమాలి చెప్పి వెళ్ళాడు అతని పెన్షన్ పేపర్లు గురించి. ఈ రోజు ఆ పని చెయ్యాలనే ఉద్దేశంతో బయలుదేరాను."

మురళి నవ్వాడు. క్షణం ఆగి అడిగింది సుజాత-"ఎందుకు నవ్వుతున్నారు?"

"నవ్వక ఏం చెయ్యమంటారు మరి? అందరూ ఆఫీసు వేళల్లోనే పని చేయటం మానేశారు. మీరేమో ఇలా ఇంకా ఊరు తెల్లారకుండానే వెళ్ళి పనిచేయటం చూస్తోంటే నవ్వొస్తోంది."

"మీరలా అనటం ఏం బాగాలేదు. ఆఫీసులో పనిచేయకపోతే ఏం చేస్తారు చెప్పండి. ఆఫీసుకు వెళ్ళేది పనిచేయటానికే కదా! పని చేయకపోతే ఏం తోస్తోంది మరి....మీరు అనుకోవాలేగానీ ఇంకా తెల్లవారలేదని-ఇప్పుడు తొమ్మిది దాటిం...."

"ఎవరో మీ లాంటి ఒకరిద్దరు తప్పితే పనిచేసేవాళ్ళు దాదాపు ఎవరూ లేరు. స్వెట్టర్లు కుట్టుకునే వాళ్ళు కొందరు, కబుర్లు చెప్పుకునేవారు కొందరు. రేపటివరకూ వాయిదా వెయ్యగలిగితే ఆ పని ఈ రోజు చెయ్యటం ఎందుకు అని ఆలోచనే అందరికీ....!"

"ఆ రోజులు పోయాయిలెండి! ఇప్పుడు అందరూ కళ్ళు తెరుచుకొని పనిచేసే తీరాలి. పైగా, ప్రతివారికి వారి బాధ్యత గురించి ఇంకోరు చెప్పాల్సిన అవసరం ఎందుకు తెచ్చుకోవాలి అని అనిపిస్తే బాగుంటుంది...."

"ఆ ఊహ అందరికీ రావాలిగదా....పదిమందికోసం పరిశ్రమ రావాలంటే కష్టం!"

"కష్టమేగానీ అసాధ్యం కాదుగదా!" అంది సుజాత నవ్వుతూ. "అయినా మీరూ బయలుదేరారేం యీ రోజు ఇంత త్వరగా?"

మురళి నవ్వాడు.

"మీకూ ఏమైనా అర్జంటు పని వుందా ఏం?"

మురళి నవ్వుతూ అన్నాడు-"అర్జంటుపని కాఫీ తాగటం!"

"ఆదేం?-ఓహో! తెలిసిపోయిందిలెండి!...." అంది సుజాత చిన్నగా చిరునవ్వు నవ్వుతూ.

"ఏమిటి మీకు తెలిసిపోయింది?"

"మీలాంటి బ్రహ్మచారులకు తెల్లవారేది తొమ్మిది గంటలకే కదా! ఇంతసేపూ ఆ సంగతే మర్చిపోయా...."

మురళి క్షణం తుళ్ళిపడ్డాడు. సుజాత ఏమంటోంది? కానీ,

మీరనుకొంటున్నది తప్పు అని చెబుదా మనిపించింది. మళ్ళీ.... ఎందుకో అతనికే తెలీలేదు.

మౌనంగా వూరకుండిపోయాడు.

కొంచెం ఇద్దరూ నెమ్మదిగా నడిచాక అంది సుజాత-"ఇదుగో, మీ దేవాలయం వచ్చింది. వెళ్ళి నైవేద్యం, ఆ తర్వాత తీర్థమూ పుచ్చుకొని రండి!"

మురళి నవ్వాడు-"మీరేమీ అనుకోనంటే...."

"చెప్పండి...."

"మీరూ రండి. కాఫీ తాగేసి వద్దాం!"

సుజాత క్షణం ఆగి అంది- "వద్దండి! ఇప్పుడే భోజనం చేసి వస్తున్నాను."

"నాకో స్నేహితుడు-మెడిసన్ చదువుతున్నాడు. చెప్తాడులెండి. భోజనాలకు, కాఫీలకు, టీలకు-టిఫినులకు-అన్నిటికీ వేర్వేరు సంచీలు ఉంటాయిట కడుపులో...."

నవ్వింది సుజాత-"అతని మెడిసిన్ అయిపోయిందా?...."

"ఇంకో సంవత్సరంలో అయిపోతుంది"

"అంటే అప్పటినుంచి లైసెన్స్‌డ్ టు కిల్ అన్న మాట. చంపడానికి లైసెన్సు కోసం కాబోలు ఆ చదువు!...." సుజాత నవ్వుతోంటే కూడా నవ్వాడు మురళి.

"రండి. దేవాలయంవరకూ వచ్చి లోపలకు రాకపోతే మా దేవుడికి కోపం వస్తుంది!"

"కోపం కాదు. నష్టం అనండి!"

"పోనీ, అదే...."

సుజాత నెమ్మదిగా అంది "క్షమించండి, ఏమీ అనుకోకండి. కాఫీకి రానంటున్నందుకు."

"పోనీండి, నాతో కాఫీ కలిసి తాగడానికి మీ కింత అబ్జక్షన్ వుంటుందంటే అడిగేవాణ్ణి కాను."

నొచ్చుకుంటూ అంది సుజాత "అలా అనుకోవద్దు. పోనీ సాయంత్రం మీరు మా యింటికి రండి. కలిసే కాఫీ తాగుదాం!"

"నిజంగానే రమ్మంటున్నారా? వచ్చేస్తానంపోయ్ నేను. నా సంగతి మీకు తెలీదు."

"పర్వాలేదు. తప్పకుండా రండి!" అంది సుజాత అడుగు ముందుకువేస్తూ.

• • •

"చూశారూ, మీరు రమ్మన్నారు, నేను వచ్చేశాను" అన్నాడు మురళి నవ్వుతూ.

సుజాత తలుపు పూర్తిగా తీస్తూ అంది. "రండి, మీరు వస్తారనుకొంటూ వున్నాను. మీరూ వచ్చారు."

లోపలికి వస్తూ అన్నాడు మురళి. "ఒక ఆఫీసు అని పేరేగానీ, నిజంగా మనలో చాలామందికి ఎవరెవరో కూడా తెలీదు."

"ఆఫీసు పెద్దది కాబట్టి అంతే. పైగా ఇదే ఏ చిన్న ఊరో అనుకోండి. అప్పుడు అందరికీ అందరి గురించి తెలిసే అవకాశం వుంటుంది. ఇలాంటి పెద్ద వూళ్ళల్లో పక్క యింట్లో ఎవరున్నారు, వాళ్ళెవరు, వారి కష్టాలేమిటి, సుఖాలేమిటి అని ఆలోచించేవాళ్ళు అసలు వుండనే వుండరు. ఎవరి బతుకు వారిదే; ఎవరి లోకం వారిదే!"

"అది అదృష్టం అనుకోరూ? ... పక్కింటి వారు, ఎదురింటివారు, వారూ వీరూ అందరూ, మన విషయాల్లో జోక్యం కలిగించుకోవటం ఒక్కోసారి యిబ్బందిగా వుంటుందిగదా!"

"ఒక్కోసారి....కానీ ఎక్కువసార్లు కంపెనీ లేక ఒంటరితనం పీల్చటమే జరుగుతుంది - అయినా అలవాటయి పోతుంది లెండి!" అంది సుజాత. అప్పుడే గుర్తొచ్చినట్లు అంది మళ్ళీ— "ఉండండి. కాఫీ తెస్తాను. ఇలా మాట్లాడుతూ వుంటే ఎన్నాళ్ళూ అయినా చాలదు."

మురళి నవ్వాడు

సుజాత వంటింట్లోకి నడిచింది.

మురళి కుర్చీలోంచి లేచి నెమ్మదిగా పుస్తకాల షెల్ఫ్ దగ్గరకు వెళ్ళాడు. షెల్ఫ్ నిండా ఎన్నో పుస్తకాలు. కొత్తవీ, పాతవీ ఎన్నెన్నో పుస్తకాలు. కొన్ని చెదలుతిన్నవి కూడా వున్నాయి. మురళికి సహజ

చ్చింది. ఓ పుస్తకం తీసి చూశాడు-రవీంద్రనాథ్ టాగూర్ పుస్తకం "దీపిక." పేజీలు తిరగేస్తోంటే ఓ ఫోటో కిందపడింది. తీసి చూశాడు. —ఎవరిదో!... బహుశా సుజాత భర్తది అయి వుంటుంది. సుజాతను ఎప్పుడూ ఒంటరిగానే చూడటం జరుగుతోంది కానీ. ఆమె భర్త గురించి ఏ సమాచారమూ తెలీదు. పుస్తకం తీసినచోట పెట్టేశాడు మళ్ళీ మురళి ఫోటోతో సహా.

ఇంకా కొన్ని పుస్తకాలు అటూ ఇటూ తిప్పి చూశాడు.

ఇంకో పుస్తకంలో—సుజాత, రమణారావు తీయించుకొన్న ఫోటో వుంది. అంటే-ఇంతక్రితం చూసిన ఫోటో సుజాత భర్తదే అన్న సంగతి మురళికి నిర్ధారణ అయిపోయింది. ఆ ఫోటో తీసి మరో సారి బాగా చూసి అందులో పెట్టేస్తోంటే, వెనక పెన్సిల్‌తో రాసిన అక్షరాలు కనబడ్డాయి-'సుజాత, రమణ' అని! అంటే అతని పేరు రమణ, వెంకటరమణో లేకపోతే రమణారావో అయి వుంటుందని అనుకొన్నాడు మురళి.

"ఇదుగో, కాఫీ రెడీ...." అంది సుజాత కప్పుతో కాఫీ తెచ్చి మురళికి అందిస్తూ.

మురళి పుస్తకాలు అక్కడే పెట్టేసి కాఫీ అందుకొన్నాడు.

మీ దగ్గర చాల పుస్తకాలున్నాయే!" అన్నాడు మురళి అభినందనగా.

"ఊఁ. కొన్ని పుస్తకాలు పోయాయి కూడా. కొన్నిటి అన్ని లెక్క వేసి చూస్తుంటే, వాటిల్లో పాతిక వంతును పైగా పోనే పోయాయి."

"అందుకే మనవాళ్ళు అన్నారు. పుస్తకం వనితా విత్తం.... అంటూ"

సుజాత నవ్వింది "డబ్బు పోతే పర్వాలేదండీ-కొన్ని పుస్తకాలు పోతే మళ్ళీ దొరకవు! అప్పటికీ ఎక్కడ దొరికినా కొంటూనే వుంటాను. మంచి పుస్తకాలే మనకు నిజమైన స్నేహితులు."

"కానీ.... ఎన్ని పుస్తకాలు కొని చదవగలరు చెప్పండి!"

"అది నిజమే. అన్ని పుస్తకాల ధరలూ ఎక్కువగానే ఉంటున్నాయి ఈ రోజుల్లో. అందుకే మంచివే కొనుక్కోవటం

జరుగుతోంది. పైగా....ఆ పుస్తకాలషాపతను నాకు బాగా తెలుసు. కొన్ని పుస్తకాలు కొనుక్కున్నాగానీ నచ్చకపోతే తిరిగి ఇచ్చేస్తుంటాను."

మురళి నవ్వుతూ అన్నాడు—"నేను మాత్రం పుస్తకాలు అద్దెకు తెచ్చి చదువుతూ ఉంటా!"

"మా కది కుదరదండీ! అక్కడ అన్ని రకాల పుస్తకాలూ ఉంటాయి. కొత్త పుస్తకాలు ఉన్నాయా అని ఒకసారి అడిగితే, ఉన్నాయంటూ ఏవో చెత్త పుస్తకాలు తీసి ఇచ్చాడు. అప్పటినుంచీ అద్దె పుస్తకాల గురించి ఆలోచనే మానేసాను."

మురళి నవ్వాడు...."మీకు తీరిక ఎక్కువగానే ఉందేట్లు ఉందే చూస్తోంటే!...."

నవ్వింది సుజాత. "ఆ! ఆఫీసు వదిలితే ఇక్కేగదా! పుస్తకాల షాపుకు వెళ్ళిన రోజున తప్పితే మిగతా అన్ని రోజులూ అంటికి ఇల్లు చేరుకుంటాను. ఏడింటిపరకూ వంటా, అదీ యిది అయ్యాక అంతా తీరికే!"

"అయితే మరో పని చెయ్యొచ్చుకదా!" అని అడిగాడు మురళి.

"ఏమిటది?—చెప్పండి. తీరిక వేళల్లో ఏం చెయ్యాలో తోచక బతే ఆనస్తపడుతూ ఉంటాను. అంది సుజాత.

"యీ దేశంలో ఆడవాళ్ళకు తీరిక దొరికితే చేసేపని, చెయ్య గలిగే పని ఒకటే—ఏదైనా నవల రాయండి!"

సుజాత నవ్వేసింది "అందరూ పల్లకీ ఎక్కితే...."

"అంతేకానీ రాయలేక కాదన్నమాట!-"

సుజాతకు నవ్వొచ్చింది బాగా "ఆడవాళ్ళంటే ఎంత ఈర్ష్య అండీ మీకు!"

"ఈర్ష్య కాదు, జాలి, ఎప్పుడు వీళ్ళు బాగుపడతారో, ఎప్పుడు వీళ్ళ ఆలోచనలు మంచిదారి పట్టి కొంచెం ఎదుగుతాయోననే ఆలోచన...."

"అంటే, మీ ఆలోచనలన్నీ ఆడవాళ్ళమీదే నన్నమాట!..."

"వాళ్ళు వీకర్ సెక్స్ గదా, వాళ్ళ గురించి మేమూ ఆలోచిస్తే సరిపోతుందని!"

"ప్రపంచంలో అందరి ఉద్యోగాలూ ఒకరే చేసేస్తే....బాగుండదండీ మీ ఊహ!..." నవ్వుతూ అంది సుజాత.

మురళీ ఆ నవ్వులో పాలు పంచుకొన్నాడు.

7

మర్నాడు సుజాత యింట్లోంచి బయటపడి, ఒక్కసారి గడియారం కేసి చూసుకొంటే అప్పటికి టైం ఎనిమిది అవుతోందని వాచీ చెబుతోంది.

'ఇంతసేపు ఇక్కడ వుండకుండా వుండాల్సింది' అనుకొన్నాడు మురళి. కానీ, అనుకోకుండా అలా జరిగిపోయింది. సుజాతతో మాట్లాడుతూ వుంటే, అలా గడిచిపోయింది టైము. ఆ మాటల్లోంచి తేరుకొని బయటపడేసరికి ఎనిమిది అయిపోయింది.

ఆ వేళ సుజాత ఇంట్లోంచి బయటకొచ్చి, బస్టాండ్ దగ్గర నిలబడ్డాడు.

బస్టాప్పుకు ఎదురుగా వున్న పార్కులో చెట్లు ఆకాశంలోకి ఎత్తుగా ఎదిగాయి. ఆ చెట్ల కొమ్మల్లో పక్షులన్నీ దీపమెంతగానే ఇళ్ల వద్దకు చేరుకోవాలనే ఉద్దేశంతో ఆ పాటు పనులన్నీ ముందే ముగించుకుని ఎగిరిపోతూ, చిన్న చిన్న అరుపులు అరుస్తున్నాయి అప్పుడో పడి. ఇప్పటికే పక్షి సమ్మనిగా రెక్కలు టపటప ఆడించుకొంటూ తమ ఉనికిని పరిసరాలకి తెలియజేస్తూ వున్నాయి.

బస్టాండులో ఎవరూ లేరు.

మురళి ఒంటరి వాడిలా మిగిలాడు.

ఇంటికి వెళ్ళాలంటే బస్సు దొరికాక ఇరవై నిమిషాల ప్రయాణం. బస్సు దొరకటమనేది అదృష్టమే. దొరికితే క్షణాల్లో కదా ఇంటికే. లేకపోతే గంట, రెండు గంటలయినా మోక్షం వుండదు. ఏదో బొమ్మలాటలానే కాంతతో పిలిచి రావటమేగానీ, వచ్చాక, ఈ పట్నం బతుకు ఎంత ఎండమావి జీవితమో, ఎంత రసహీన మైనదో గానీ తెలీదు.

ఈ పట్నంలో ఏదో బతకటమేగానీ, ఏముంది ఈ మనుషుల్లో వున్న గొప్పతనం?

మురళికి నవ్వొచ్చింది. కొన్నాళ్ళక్రితం వరకూ ఎప్పుడూ ఆతనికి ఇలాటి ఊహలు రాలేదు. కానీ ఈ రోజు.... హో... ఎందుకో.... ఆ ఆలోచనలు కొత్తదారి పడుతున్నాయి.

బస్‌స్టాపుకొచ్చి గూడా అప్పుడే పది నిమిషాలైపోయింది. ఇంకా ఎక్కడా బస్ జాడలేదు. ఇలా అయితే, తొమ్మిదయినా ఇల్లు చేరటం వుండదు.

అప్పుడు ఇంటికి వెడితే విజయ.... విజయ ఏం చేస్తూ వుంటుంది? మామూలుగా అయితే, మొదట ఇంత ఆలస్యం వచ్చినందుకు చిన్న తగువు, ఆ తర్వాత రాజీ.... ఆ తర్వాత...

కానీ ఈ రోజు వేరు.

విజయని అదో రకం మనస్తత్వం అనుకొన్నాడు మురళి. చాలా చిన్న విషయం ఇది. ఎవరో చెప్పనమాటమీద ఇంత పట్టుదల ఎందుకు కలుగుతుంది ఈ ఆడవాళ్ళకు? తెలీదు... ఇదే [illegible] లాటరీలోనో—మరో లక్ష రూపాయలు వస్తాయంటే [illegible] కాదు. కానీ—ఈ విషయంలో తను పొందాలనుకొనే సుఖం, తన వాక్కు—ఏ ఆడదీ ఇంకో ఆడదానితో పంచుకోదేమో!— [illegible] విజయా అంతే— ప్రతీ రూలుకు ఒక మినహాయింపు ఉన్నా ఈ ఒక్క విషయంలో మినహాయింపు లేదేమో!

ప్రపంచంలో ప్రతి ఆడదీ ఇంతేనా?

ప్రతి స్త్రీకి సవతి పోరంటే ఇంతే భయమా?

విజయ తనకు ఏం కొరత చేస్తోందని, తను ఇంకో స్త్రీ కోసం ఆరాటపడటం?

అదంతా విజయలో వున్న భ్రమ; భవిష్యత్తు అంటే అర్థంలేని భయం.

మురళికి నవ్వొచ్చింది. ఈ భయాలన్నీ కొంతకాలానికి సమసిపోతాయి. ఆ కొంతకాలమే కొంచెం ఇబ్బందికరమైన కాలం. ఈ కాలంలో కొంచెం జాగ్రత్తగా వుంటే....అనుకొన్నాడు మురళి.

దూరంనుంచి బస్సు వస్తున్నట్లు ఆ లైట్లు చెబుతున్నాయి. బస్సు దగ్గరకు రాగానే ఎక్కాడు.

బస్సు దిగి ఇంటికి నడుస్తోంటే, ఇంట్లోంచి మామూలుగా కనపడవలసిన లైటు కనబడలేదు మురళికి.

విజయకు కోపం పెరిగి....ఊహూ, వెళ్ళదు....విజయకు బాగా తెలుసు, స్త్రీకి స్థానం భర్త దగ్గరేనని....ఏ పరిస్థితిలోనైనా—తనతో గొడవపడ్డా—తనను వదిలి పుట్టింటికి వెళ్ళదు. అసలు విజయకు ఆ ఊహ కూడా రానే రాదు అనుకున్నాడు మురళి.

ఇల్లు దగ్గిర పడేకొద్దీ మురళికి కొంచెం ఇబ్బంది కలిగింది. తను తప్పు చేశాడు. ఆఫీసు అయిదింటికి అయిపోతే, ఆరింటికి అయినా తను ఇల్లుచేరాల్సింది. కానీ... అప్పుడే తొమ్మిది అయింది. తను సుజాత వాళ్ళ యింటికి వెళ్ళి రావటం తప్పు చేయటమే అనుకొన్నాడు మురళి.

అయినా ఇప్పుడు అనుకొని లాభంలేదు. ఈ ఒక్క రోజుకూ ఏదో ఒకటి చెపితే....రేపట్నుంచి వేళకు ఇల్లు చేరుకొని తీరాలని నిశ్చయించుకొన్నాడు.

తలుపు తట్టాడు మురళి.

రెండు మూడు నిమిషాల తర్వాత తలుపు తీసింది విజయ.

ఎంతోసేపు ఏడ్చినట్లు ఆ కళ్ళు చెబుతూనే వున్నాయి. మురళికి బాధ కలిగింది.

షర్టు విప్పుకొంటూ అన్నాడు—"సారీ, విజయా-ఆలస్యం అయిపోయింది."

విజయ ఏమీ అనలేదు. ఒకసారి భర్త ముఖంలోకి చూసి వూరుకొండిపోయింది.

"విజయా-ఇంకా ఆ ఆలోచనలోంచి బయటే పడలేదా?"

విజయ అతనంటున్నది కట్ చేస్తూ అంది "ఆలస్యం ఎందుకయింది?"

మురళి ఈ ప్రశ్న వూహించుకోలేదు. తను ఆలస్యం అయిపోయిందని చెప్పి, సారీ అనటంతోనే అంతా అయిపోతుందని అనుకున్నాడేగాని, ఇలా ఆలస్యం ఎందుకు అయిందంటూ ఆరా

తీసుకుంది విజయ ఆపుకోలేదు. అందుకే ఆ ప్రశ్నకు అతిపెద్ద జవాబు లేకపోయింది.

"చెప్పరేం, ఆలస్యం ఎందుకయింది?"

మురళి క్షణం ఆగి అన్నాడు—"ఆలస్యం అవటానికి లక్ష కారణాలు ఏవి చెప్పమంటావు?"

"ఆ లక్ష నాకు తెలుసు. చిప్పు తిప్పలేకపోవటం, ట్రాఫిక్ మరీ ఎక్కువగా వుండటం, ఫ్రెండ్ రమ్మంటే వాళ్ళ యింటికి వెళ్ళటం, ఇలాటివే కదా ఆ లక్ష కారణాలు!—"

"అవును విజయా, ఫ్రెండ్ రమ్మంటే వాళ్ళ యింటికి వెళ్ళాను."

"నాకు తెలుసు—"

"తెలుసా?...." మురళి ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆ...మీరు ఇలాంటి సమాధానమే చెబుతారని నాకు ముందే తెలుసు!"

"అంటే నేను అబద్ధం చెబుతున్నాననా?"

"అవి నేను అనటం లేదు. కానీ, మీరు ఏం చెబుతారో నాకు తెలుస్తోంది. ఊహించుకోవటంలో కూడా నేమ్మైపోయాను...." అంది విజయ.

"విను విజయా—నేను ఫ్రెండ్ వాళ్ళ యింటికి...."

"వెళ్ళారు. వెళ్ళి....ఏం చేశారు?...."

"విజయా....!"

"పోనీయండి, అదీ నేనే చెబుతాను-వెళ్ళి మాట్లాడుతూ వుండిపోయారు. తీరా మాటలన్నీ అయిపోయాక టైం చూస్తే ఆలస్యం అయిపోయింది. అంతేనా?"

"అవును...."

"మీరు అవును అనికూడా చెప్పనక్కర్లేదు. అదీ నేను ఊహించుకోగలను" విజయ కటువుగా అంది.

"విజయా....నన్నొకమాట చెప్పనిస్తే సంతోషిస్తాను!"

"మీరు చెప్పగలిగే మాటలన్నీ నాకు తెలిసినవే అయితే ఇంక చెప్పటం అనవసరం!"

"అంటే, అది నిజమే అయినా...."

"నిజం కాదు అన్న సంగతి నాకూ, మీకూ ఇద్దరికీ తెలిసినప్పుడు...."

"నీ ఊహ నిజం అయితే, అది నిజం అని చెప్పటం తప్పు అయితే ..."

"నా ఊహ నిజం అయితే — అవును, మీరు చెప్పింది కాదు, నా ఊహే నిజం. ఆ మాటే అన్నా చెప్తాను. ఇన్నాళ్ళూ మనసులో దాచుకొన్నది ఇంకా దాచుకోవటం కష్టం."

"అంటే — ఏమిటి నీ వూహ?"

"ఏమిటంటే — మీరు నన్ను పెళ్ళి చేసుకొన్నారు. ఎందుకు చేసుకొన్నారో మీకూ తెలుసు. నాకూ తెలుసు. నాతో పాటుగా వచ్చే కట్నం పెద్ద కోరికతో నా మెళ్ళో పసుపుతాడు కట్టారు. కాని మీకు నేనక్కర్లేదు. అందుకే ... మీరు మనసారా కోరుకున్న వ్యక్తితో .... నా తప్పు కప్పి...." విజయ కంఠం రుద్ధమై పోయింది.

మురళికి ఆ క్షణంలో విజయ అంటే బాధ, జాలి కలిగాయి. ఏం చెబితే ఈ బాధ చల్లారుతుంది? ఏ నిజాలు ఈ అబద్ధాల లావాను ఆర్పగలవు? ఏ విధమైన ప్రవర్తన అయితే విజయ నమ్మగలుగుతుంది?

"విజయా —" నెమ్మదిగా పిల్చి అన్నాడు మురళి — "పిచ్చి ఊహలు విజయా! నీ తప్పు కప్పి నాటకం ఆడాల్సిన ఖర్మ నాకేమీ లేదు. నాకా ఉద్దేశమూ లేదు. ఇదంతా నువ్వు ఊహించుకొంటూ కల్పించుకొంటున్న నరకం...."

విజయ నీరసంగా తలెత్తింది. ఆ తల ఎత్తటంలో అనుమానం వుంది. ఓడిపోతున్న దౌర్బల్యం వుంది. "అవునండీ. భర్త ఉండీ ఉండని నరకం నుంచి యిన్నాళ్ళూ వచ్చేశాను. కాని.....నరకం ఏ అడవికి పోయి వెతుక్కో నక్కర్లేదు. భర్త మనసులో ఇంకో స్త్రీ కాపురం చేస్తోందంటే ఆడదానికి అదే నరకం. అంతకన్నా వేరే నరకం ఎవరూ ఊహించుకోనక్కర్లేదు. ఊహించుకొన్నా అవి ఊహలకు అందేవి కాదు."

"విజయా....ప్లీజ్....విజయా—"

"నా కేమీ చెప్పనక్కరలేదు మీరు. మనసులో ఇష్టంలేక పోయినా పెదవులమీదనుంచి ప్రేమ చిందించ గలిగే మహానుభావులు మీరు— మీరేమి చెప్పినా నమ్మే స్థితిలో లేను కూడాను!—అయి దింటికి ఆఫీసు అయితే, ఇల్లు చేరటం తొమ్మిదింటికి. ఏం ఆలస్యం అంటే—బస్సులు లేవు అని ఒకరోజు-పని వుంది అని ఇంకోరోజు —ఇవేవీకాకపోతే ఎవరో ఒక స్నేహితుడు. ప్రపంచంలో అందరికీ ఇలాటి స్నేహితులే వుంటే ఇంక ఏ ఆడదీ సజావుగా సంసారం చేసుకొనే అదృష్టానికే నోచుకోదు-" విజయ పలుకుల్లో ఆవేశం వుంది.

మురళి చిన్నగా నవ్వుతూ అన్నాడు—"అంటే నేను ఇన్ని రోజులు అబద్ధం ఆడుతున్నాననే కదా నీ ఊహ!-"

"ఇన్ని రోజుల అబద్ధం గురించి మర్చిపోండి. ఒక్క విషయం- మీరు దాచాలనుకొన్నా దాగని ఆ దౌర్భాగ్యపు నిజం-ఆ ఒక్కటీ చెప్పండి. నాలో ఏం తక్కువయి మీరు ఈ పని చెయ్యాల్సివచ్చిందో అదీ చెప్పండి....ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనుక దాపు దస్తాను!" అంది గద్గదంగా విజయ.

మురళికి ఏ మనాలో అర్థంకాలేదు. విజయది మొండితనం. ఆ మొండితనానికి అర్థంలేదు. వున్నా నిజంకన్నా లేని అబద్ధమే విజయకు కావాల్సింది.

"ఏమీ చెప్పరేం?" అంది విజయ రెట్టిస్తూ.

"ఏం చెప్పమంటావు!...."

"ఏమిటా-అదీ నన్నే చెప్పమంటే చెప్తాను-విను....అవును. మీ దృష్టిలో నాకన్నా ఉన్న గొప్పతనం ఏమిటో చెప్పండి. అవ సరం వస్తే వారం రోజులో, ఓ నెల రోజులో నేర్చేసి అయినా నేర్చుకొంటాను—" అంది విజయ ఉక్రోషంగా.

మురళికి ఏ మనాలో తోచలేదు.

తనదైన ఓ వూహాలోకంలో నివసిస్తోంది విజయ. ఆ ఊహా లోకంలోని కలలు మంచివైతే బాగుండేది. కానీ కావు. విజయ

వ్యూహాలు దారుణంగా తమ సంసారంలోని శాంతిని కొల్లగొట్టేస్తోంటే. అచేతనుడై అలా విండిపోవాల్సి వచ్చింది మురళి.

8

ఆఫీసులో పని చేసుకొంటోంటే వచ్చి పిలిచింది నందిని "సుజీ, ఒన్ మినిట్...."

తలెత్తి చూసింది సుజాత. ఎదురుగా కొలీగ్ నందిని. తనూ నందినీ ఒకే రోజునే ఆఫీసులో చేరటం జరిగింది....తన జీవితం ఓ వెలుగు వెలిగి ఆరిపోయింది కూడానూ! నందిని....ఏమో.... నందిని గురించి నలుగురూ నాలుగు రకాలుగా అనుకొంటారు. ఆ అనుకోవటంలో నిజం ఎంతో, అబద్ధం ఎంతో బహూశా చాలమందికి తెలిసి వుండదు.

"చెప్పు నందినీ...."

"ఒక్కసారి బయటకు రా!"

సుజాత నందిని వెనుక నడిచింది. మెట్లు దిగి కాంటీన్‌లోకి వెళ్ళాక అంది నందిని. "ఏమీ అనుకోకు. ఇపుడు చెబుతున్నానని; నేనూ మాధవరావూ పెళ్ళి చేసుకొన్నాం!"

"పెళ్ళా!"

"అవును. మొన్న గురువారంనాడు .... రామాలయంలో దండలు వేసుకుని, రిజిష్టర్ మారేజీ కూడా చేసుకొన్నాం. కొన్ని కారణాలవల్ల ఎవరికీ చెప్పలేకపోయాం. సారీ...."

"దట్సాల్‌రైట్! మొదట కంగ్రాట్స్...."

నందిని నవ్వింది.

"రేపు ఆదివారంనాడు ముఖ్యమనుకొన్న స్నేహితులను ఓ పదో, ఇరవైమందినో పిలిచి చిన్న టీ పార్టీ చేస్తున్నాం. నువ్వు తప్పకుండా రావాలి!"

"నేనా?" అంది సుజాత కొద్ది ఇబ్బందిగా.

"అవును. నువ్వే; అభినందనలు చెప్పావుగా, పార్టీ ఇవ్వటం ధర్మం."

"నందిని. ఒక్క మాట. ఈ ఒక్కసారికి నన్ను క్షమించు!"

నవ్వుతూ అంది నందిని. "నేనూ ఈ ఒక్కసారికే పిలుస్తున్నాను. దయచేసి రా! మొదటగా పిలిచింది నిన్నే వస్తావుగా!"

సుజాత నవ్వుతూ అంది. "సరేలే ఆయితే. ముందు మీ యిల్లు గుర్తులు చెప్పు. ఏ రెండింటికో బయలుదేరి ఏ అయిదింటికో చేరుకుంటాను."

"అక్కర్లేదు, చాలా తేలిక. మీ ఇంటినించి బయలుదేరాక అరగంటకు మా యింట్లో వుండకపోతే అప్పుడడుగు" అంటూ గుర్తులు చెప్పింది సుజాతకు నందిని.

కాఫీ తాగి బయటకొస్తోంటే అంది సుజాత. "ముందే అడ్వాన్సు పార్టీ ఇచ్చావన్నమాట!"

"కాఫీ కూడా ఒక పార్టీయేనా? రేపురా-అసలు పార్టీ అప్పుడు."

నవ్వుతూ వచ్చి కూర్చుంది సుజాత తన సీట్లో. నందిని గురించి నలుగురూ అనుకొన్న దాంట్లో కొంచెం నిజం ఉందన్న మాట! లేకపోతే, ఇంత హఠాత్తుగా....ఏమో—అలా అనకూడదు. ఈమధ్య దేన్నీ సరి అయిన దృష్టిలోంచి చూడలేకపోతోంది తను. నందిని ఇంతక్రితం ఏదైనా తప్పు చేసిందో లేదో భగవంతుడికి తెలియాలి. ఈ రోజున చేసేది మాత్రం సరి అయినదే. దీన్నిగురించి అనుకోవాలే తప్ప, గతంలోకి తొంగిచూడటం తెలివి తక్కువ పని.

అయినా ఎవరి జీవితం బాగుందని ఇంకోరి జీవితంపై వ్యాఖ్యలు చేయడానికి?

'సీది గాజుమేడ అయితే ఎదుటింటిపై రాళ్ళు రువ్వకు' అనేది ఎవరో చెప్పిన మాట! కానీ ఎంత గొప్ప సత్యం!

ఆలోచిస్తోంటే అనిపిస్తోంది. ప్రపంచంలో ప్రతి వ్యక్తికీ ఓ కథ. కొందరికి మంచి కథ ఒలాస్తే, మరికొందరికి చెడ్డ కథలు మలినాన్ని అంటిస్తాయి.

సుజాత ఇంక ఆ రోజంతా పనిచేయలేక పోయింది. ఆలోచనలు ఆమెను ముసురుకొన్నాయి. ఆ ఆలోచనా తరంగాల్లోంచి

బయటపడి తేరుకునేవరికి ఆఫీసు అయిపోయింది. అందరూ బయటకు దారి తీస్తోంటే తనూ నడిచింది సుజాత.

ఇంటివైపు నడుస్తోంటే గుర్తొచ్చింది-నందినికి ఏదైనా బహూమతి యిస్తే బాగుంటుందని. పర్సు తెరిచి చూసుకొంటే వాంట్లో పాతికకు పైగా ఉన్నాయి. ఈ రోజు కొనుక్కుంటే సరిపోతుంది. రేపు ఎలాగూ ఆదివారం. బజారు అంతా బంద్ అను కొంటూ దారి మళ్ళింది.

షాప్ నిండా జనం. అందరికీ అన్ని రకాల వస్తువులూ ఆరక్షణంలోనే అందిస్తున్నారు ఆ షాపువాళ్ళు. అయినా ఏం కొనాలో తోచలేదు సుజాతకు.

ఒక్కో వస్తువును చూస్తూ నిలబడింది సుజాత. ఏ వస్తువు యిస్తే బాగుంటుందా అని ఆలోచిస్తూ.

అప్పుడు వినిపించింది సుజాతకు ఎవరిదో పరిచయమైన కంఠం-అటు తిరిగి చూసింది. మురళి!

నవ్వింది మురళిని చూసి.

"చెప్పండి. ఏమిటిలా వచ్చారు?"

"మీరెందుకు వచ్చారు?" అనడిగింది సుజాత.

మురళి నవ్వాడు. "ఓ చిన్న ప్రెజంటేషన్ కొందామని."

"నేనూ డిటో మే!"

"ఎవరిదైనా పుట్టిన రోజా?" అనడిగాడు మురళి.

నవ్వి ఊరుకొంది సుజాత. నందినివాళ్ళు మురళికి చెప్పారో లేదో. చెప్పకపోతే తను చెబితే బాగుండదు.

"సరే అయితే. మీ పని కానివ్వండి." అన్నాడు మురళి.

"ముందు మీరు కొనండి."

"మీరు కొన్నాక....దాన్ని చూసి నేను కొంటాను" అంది సుజాత.

"నేను...." అని ఆగిపోయాడు మురళి. అతనికి ఎదురుగా పజదు కనపడింది. ఏదో కొంటున్నట్లు నటిస్తున్నా, ఆమె కళ్ళూ, చెవులూ రెండూ ఇటే ఉన్నాయన్న సంగతి అతనికి తెలుస్తూనే వుంది.

ఎందుకొచ్చింది విజయ ఇక్కడకు?

తెలీదు.

పోనీ విజయను పలుకరించి తనంతట తానే సుజాతకు పరిచయంచేస్తే.... అనవసరం. భర్త కనపడితే వచ్చి పలకరించవచ్చు గదా-విజయే పలకరించకపోతే ఇక తను పలకరించటం అనవసరం ....అనుకున్నాడు మురళి.

"చెప్పండి—ఏం కొంటున్నారు?—" అంది సుజాత.

"దేనికో చెబితే...."

"సరే అయితే—ఫ్రెండ్‌కు ఇవ్వాలి. పెళ్ళికానుక."

"ఊ, అలా చెప్పండి. నందిని కోసమా?—" అని అడిగాడు మురళి.

సుజాత ఒక్క క్షణం ఆగి అంది—"అవును. మీరూ ఆ పార్టీకేనా కొనేది?"

మురళి నవ్వాడు—నవ్వినా, అతనిలో విజయ ఏం చేస్తూ వుంటుందన్న ఆలోచన తలఎత్తింది. తలఎత్తి విజయను చూడొచ్చు. కాని బాగుండదు. అనుకొని పూర్కొండిపోయాడు.

"ఒక పనిచెయ్యండి-నేను ఫొటో ఆల్బమ్ కొంటాను. మీరు ఫొటో ఫ్రేమ్ కొనండి. ఇద్దరమూ చెరోటి ఇవ్వచ్చు!" అన్నాడు మురళి.

సుజాతకు నచ్చింది ఆ వూహ. ఆ ప్రకారమే కొని, పేక్ చేయించుకొని బయటకు నడిచారు.

—మురళికి తెలుసు, విజయ కళ్ళు రెండూ తన ఇద్దరినే వెంటాడి తిరతాయని. అయినా విజయ మూర్ఖత్వానికి భయపడటం తెలివితక్కువ పని. ఓ ఆడదానితో మాట్లాడటమే నేరమైతే—.... విజయలో మార్పు రావాలేగానీ, అందుకోసం తను ఆరాటపడటం అనవసరం అనుకొన్నాడు మురళి.

"చెప్పండి. రేపు మధ్యాహ్నం మీరు మా ఇంటికి రండి. మీకు వీలైతేనే సుమా....వస్తే ఇద్దరం కలిసి వెళదాం నందిని వాళ్ళ ఇంటికి—నాకు—ఏవో గుర్తులు చెప్పింది కనీ—అవన్నీ తెలీటం కొంచెం కష్టం అనిపిస్తోంది. వస్తారా?"

మురళీ క్షణం ఆలోచించాడు... ఈ రోజు ఈ పరిస్థితిలో చూపింది విజయ. ఇంట్లో ఏతుఫాను చెలరేగుతుందో అతని వూహకు సైతం అందటంలేదు. రేపు ఇంట్లోంచి బయటకు రాగలదో లేదో తెలీదు.

"చెప్పండి....పోన్లెండి. వీలుకాకపోతే—" అంది సుజాత.

మురళీ దానికి ఏమీ అనలేదు.

ఉన్నట్టుండి అడిగింది సుజాత—"ఏమిటి ఇందాకట్నుంచీ అదోలా ఉన్నారు మీరు?"

మురళీ ఉలికిపడ్డాడు.

—సుజాత తనలో మార్పు గమనించిందా

నవ్వు పెదవులమీదకు తెచ్చుకుంటూ అన్నాడు—"చిన్నప్పటి స్నేహితుడే అనుకొంటా. ఒకతను కనపడ్డాడు—అవునా కాదా అనే ఆలోచనలో పడ్డా!"

నవ్వుతూ అంది సుజాత—"దీనికి ఆలోచన కూడా ఎందుకు? వెళ్ళి ఫలానా మీరేనా అని అడిగితే సరి. అతనే అయితే సరేసరి కాకపోతే సారీతో సరి!"

"పోన్లెండి, పదండి....అతను కాకపోవచ్చు అనిపిస్తోంది!" అన్నాడు మురళీ సంభాషణ తుంచేస్తూ.

సుజాత పక్కనే తను నడుస్తోంటే—వెనుకనుంచి విజయ చూస్తుంటుందని తెలిసాక....మురళీకి ఆ క్షణంలో హస్తసాముద్రికం చెప్పిన వ్యక్తి గుర్తొచ్చాడు—ఏం చెప్పాడు అతను?

అది నిజంగానే తన జీవితంలో జరుగుతోందా?

అసలు అలా జరగాలని తను అంతరాంతరాల్లో ఎక్కడయినా కోరుకుంటున్నాడా?

తెలీదు.

మురళీ అడుగు ముందుకు వేశాడు.

9

ఆదివారం మధ్యాహ్నం రెండింటికి సుజాత ఇంటికి చేరాడు మురళి.

మురళి వెళ్ళేసరికి సుజాత ఆ రోజే వచ్చిన వారపత్రిక చదువుతూ వుంది.

"సారీ డిస్టర్బ్ చేశానేమో!...." అన్నాడు మురళి.

"మీరు వస్తారని నాకు తెలుసుగదా—మీ కోసం చూస్తూనే, ఈలోపుగా ఈ పుస్తకం తిరగేస్తున్నా!" అంది సుజాత వారపత్రిక అతనికి అందిస్తూ

"చూస్తూ ఉండండి—కొంచెం కాఫీ తెస్తా!—" అంటూ లోపలికి నడిచింది. లోపల సుజాత కాఫీ డికాషన్ పాలలోకి పోయటమూ, ఆ తర్వాత స్టౌ అంటించి వేడిచేసి, రెండు కప్పుల్లో పోసి తీసుకురావటమూ గమనిస్తూనే ఉన్నాడు మురళి.

కప్పు అందిస్తూ అంది—"ఏమిటి, అదోలా ఉన్నారు!..."

మురళి ఉలికిపడ్డాడు.

తడబడుతూ అన్నాడు "లేదు....ఏంలేదు..."

"ఏం లేదేమిటి. మీ ముఖంలో, తడబాటు స్పష్టంగా కనిపిస్తూ వుంటేను అయినా ఇది చెప్పండి. నిన్నటి అతను మీ స్నేహితుడు అవునో కాదో తేలిందా?..."

మురళికి నవ్వొచ్చింది—ఈ ఆడవాళ్ళు ఎంత తేలికగా నమ్మేస్తారు ఏ విషయాన్నైనా!...ఆడీ ఆడదు కాదు, తనలాంటి వాళ్ళయితే కొన్ని విషయాలు ఎంతటి నిజమైనా నమ్మనే నమ్మరు. కొందరు సుజాత వంటి వాళ్ళు ఏ విషయాన్ని అయినా తేలికగా నమ్మేసే తత్వారి ఉన్న వాళ్ళు. అందుకే అంటారేమో—ప్రతి విషయంలోనూ మంచి చెడూ రెండూ కలిసే వుంటాయనేది!

"చెప్పరేం! తెలిసిందా అతనెవరో....!" సుజాత మళ్ళీ అడిగింది.

నవ్వాడు మురళి "అతనెవరో నా స్నేహితుడి పోలిక ఉన్నట్టే వుంది కానీ, అతను కాదు!"

"ఒక సమస్య తీరిపోయినట్లే అయితే! కొంతమంది కని పిస్తారు. వాళ్ళనెక్కడో ఎప్పుడో చూసినట్లే వుంటుంది. ఎక్కడ చూశామా, ఎప్పుడు చూశామా అనేది ఎంత ఆలోచించినా అర్థం కాదు. ఒక్కోసారి వాళ్ళు ఎవరో అపరిచితులేనన్నది తడితే సరి. ఆ సమస్య అక్కడితో అయిపోతుంది. ఒక్కోసారి ఎంత ఆలో చించినా వాళ్ళెవరోనన్నది తెలీదు. మీరు ఈ విషయంలో అదృష్ట వంతులు."

మురళి ఏమీ అనలేదు. అతని ధ్యాస అంతా యింటిమీదే వుంది. విజయ నిన్న రాత్రి ఏం చేసి వుంటుంది? షాపులో ఇద్దర్ని చూపించింది. ఆ దూరటం....తెలుస్తూనే వుంది. ఆమెలో ఎన్ని రకాల తపనలు చెలరేగాయో! వాటికి భయపడి వెళ్ళి విజయతో ఘర్షణపడే ఓపికలేక. ఎంత చెప్పినా నమ్మని విజయకు చెప్పి మాత్రం లాభం ఏమిటి? తన మూర్ఖపు వాదం తనదే అయి. ఎవరి పంచాయితీని అంగీకరించని విజయకు ఏం చెప్పినా నమ్మదు. ముఖ్యంగా నిన్న తన్ను, సుజాతతో చూశాక....

సుజాతే ఝాన్సీ అయివుంటుందని విజయ అనుకొని ఉంటుం దన్నది మురళికి ఎవరూ చెప్పనక్కర్లేదు. కామెర్లకళ్ళతో చూస్తే లోకం అంతా పచ్చగానే వుంటుంది!

విజయకు ఈ క్షణంలో వున్న ఆ మూర్ఖత్వం తగ్గి, కొంచెం దారిలోకి వడితే—అప్పుడు తెలుస్తుంది తన ఆలోచనలు అన్నీ ఎంతటి వక్ర మార్గంలో నడుస్తున్నాయనేది!

విజయను యింకా నచ్చచెప్పి ఒప్పించకోగలగటం అనేది జరిగే పనికాదు. అది తనంతట తనకే విజయకు తెలియాలి. అందుకే— ఇలాంటి సమయంలో యింటికి వెళ్ళటంకన్నా, వెళ్ళి తగువాడి, తల నెప్పి కొని తెచ్చుకోవటంకన్నా, ఆ ఒక్క పూటకు యింటికి వెళ్ళకపోతేనే శ్రేయస్కరం అనుకున్నాడు మురళి. అందుకే ఆ రాత్రి స్నేహితుడి యింటిలో తలదాచుకొన్నాడు.

సుజాత ఏదో అన్నట్లుగా తలెత్తి చూశాడు ప్రశ్నార్థకంగా.

"చెప్పండి" అంది సుజాత.

"ఏమిటి?" అవడిగాడు మురళి.

"అదిగో, మళ్ళీ....ఏమిటలా ఏదో ఆలోచిస్తూ వుంటారు నా ప్రశ్నకు సమాధానం యివ్వండి."

"ఏమడిగారు మీరు?"

"ఈ పూట భోజనం చేశారా అని?"

మురళికి అప్పుడు గుర్తొచ్చింది. నిజమే, తను యీ పూట ....ఈ పూటే ఏం ఖర్మ. నిన్న రాత్రి....అవును, రెండు పూటల్నించీ ఏమీ తినలేదు పొద్దున్నే ఏదో టిఫిన్ తిన్నా. అవును, ఆకలేస్తోంది అనుకొన్నాడు మురళి.

"నాకు తెలుసు, మీరు భోజనం చేసి వుండరని - మిమ్మల్ని చూస్తోంటేనే తెలుస్తోంది - ఏమీ తినలేదని?" అంటూ లేచింది సుజాత.

"ఏమండీ.... మాట?"

సుజాత వెనక్కు తిరిగింది "ఏమిటి?"

"వద్దండీ - అలాటి శ్రమేం తీసుకోకండి."

"మీరు అన్నం తినలేదుగదా - శ్రమేం వుంది ఇందులో - ఒక్క అయిదు నిమిషాలు" అంటూ వంటింట్లోకి చేరి, మురళి చూస్తూ వుండగానే స్టౌమీద బియ్యం కడిగి పడేసింది.

మురళికి ఆశ్చర్యం కలిగింది—ఎందుకు చేస్తోంది ఇదంతా సుజాత? కేవలం తను తినలేదన్న బాధేనా లేకపోతే ... అతని ఆలోచనలు అంతకుమించి ముందుకు వెళ్ళలేదు.

అతని మనసంతా విజయ ఆక్రమించుకొంది. ఏం చేస్తూ వుంటుంది?

ఇలా తను ఇక్కడ ... విజయ పూహలో రూపీ ఇంట్లో వుండి ... విజయ ఎలా రియాక్ట్ అవుతుంది దీనికి?

తెలీదు.

సుజాత వడ్డిస్తోంటే మౌనంగా కూర్చుని భోజనం సాగించాడు మురళి.

మెల్లిగా అంది సుజాత - "మీ మగాళ్ళకు ఏం కావాలో ఏది ముఖ్యమో కూడా తెలీదు."

మురళి తలెత్తి చూశాడు.

"చిన్నపిల్లలన్నా నయం. వేళకు భోజనం చేస్తారు. మీకు యింత వయసొచ్చాక కూడా వేళకు భోజనం చెయ్యాలన్న సంగతి యింకొకళ్ళు చెప్పాల్సివస్తే ఎలా? ఆలోచించండి ... ఇదేమైనా బాగుందా, ఇలా అన్నం మానెయ్యటం!" అంది సుజాత.

మురళి ఈసారి ఏమీ అనలేదు.

"అసలు మీ బ్రహ్మచారులంతా ఇంతేనేమో!"

మురళి ఏదో అనబోయాడు. నోట్లో ఆ క్షణంలో అన్నం ముద్ద వుండటంతో పొలమారింది. మురళి దగ్గుతోంటే సుజాత గ్లాసులో నీళ్ళు అందించింది.

నీళ్ళు తాగి, అన్నం తినడం పూర్తి చేశాడు. ఆ తర్వాత సుజాత మౌనంగానే వుండిపోయింది. "అన్నం దగ్గర బహుశా ఇందుకేనేమో - మాట్లాడకూడదంటారు" అంటూనే.

భోజనం అయ్యేసరికి టైం మూడున్నర అయింది. నవ్వుతూ అన్నాడు మురళి, "వాళ్ళ పార్టీ ఎన్ని గంటలకు?"

ఆదివారం మధ్యాహ్నం అందేకానీ టైం చెప్పలేదు.

"పోనీ, ఏ అయిదింటికో వుంటుందనుకోండి. మీరు ఇప్పటినుంచీ తయారవటం ప్రారంభిస్తే."

సుజాత చురుగ్గా చూసింది మురళికేసి — "అంటే, అంత టైం తీసుకొంటామనా?"

"ఉహూ, అంత టైం అవుతుందని!"

ఇద్దరూ నవ్వేశారు.

సుజాత బట్టలు కట్టుకొని వచ్చాక ఇల్లు తాళం వేసి బయటకు నడిచారు.

మురళికి అదోలా వుంది మనసంతా. ఎక్కడో అంతరాంతరాల్లో ఏదో బాధ. విజయకు అన్యాయం చేస్తున్నానా అనే భావన. విజయకున్న అనుమానం నిజం కాబోతోందా అనే వూహ.

సుజాత కొన్ని రోజుల క్రితంవరకూ కేవలం తన కొలీగ్ మాత్రమే. తనతో పనిచేసే సహోద్యోగి ... ఇపుడు ... సుజాతతో ఇపుడున్న చనువు ... ఇలా ఇలా, పెరిగి...వద్దు, అలా జరగటం

కూడదు ... అయినా, అతడన్నట్టు తను ఇంకో స్త్రీతో కొన్ని మధుర క్షణాలు పంచుకొనే తీరాలేమో!

ఆ ఇంకో స్త్రీ ... బహుశా సుజాతే నేమో! మురళి ఒక సారి సుజాత కేసి చూశాడు.

సుజాత ... సుజాతను పరీక్షగా చూస్తుంటే తెలుస్తోంది, సుజాత త్రిలోక సుందరి కాదు. కాపీ అసాధారణ ఏ అందమూ లేని వ్యక్తి కాదు. సామాన్య స్త్రీకి వుండాల్సిన ఆ అందాలన్నీ ఆమెలో సమపాళ్ళలో వుండనే వున్నాయి. కొంచెం పరిశీలించి చూస్తోంటే తెలుస్తోంది, సుజాతలో ఏహో ఎక్కడో, ఏ అందమో వుంది మళ్ళీ చూడమని అంటోంది.

మురళి తల తిప్పుకొన్నాడు.

ఎక్కడికి వెళుతోంది యీ పరిచయం?

మురళికి తెలీలేదు. ప్రేక్షకుడిగా వుండి తను జరుగుతున్నది చూస్తూ ఉండటమే తప్ప. ఏమీ చేయలేననిపించింది అతనికి. తన జీవితంలో ఏం జరగాలని వుందో అది జరిగితీరుతుందన్న ఓ వింత మైన వేదాంత భావం అతన్ని ఆ క్షణంలో ఆవరించింది.

బహుశా తనూ పురుషుడిగా-అందరి పురుషుల్లోనూ ఈ కోరిక వుంటే వుంటుందేమో-ఇంకో స్త్రీకోసం అర్రులు చాస్తున్నాడేమో! ఈ కోరిక .. కాదు, బలహీనత .... అందరిలోనూ వుంటుందేమో! దానికి అవకాశం వుండదు. తనకు ... ఔను, తన జీవితంలో జరిగితీరుతుంది. ఆ అవకాశం దగ్గరలోనే వుందేమో!

"చూడండి, వేపచెట్టు యిక్కడే వుంది, వందిని చెప్పిన గుర్తుల్లో వేపచెట్టొకటి"

మురళి ఆలోచనలు ఉన్నట్టుండి ఆగిపోయాయి. చుట్టూ చూశాడు. యాంత్రికంగా, ఆలోచనలలో పడి, నడిచి వచ్చేస్తే దూరమే తెలీలేదు. మాధవరావు వాళ్ళ యిల్లు దగ్గరకు రానే వచ్చారు. అవును, ఇదుగో వేపచెట్టు. ఆ చెట్టుకు ఎదురుగా బాదం చెట్టు. నిజమే, ఈ రెండే మాధవరావు యింటికి గుర్తులు.

"ఇదే ఇల్లు, పదండి" అన్నాడు మురళి.

చెడికల గేటు తోసుకొని లోపలికి నడిచారు యిద్దరూ.

కిటికీలోంచి ఓ అమ్మాయి అంది. "మాధవరావుగారి ఇల్లు అటువైపు."

ఆ అటువైపు తిరిగారు. ఇంటికి వెనుక వైపు వున్న ద్వారం వైపు ఓ చిన్న [illegible]. అటువైపు నడిచారు ఇద్దరూ.

తలుపు తీసే వుంది.

"నందినీ!" హుషారుగా పిలిచింది సుజాత.

నందిని బయటకు వచ్చింది. "హలో! రండి, రండి — మీరే మా ఫస్ట్ గెస్టులు."

"మేమే ఆఖరువాళ్ళం అవుతామనుకొన్నాం!—" అంది సుజాత నవ్వుతూ.

"మీరు ఇద్దరూ ఎక్కడ కలిశారు? ఇల్లు కనుక్కోవటంలో కష్టం కాలేదుగా." అడిగింది నందిని.

"మేం ఇద్దరమూ ఇక్కడే కలిశాము. మీ ఇంటి ముందే. ఆవిడ ఇదే అడ్రసా కాదా అని ఆలోచిస్తుంటే, రండి. ఇదే అంటూ తీసుకొచ్చా నేను" అన్నాడు మురళి.

ఆశ్చర్యంగా అతనివంక చూసింది సుజాత. మురళి అలా ఎందుకు చెప్పాడో అర్థంకాకపోయినా వూరుకుండిపోయింది.

మాధవరావు బయటకొచ్చాడు.

"కంగ్రాచ్యులేషన్స్..." అన్నాడు మురళి చెయ్యి చాపుతూ.

మాధవరావు షేక్ హాండిస్తూ అన్నాడు—"థాంక్స్."

"అంతా అనుకోకుండా అయిపోవల్సి వచ్చింది. కొన్ని కారణాలవల్ల..."

కారణాలు ఏవైతేనేం, ఇద్దరూ దగ్గర చేరారంటే అభినందించాల్సిన విషయమే గదా!"

— నందిని సుజాతకూ, మురళికి మాధవరావూ — తాము ఏ పరిస్థితుల్లో ఎవర్నీ పిలవకుండా పెళ్ళిచేసుకోవల్సి వచ్చిందో చెప్పనారంభించారు.

"రావల్సిన వాళ్ళంతా వచ్చి, కొంచెంసేపు కులాసా కబుర్లు అయ్యాక, ప్లేట్లో స్వీటు హాటు తెచ్చి ఇచ్చారు ఆ కొత్త దంపతులు అందరు అతిథులకూ.

మురళి అది అందుకొంటూ తను వాళ్ళకోసం కొన్న ఫోటో ఆల్బమ్ అందించాడు మాధవరావుకు. అది చూసి అందరూ వాళ్ళు తెచ్చిన కానుకలను వాళ్ళకు అందించారు.

"పెళ్లి చేసుకొంటే మిగతా వాటి మాట ఎలా ఉన్నా, ఇలాటి కానుకలైనా సంపాదించుకోవచ్చన్న మాట!—" ఎవరో అన్న మాటలకు అందరూ నవ్వారు.

"కానుకలు ఒక్క రోజే వచ్చేవి. కానీ పెళ్ళాం అంటే పెద్ద న్యూసెన్స్—ఎప్పటికీ వదలనే వదలదు. అందుకని పెళ్ళి చేసుకోకుండా ఉండటమే మేలు!" ఇంకోరు ఎవరో అన్నారు.

"పెళ్ళి అంటేనే అసలు కష్ట సుఖాల కలనేత— అని అర్థం."

"సరే ఇవన్నీ విన్నారుగదా—పెళ్లిచేసుకోవడానికి ఎవరెవరు సిద్ధమో చేతులెత్తండి!"—ఎవరో అన్నారు.

"ఒక మాట—నెలలో పెళ్లి అయితే పర్వాలేదు, ఒకే నెలలో పెళ్ళిళ్ళు అయితే కానుకలు తగ్గిపోతాయి. జాగ్రత్తగా ప్లాన్ చేసుకోండి!—"

అందరూ నవ్వుల్లో మునిగిపోయారు.

నవ్వుల్లోంచి తేరుకొని, పాటల్లోంచి మేల్కొని, కొత్త దంపతులను కోరికలకు వదిలేసి అందరూ బయటకొచ్చేసరికి ఎనిమిది అయిపోయింది.

నవ్వుతూ అంది సుజాత—"పార్టీ బాగా జరిగింది కదా!" తల వూపాడు మురళి.

కొంచెంసేపు పోయాక అంది సుజాత—"నందిని ఎలాగైనా తెలివైనది. పదిమందిలో పెద్దపేరు రాక మునుపే తెలివి తెచ్చుకో గలిగింది—"

మురళి ఏమీ అనలేదు ఈ సారి. అతని ఆలోచనలు అస్తవ్యస్తంగా ఉన్నాయి—సుజాత అంటున్న ప్రతి మాటలోనూ అతనికి ఏదో అర్థం కనపడసాగింది.

"ఎంతసేపు యిక్కడ యిలా నిలబడి ఉండటం! రండి.

అలా కలిసి నడిచి వెళ్ళిపోతే రెండడుగుల్లోకి వెళ్ళిపోవచ్చుగదా" అంది సుజాత. బస్ స్టాప్‌లో వుండటం ఇష్టంలేక.

మురళి ముందుకు నడిచాడు. సుజాతతో నడుస్తోంటే ... అతనికి ఆనందంగా వుంది. ఇంకో మూల విజయ చూస్తే ... చూస్తే చూడనీ! పూర్తిగా తెగేవరకూ లాగితే తెగిపోయే తీరు తుంది. విజయ తెలివైనది. అలా చేయదు అనుకున్నాడు మురళి.

"రండి. కొంచెంసేపు కూర్చుని వెళుదురుగాని. తొందరేం లేదుగదా." ఎవడిగో మళ్ళీ తనే అంది సుజాత. "ఈ రోజు యింకేమి వెళతారు. మీ దేవాలయానికి? ఈ రోజు మీ పూజలన్నీ ఇక్కడే కానీండి." అంది నవ్వుతూ.

మురళి తడబడ్డాడు.

"అదేనండీ! యీ రోజు తీర్థప్రసాదాలు యిస్తే యిక్కడే తీసుకోండి అనేంటున్నా. ఇంత చీకటయ్యాక యింకేం వెళ్తారు అన్నం వడతాను భోజనంచేసి వెళుదురుగాన్లెండి."

మురళి ... ఆ క్షణంలో చెబుదామనుకున్నాడు. తనకు పెళ్ళయింది. ఇంట్లో భార్య వేచి చూస్తూ వుంటుంది. కానీ ఏ శక్తి అతని పలుకులకు అడ్డం పడుతుందో తెలీదు. అతనేమీ అనలేకపోయాడు.

భోజనం పూర్తి చేశాడు మురళి.

ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నాడో మురళికే అర్థంకాలేదు. తనకు పెళ్ళయింది. కానీ ఇలా భార్యకు దూరంగా ... ఏం జరిగిందని యిలా యింత దూరంలో వుండాల్సి వస్తోందో అతనికే తెలీదు. ఇంటికి పోదామని మనసెంత కోస్తున్నా, ఎందుకో ఏదో తెలివి ఆత్రుత ... అనవసరమైన భయం ... గొడవపడలేనవే భావం ... అతన్ని ఆవరించి, అతణ్ణి బంధితుణ్ణి చేశాయి.

తొమ్మిదిన్నర అయింది.

అప్పుడు అంది సుజాత— "ఇప్పటికే ఆలస్యం అయిపోయింది. ఈ పూటకు ఇక్కడే వుండిపోండి..."

నవ్వుతూ అన్నాడు మురళి— "ఏమంత ఆలస్యం అయిందని గనుక! తొమ్మిదిన్నరకే ఇలాంటి వూళ్ళల్లో ఆలస్యం ఏమిటి?"

సుజాత నవ్వింది! ఆ నవ్వులో మురళికి వేయి అర్థాలు కనబడ్డాయి. ఆ అర్థాలు అవే కనబడ్డాయో, తనే వెతుక్కున్నాడో అతనికే తెలుసు.

"పోనీండి. ఇంకేం వెడతాను! వెళ్ళమాత్రం చేసేదేముంది? ఆ పోయే నిద్ర ఏదో ఇక్కడే పోవచ్చు!"

మురళి క్షణం ఆగి అన్నాడు—"మరేం అనుకోకండి. నేను నిజం చెబుతున్నాను! నాకు ఇక్కడ పడుకోవటానికి అభ్యంతరం అంటూ ఏమీ లేదు కాని... ఎవరైనా... పదిమందికి తెలిస్తే..."

వెక్కిరించింది సుజాత—"ఇదింకా అనుకోవలసిన మాటయా ఇది! అయినా ఒకటి చెప్తానండి. భయపడినంతకాలం భయపెడుతుంది ఈ సంఘం. ఎదిరించలేము అని తెలియగానే మూగగా తోక ముడిచి చేస్తే ఈ సంఘమే! అయినా ఇంకొకటి... నేను పదిమందికీ భయపడటం మానేసి చాలా కాలమే అయింది. నా పిచ్చి—నా గురించి రకరకాలుగా అనుకోగలిగే ఈ పదిమందీ ఏం చేస్తారు గనుక వాళ్ళకు భయపడటం? నేను ఇప్పుడు నా కోసం... కేవలం నా కోసమే బతుకుతున్నాను..."

సుజాత అంటున్నది విని విస్మయంతో [illegible] మురళికి.

"పదిమంది పదిరకాలుగా అనుకొంటారు. అవి అనుకుంటే [illegible] ఒకటే... సంఘం [illegible] కావటం! [illegible] ఉంది కనుక... ఆ విషయం [illegible] నాకు భయం లేదు. [illegible] బతుకుతున్నా [illegible]

[illegible] అత్మ విశ్వాసం. [illegible] ధైర్యం [illegible] యి.

—[illegible] అంతే— [illegible]

ఇక్కడ [illegible] ఉండాల్సిన [illegible] పక్క [illegible] వాల్చాడు.

[illegible] జీవితం [illegible]

కొంటుంటే [illegible]

[illegible] ఈ మనుష్యులన్నిటికీ గమ్యం ఎటో [illegible]

కలేము. ఆ సాముద్రికుడు చెప్పినట్లు—ఈ [illegible]

చేస్తున్నట్లుగా లేదా? మురళికి మనసంతా పాడయిపోయింది. కళ్లలో ఏవేవో అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతున్నట్లుగా. అవన్నీ తను చూడలేనన్నట్లుగా కళ్ళు మూసుకొన్నాడు మురళి.

మూతలు పడ్డవి కళ్ళే అయ్యాయి గానీ, అతని ఆలోచనలు మాత్రం రకరకాలుగా వున్నాయి.

కళ్ళు మూసుకొనే వున్నాయిగానీ మురళి ధ్యాసంతా సుజాత చేస్తున్న పని మీదే వుంది.

సుజాత! తన్ను ఇక్కడ వుండమంటే ... అది అహ్వానమా? కాకపోతే అది కేవలం స్నేహపూర్వకంగా చేసిన పిలుపేనా? ఏదీ నిర్ణయించుకోలేకుండా వున్నాడు.

చాలసేపు అతన్ని పాప పుణ్యాలు రెండూ పీక్కు తిన్నాక. పక్కమీంచి లేచి సుజాత కేసి నడిచాడు మురళి.

10

తెల్లగా, తెల్లవారింది....

రాత్రి జరిగినదేదీ తను చూడలేదని, తనకి చాలా [illegible] ఇప్పుడే తెలిసొస్తున్నట్టు [illegible] అంటూ సూర్యుడు [illegible] నుంచి [illegible] లోకానికి చెప్తున్నాడు.

సుజాత [illegible] వచ్చింది. [illegible] పడుకుంటే సూర్యుడు. [illegible] తనే [illegible] సుజాత.

[illegible] కలలా ఉంది. [illegible] జరిగిందో, [illegible] పోతే.... [illegible] ... [illegible] లకు [illegible] ఇంకా... [illegible] కాదు!

[illegible] ఉంటే.... అవును. జరిగివుంటే ...[illegible] ఈ తెల్లవారిన క్షణంనుంచి తను పతిత.

తెల్లవారింది. ఇన్నాళ్ళకు జీవితంలో ఒకోసారి [illegible]గా తెల్లవారింది.

భర్త పారిపోయి ఏండ్లు పూండ్లే అయింది. భర్త....ఎంత తమాషా అయిన సంబంధం అది!

ఏడడుగులూ కలిసి నడిచి, ఆ తరువాత [illegible] అనే ప్రతితో సాగిపోతుంటానని వాగ్దానం చేసిన భర్త...ఏదీ! సత్యంలోనూ లేడు. అర్థంలోనూ కేడు [illegible]...

మొత్తం సంగతి సరే సరి ఈ రోజు గడిచే కానీ రేపటి గురించి నమ్మకం లేదు. ఇక ఈ కష్టం గడిచి. [illegible] గురించి — [illegible] ఒక్క రాహిత్యం గురించి, మోహం గురించి ... ఇదంతా [illegible]. పైగా తనతో ఈ జీవితమే పంచుకొని [illegible] ఈ జీవితం [illegible] మోహం పంచుకొంటాడనే నమ్మకం ఉంచుకోవటం పిలిచి తెచ్చుకొన్న పనే,... అది మూర్ఖత్వం కూడాను!

ఇక మిగిలింది కామం. అదది.. అదవ్వై వ్యక్తిని తను కామం గురించి ఆలోచించుకోవటం విడ్డూరంగా కనిపించొచ్చు. ప్రపంచంలో ప్రతి వ్యక్తికీ నిజాన్ని [illegible] కోరికే. ఆ కోరిక ఉన్నా, స్త్రీకి సైతం కొన్ని కోరికలు ఉంటాయని ఆ కోరికలు ఉండటంలో అసహజమైనది ఏదీ లేదని అంగీకరించేవారు ఎవరూ ఉండరు.

... ఎవరి కోరికలో అసహజత్వం ఉన్నా అది అసహజమే కానీ తను.. జీవితంలో ఎంతో కోల్పోయిన స్త్రీ. తన తప్పు లేదు. వయసు వచ్చాక పురుషుడితో వివాహం ప్రతి స్త్రీ జీవితంలోనూ సహజమైన సంఘటన, తన జీవితంలోనూ అదే జరిగింది.

ఆ తర్వాత పురుషుడి స్పర్శలో ఉన్న ఆ మహత్తు ఏమిటో తనకు తెలిపి, కొత్త రుచులు కొన్ని చవిచూడటం జరిగాక.... పున్నమి లాంటి జీవితంలో అనుకోని కారుమబ్బులు కమ్ము....కున్నాయి. ఆ జీవితం వగు. ఆ వంటరి జీవితమనే శిక్ష ఇంతకాలం అనుభవించగలగటమే గొప్ప.

అయినా,

ఎలా బ్రతికింది ఇంతకాలం ఇలా మోడులా!

ఒంటరితనం అడుగు అడుగున కాటు వేస్తోంటే. ఎలా తట్టుకో గలిగింది తను....

తెలీదు ..

ఈ రోజని—కాదు. ఈ రాత్రి తనలో పాత కోరికలు మళ్ళీ అనుకోకుండా మొగ్గలు తొడిగి....ఎన్నాళ్ళ తర్వాతో తన యవ్వనానికి ఓ అర్థం కనపడింది.

ఏ వివాహమైనా పదికాలాల పాటు మనాలంటే దానికి యిద్దరి మధ్యా సఖ్యత వుండాలి. ఏడడుగుల బంధం. ఆ ఏడడుగులతోనే తెగిపోక.. ఏడేడు జన్మల బంధంగా మారినప్పుడే అందం, చందం. అలా కాక ఏదో అడుగు పూర్తికాకుండానే. అవతలి వ్యక్తి సహచరుణ్ణి ఒంటరివాణ్ణి ప్రపాడించి పోతే ఇంకెక్కడి అనుబంధం?

పైగా విధివశాత్తు అయినా అంతు అంటూ ఉంటుంది.

ఎన్నాళ్ళు పూళ్ళు భర్త రాక కోసం వేచి చూస్తూ ఉంటే....

ఇలా వూహించటం తప్పు. తను చిన్నచేసింది తప్పు. జరిగిన తప్పును సమర్థించుకొనే మార్గాలు ఇవి అని మనసు [illegible] సందర్భించినా, మనసంతా ఆలోచిస్తే మనసుకు తను చేసిన తప్పే మిటో అర్థంకావటంలేదు.

అసలు తప్పు అంటూ జరిగి వుంటే అది తన వల్ల మాత్రం జరగలేదు. వయసొచ్చిన స్త్రీకి....అప్పుడు మొగ్గ విడటం ఎంత సహజమో, ఇదీ అంతే. ఎదొచ్చి ...

భర్త పోయిన.. మొదటి తప్పటడుగు. [illegible] పడక కోసం కలకాలం వేచి [illegible]... వేచి చూడటంలో పవిత్రత [illegible] దంటారు... [illegible] భర్తను తలచుకుంటూ [illegible] కొంటున్న [illegible] తప్పే [illegible] పాపం [illegible] ...తను చేసింది [illegible] భర్త చేసిన [illegible] ప్రతిఫలం కాదు....

భర్త చేసిన తప్పుకు [illegible] ప్రతీకారమే మాత్రమే!

...[illegible] ఏం [illegible] తెలియటంలేదు. తప్పో రైటో తెలీదు. ఆ నాటి ప్రకృతికి అనుగుణంగానే తను నడుచుకో వటం జరిగిందో—అలా జరగటమే అయితే అది తప్పు కానే కాదు.

....ఏమైనా జీవితంలో నిన్నరాత్రి సంఘటన కొత్త మలుపు. ఇన్నాళ్ళ మోడులాంటి ఒంటరితనపు బతుకు...ఏమో! రానున్న రేపు ఎలాంటిదో! మురళీ...

అన్నట్లు మురళీ ఏడీ! అనుకొంటూ ఉలిక్కిపడింది సుజాత...

మురళీ...ఎక్కడకు వెళ్ళాడు వస్తాడా, రాడా...తన జీవితం మళ్ళీ.. భూమిలాగా గుండ్రమా!

ఒంటరితనపు వెల్లువలో కొట్టుకుపోతున్న తనకు దొరికిన లైఫ్ బోట్ మురళీ.

చీకటి జీవితంలోకి చొచ్చుకొని వచ్చిన వెలుగుపుంజం మురళీ.

వెల్లా వెదురై, అర్థం కోల్పోయిన తన జీవితానికి ఒక అర్థం కలిగించేటట్లు దేవుడిచ్చిన అవకాశం మురళీ! ఈ అవకాశాన్ని తను ఏ పరిస్థితిలోనూ కోల్పోబోదు. ఏమీ తెలియని వారికన్నా, కొంచెం తెలిసిన దానికేమో, జీవితం ఏ అర్థమూ లేకుండా నిస్సారంగా గడిచి పోతుంటున్నా, కొంచెం జీవితంలోని రుచులను చూసుకోవటం వల్లనేమో...,వీటన్నిటికన్నా స్త్రీగా—భర్త లేని స్త్రీగా—సమాజంలో తనకున్న విలువ సున్నా. తనకున్న సెక్యూరిటీ సున్నా. ఇలాగ ఏదో ఆధారం దొరికి, కొన్నాళ్ళ తర్వాత ..ఏమో! పరిస్థితులు ఎదురు తిరిగితే తన జీవితం ముక్కలు చిరిగిన విస్తరే కావచ్చు. అలా జరగకుండా ఉండటంకోసం.. ఈ ఆసరా గట్టి చేసుకోవటం మేలు.

దొరికిన ఈ ఆధారంతో జీవితంలో కొత్త వెలుగులు నింపు కోవచ్చు. కొత్త కోర్కెలు తీర్చుకోవచ్చు. తిరిగి దొరికిన ఈ జీవితాన్ని చేజేతులా పాడుచేసుకోవటం కన్నా, సఫలం చేసుకో వటం మంచిది

ఎప్పటికీ రాని రేపటికన్నా, కనుల ముందున్న ఈ రోజే మేలు.

రేపు—ఆ రేపు తన జీవితంలో రాదు.

పాత జీవితానికి సమాధి కట్టి కొత్త జీవితానికి ఈ రోజే—కాదు, నిన్న రాత్రి పునాదులు వేసుకోవటం దైవికంగా జరిగి పోయింది. ఆ పునాదులమీద కొత్త జీవిత సౌధం అందంగా మలుచు కొంచె....మలుచుకోవాలనుకొంది సుజాత.

అలా నిర్ణయించుకొన్న వెంటనే లేచి వెళ్ళి...పుస్తకాల షెల్ఫ్ లోంచి ఒపిండని పుస్తకం 'ఏ రెక్' అందుకొంది. పుస్తకం లోపల ఫొటో—తనూ, రఘురామారావు కలిసి తీయించుకొన్న ఫొటో. గత జీవితపు స్మృతి—తీసి క్షణం పరిశీలించి చూసింది.

పుస్తకం మూసింది. పుస్తకంమీది పేరు...అప్పుడు 'ది రెక్' ఎంత సహజమైన పేరు! 'ది రెక్' తన సంసారపు రెక్—సుజాతకు ఒక్కసారి నవ్వొచ్చింది. ఎంతటి యాదృచ్ఛికం ఇది!

ఫొటోను మరోసారి చూసి. ఏదో నిర్ణయించుకొన్నదానిలా దానిని చింపేసింది. ముక్కలు ముక్కలుగా చేసింది.

చప్పుడు వినిపించింది సుజాతకు తలుపుమీద సుతారంగా తట్టిన చప్పుడు!...

చేతిలో ఫొటో ముక్కలు పట్టుకెళ్ళి చెత్త కుండీలో పారేసింది. .

పాత జీవితానికి గుడ్ బై చెప్పి, కొత్త జీవితాన్ని మనసారా ఆహ్వానిస్తున్నట్లుగా తలుపు తీసింది సుజాత.

11

"రండి!" అంది సుజాత తలుపు తీసి.

ఎదురుగా దోషిలాగ తలవంచుకుని మురళి....

నెమ్మదిగా, ఏ అడుగు వేస్తే ఏం జరిగిపోతుందోనన్న భయం తోణంగా అడుగు వేసాడు మురళి.

సుజాత వెళ్ళి స్టౌ ముందు కూర్చుంది.

ఎదురుగా ఇవతల గదిలో మురళి.

స్టౌ అంటించింది. మంట మెల్లి మెల్లిగా పెరిగింది. మురళికి ఏ క్షణంలో ఆ నరకంలోంచి పారిపోయి బయటపడతానా అన్నట్లుగా వుంది.

ఎవరు మాట్లాడాలి ముందు అనే విషయంమీద ఏ నిర్ణయానికీ రానంతసేపు నిశ్శబ్దం వాళ్ళ యిద్దరికీ మధ్య రాజ్యం చేసింది.

మురళి అనీ అననట్లుగా అన్నాడు. "నన్ను క్షమించండి"
సుజాత ఒక్కసారి చివాలున తలెత్తి అతనికేసి చూసింది. ఆ చూపులు అతన్ని కోసుకొంటూ పోతున్నట్లుగా, ఆ గాయం తాను భరించలేక పోతున్నట్లుగా అనిపించింది మురళికి. ఆ చూపులను తప్పించుకొంటూ తను అంటున్నది హృదయంలోంచి వస్తున్నదే అన్నట్లుగా మళ్ళీ అన్నాడు మురళి. "నన్ను క్షమించండి...."

సుజాత మురళి అంటున్నది వింటూనే వుంది. అయినా వినేట్లుగా వుంది మౌనంగా.

"నేను నిజంగానే చెబుతున్నాను. నన్ను క్షమించండి. అసలు ఏవిధంగా జరిగిపోయింది.... ఏ బలహీనతో నన్ను ఆక్రమించి మిమ్మల్ని నాశనం చేసింది...." మురళి సుజాత ఏమైనా అంటుం దేమోనని ఒక్కక్షణం ఆగి మళ్ళీ తనే అన్నాడు. "నాకు తెలుసు. ఇది నేను చేసిన సరిదిద్దుకోలేని తప్పు అని నాకు తెలుసు. యిది మీ జీవితంలో ఒక పీడకలగా మీరేమనుకొంటూ ఉండి వుంటారో కూడా నాకు తెలుసు. ఈ క్షణంలో యిక్కడే ఎలా నాకు సమాధి కట్టాలా అనే ఆలోచనే మిమ్మల్ని దొలిచేస్తూ వుంటుందనీ తెలుసు. క్షమించండి...మరోసారి వేడుకొంటున్నాను.. క్షమించండి."

సుజాత మురళి అంటున్నది జాగ్రత్తగా వింటోంది ఏ మాట అంటాడో. ఆ మాట తన భవిష్యత్తును బాటలు వేస్తుందో లేదో అన్న ఆలోచనలే ఆమెను జాగ్రత్తగా వినేలా చేస్తున్నాయి.

"వింటున్నారా!" మురళి ఉన్నట్టుండి అన్నాడు.

"వింటున్నాను, చెప్పండి" అన్నట్లుగా తల వూపింది సుజాత.

"మీ జీవితంలో మీకు జరిగిన అన్యాయాన్ని[illegible] నాకు బాగా తెలుసు. ఆ అన్యాయాలకు [illegible] ఆ [illegible] చేస్తే. [illegible] నేను [illegible]...."

[illegible] యిక్కా ఏదో [illegible] సుజాత ఆ [illegible] లో వుంది.

"ఏం చేస్తే యీ ఘోరం జరిగిపోయిందో [illegible] కాదు. ఆ క్షణాలు.. నన్ను [illegible] అందుకే..."

[illegible]

సుజాతకు యింత సహనం లేకపోయింది. ఉన్నట్టుండి అంది. "ఏం చేయాలనుకొంటున్నారు?"

మురళి ఉలికి పడ్డాడు.

సుజాత ఏమంటుందో అతనికి తెలీలేదు. అర్థం కావటానికి అతనికి కొంత కాలమే పట్టింది.

ఈలోగా సుజాత గ్లాసులో కాఫీ పోసి యిచ్చింది. మురళి మౌనంగా అందుకొన్నాడు.

మురళి కాఫీ తాగుతోంటే, అతని కేసి చూస్తూ అడిగింది సుజాత. "చెప్పండి. ఏం చేద్దామనుకొంటున్నారు?"

"అంటే?" మురళి తటాలున అడిగాడు.

సుజాత నెమ్మదిగా అంది. "క్షమించమని అడిగారు. నేను క్షమించాను అంటే. మీ బాధ్యత పూర్తిచేసుకొన్నట్లే మీరు అనుకోకలరా? చెప్పండి"

మురళికి ఏమనాలో అర్థం కాలేదు.

"ఆలోచించండి. నా జీవితం నిన్నటివరకూ ఓ రకమైన చీకటిమయమైపోయి వుండేది. ఆ చీకటి జీవితం నన్ను జీవితాంతం వెంటాడుతూనే వుంటుందని అనుకొన్నాను. కానీ అనుకొన్నది అనుకొన్నట్లుగాక, చీకటిగానే వుండిపోవాల్సిన జీవితంలోకి నిన్న రాత్రి మీరు—మీ అంతట మీరు ప్రవేశించారు. ఈ క్షణంలో...మీరే మళ్ళీ యిలా వచ్చి నన్ను క్షమాపణ కోరుకొంటున్నారు. ఇంతటితో మీరు చేసినదంతా. చేయనట్లే అయిపోతుందనా మీ భావం?"

మురళి. సుజాత చెబుతున్నది ఆశ్చర్యంగా వింటున్నాడు. తను ఊహించిన దేమిటి? జరుగుతున్నదేమిటి? తను యింట్లోకి వచ్చేసరికి [illegible] కదపలా సుజాత ఎదురొస్తే [illegible] ఓ రాత్రి అని అనుకున్న మురళికి. కప్పు కాఫీతో స్వాగతం పలికిన సుజాత పెద్ద గర్వ [illegible] కనబడింది.

ఏమంటోంది సుజాత?

ఈ సుజాత అంటున్న మాటలకు గమ్యం ఏమిటి?

"మాట్లాడరేం? చెప్పండి! నాకు జరిగిన అన్యాయాలన్నీ మీకు తెలుసునన్నారు. బహుశా ఆ అన్యాయాలన్నిటికీ మీరు నాకు

తెలిపే తీర్పు యిదే కాబోయి! నాలుగు క్షమాపణ వాక్యాలతో అంతా అయిపోతుందనే మీ భావం. అవునా!" సుజాత సూటిగా అడిగింది.

మురళి కాదన్నట్లుగా తల వూపుతూ అన్నాడు. "కాదండీ నా భావం అది కానేకాదు. మనిషిగా లేని క్షణంలో జరిగిన ఘోరానికి పూర్తిగా క్షమాపణ కోరుకొంటున్నాను. ఏం చేస్తే, ఈ అన్యాయానికి ప్రతి జరుగుతుందో తెలీని స్థితి నాది. నేను యీ క్షణంలో ఎంత మానసికంగా చిత్రహింస అనుభవించకపోతే, మళ్ళీ యీ క్షణంలో యిలా మీ ఎదుట నిలబడి మాట్లాడగలనో ఆలోచించండి. జరిగిన అన్యాయానికి క్షమించమని కోరుకొంటున్నాను."

సుజాత తటాలున అంది. "ఇదే చెబుతున్నాను. క్షమించాను అన్నంత మాత్రాన మీ నేరానికి శిక్ష అయినట్లు కాదు. చేసిన నేరం మీదయితే, శిక్ష నాకయింది. అందుకే అంటున్నాను — అనటం కాదు – అర్థిస్తున్నాను. చేతులు జోడించి అడుగుతున్నాను" సుజాత కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

మురళి సుజాతకేసి చెప్పమన్నట్లుగా చూశాడు.

"మీరు బహ్మచారులు— మీకింకా పెళ్ళి కాలేదు. నా మీద వ్యామోహం లేకపోతే యిలా చేసివుండేవారు కాదు. అందుకే అంటున్నాను."

"చెప్పండి. మీ ఊహ సరిగా, స్పష్టంగా చెప్పండి" మురళి గుండెల్లో దడ.

"ఆ వ్యామోహాన్ని నిజం చేసుకోండి. అసలే అన్యాయమైపోయిన నా జీవితాన్ని పుష్పించే విస్తరిగా చూడకండి. మీ కా అవకాశమూ వుంది, కోరికా వుండొచ్చు. నా జీవితాన్ని మీరు మరోసారి నాకిచ్చినవారవుతారు. చెప్పండి!"

"అంటే... మీ ఊహ... వివాహం చేసుకోమనా!" మురళి ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును..." అంది సుజాత.

"మీకూ — నాకూ వివాహమా"

"అవును."

"మీకు పెళ్ళయింది. నాకు—" ఆగిపోయాడు మురళి.

"అవును. నాకు ఆ సంగతి తెలుసు. నాకు పెళ్ళయింది. కానీ మీకు కాలేదు. కాదనే..."

'సుజాతా! నీ పూర్తి తప్పు. నాకు పెళ్ళయింది' అని గట్టిగా అరవాలనుకున్నాడు మురళి. కానీ ఆ క్షణంలో అతని నోట్లోంచి మాటే రాలేదు.

"ఆలోచించండి.. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకోవటానికి ఇదే మార్గం."

"కానీ... మీకు పెళ్ళయింది"

"అవును. పెళ్ళయింది. ఎప్పుడు—ఏళ్ళనాడో నాకే గుర్తు లేనంతగా పాతబడిపోయింది ఆ సంసారం. పెళ్ళయిన [illegible] నాకు భర్త [illegible] భర్త [illegible] [illegible] [illegible] కాలం [illegible] ...ఇవాళ ఇప్పటికీ మిగిలింది [illegible] [illegible] [illegible] ఆ క్షణంలో ఈ ఉదాత్త [illegible] [illegible] కొంటానా అని కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నా... నిన్న రాత్రి... మీ ధర్మాన... నా జీవితంలోకి మీరు [illegible] [illegible] [illegible] ఎలాగూ వచ్చారు. శాశ్వతంగా ఉండిపోండి..." అంటూ ఆపింది సుజాత.

[illegible] రంలో రకరకాల ఆలోచనలు.

[illegible] అన్నాడు మురళి—"వివాహిత స్త్రీని పెళ్ళాడటానికి [illegible] ఒప్పుకోవు."

సుజాత ముఖంలో కొంచెం ఆశ్చర్యం కనిపించింది. "అంటే మీరూ [illegible]గదా!"

మురళి ఏమీ అనలేదు. ఎక్కడినుంచి ఎక్కడికి [illegible] తను? పాము [illegible] చెప్పిన [illegible]... ఇట్లాగే, [illegible]

"పోనీ దూరాన్నుండైనా ఒప్పుకోలేనట్లయితే, మీకు అర్థం కాలేదా?"

"[illegible]..."

"నా భర్త జాడ తెలియకుండా పోయి ఇప్పటికి ఆరేళ్ళ

ఉంది. ఇంకొక్క సంవత్సరం ఓపికపడితే .... కోర్టులో కోడు కొంటే నాకు విడాకులు వస్తాయి. ఆ తర్వాత...." సుజాత ఆగి పోయింది.

మురళికి ఆ పరిస్థితుల్లో ఇది నచ్చింది. ఒక సంవత్సరం తర్వాత....సంవత్సరం అంటే....పర్వాలేదు. ఈలోగ జీవితంలో ఇంకొన్ని మలుపులు తిరిగే తీరుతాయి అనుకొన్నాడు.

"చెప్పండి.... ఆ పరిస్థితుల్లో మీకు అభ్యంతరం వుండ కూడదు కదా!"

మురళి నవ్వాడు చిన్నగా.

"అంతే .." ఆ క్షణం ఆగి సుజాతా నవ్వింది చిన్నగా. "అయితే యింకెందుకూ ఆ మంగళ [illegible], వస్త్రం తో [illegible].... [illegible] మరేం [illegible]." అంది సుజాత.

మురళి క్షణం ఆశ్చర్యపోయి ఆ తర్వాత అడిగాడు నెమ్మ దిగా . "మరి ఎవరైనా ఏమయినా అనుకొంటే...."

సుజాత నవ్వింది "పదిమందికీ భయపడటం మాలాంటి వాళ్ళ కాలిపో అయినా, అంతగా గొడవైతే వస్తే ఇంట్లో. యీ రక్షణ [illegible] [illegible] అంది మంగళ సూత్రం చూపిస్తూ.

మురళి, సుజాత అంటున్నది నిజమో కాదో అన్నట్లు [illegible] సుజాత వేపే చూశాడు.

సుజాత చిన్నగా నవ్వింది.

12

మురళికి ఏం చేయాలో అర్థం కాలేదు. సుజాత [illegible] [illegible].

సుజాత ఏం చెప్పింది — అది నిజమేనా

ఎలా భరించాలి ఈ పరిస్థితిని

సుజాతకు ఈ బంధం ఇలా [illegible] [illegible]

తీసుకుపోతోంది!

మనసారా బిడ్డను పెంచాలనే కోర్కె [illegible] [illegible]

ఆ బిడ్డ పిల్లయకు షష్టి కంటే బాగుండేది. పదిమందిలో తాను ఆ శిశువుని తన బిడ్డగా గర్వంగా చూపించుకోగలిగేవాడు. కాని .. సుజాతకల్లి... తనకల్లి సుజాతకు బిడ్డ కలుగుతోందే కానీ తను సుజాత తీసుకొని తండ్రిని చెప్పుకోగలిగిన గౌరవం కల్ల ...

ఏ మైనా అంటే సమాజం ఆమోదించని బంధం. ఈ బంధంలో ... కాలమే ఆనందమై ఉండొచ్చు కానీ, ఇలా ... తన ఇద్దరి రెప్పలకే ... అయ్యాక తను ఏమీ చేయలేని ... కద్దా ..

ఈ ... అనుబంధం ... సాన్నిహిత్యానికే ... ఇలా ... కన్న తల్లి ఎనక ... ... చెప్పు ...

ఎందుకిలా జరిగిపోతోంది?

సుజాత ఇలా ... ఎందుకు వెళ్ళిపోతోంది?

... మనస్పూర్తిగా ... — మనుషి ... సోపుడమైనా ...

... ఆ సామ్యుదికను ... కేవలం ఒక ... కర్త యింకొకరినే అనుకోవాలా?

... మనసంతా మసిబారిపోయింది.

... మొద్దుబారిపోయింది.

ఎంతో ... సుజాత చెంతకు చేరాడు ఎలా మొదలు పెడితే బాగుంటుందో అతనికి అర్థంకాలేదు. ఎలా చెప్పదలిచినా అది సుజాతను అన్యాయం చేయటమే అవుతోంది. ఎలా చెప్పదలిచినా అది సుజాతలోని స్త్రీత్వాన్ని దెబ్బతియ్యటమే జరుగుతోంది. ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి?

"చెప్పండి...." అంది సుజాత. తన దగ్గర చేరిన మురళిని చూసి.

"సుజాతా...."

"చెప్పండి. ఏం చెప్పాలనుకొంటున్నారో —"

మురళికి ఏ విధంగా చెప్పాలో తెలియలేదు

"[illegible], దర్జా గొప్ప [illegible] అంటారు..." అంది సుజాత నవ్వుతూ.

మురళికి మనసు విరుక్కున్నది, సుజాత [illegible] [illegible] అనిపిస్తోంది! ఆ నిష్కల్మషం... ఆ నైర్మల్యం....

[illegible] సుజాత [illegible]

జీవితంలో [illegible] సుజాత. [illegible] తన [illegible] తన వారికి [illegible] తో జీవితం [illegible] [illegible] చేసుకొంది. [illegible] అదే [illegible]... [illegible] అది. తన [illegible] [illegible] అంత [illegible] అలా [illegible] ఎంత గొప్ప [illegible]

[illegible]...తను చేసుకున్న [illegible] తనకే తెలియలేదు. ఇలా [illegible] [illegible] ఏం [illegible] [illegible] [illegible] అర్థం [illegible] [illegible] ఇప్పుడు [illegible] క్రింది [illegible] జారిపోతున్న [illegible] తను. జారుడు [illegible] జారిపోతున్న [illegible] తను.

[illegible] తనెక్కడ! [illegible] ఎక్కడ [illegible] సుజాత [illegible]

[illegible] సుజాత [illegible]

"[illegible] ఏదీ చెప్పాలని [illegible] [illegible]"

[illegible]

[illegible]

[illegible]

"[illegible] ..."

"[illegible] [illegible]" అంది సుజాత నవ్వుతూ.

"సుజాతా....నువ్వు చెప్పింది....అదే నువ్వు....నెలతప్పటం ....ఆ సంగతి కరక్టేనా?—"

సుజాత నవ్వింది.

"ఆ సంగతిలో అనుమానం ఏముంది—పైపెచ్చు ఆ సంగతే డాక్టరు దగ్గర నిర్ధారణ చేయించుకొని మరీ మీతో చెప్పాను. నాలుగు నెలలు నిండాయి కూడానూ!"

మురళి గుండెల్లో రాయి పడింది—నాలుగు నెలలు—

"ఇంత కాలం నాతో చెప్పలేదేం మరి."

సుజాత నవ్వింది "దానికి చాలా కారణాలు. నెల తప్పినంత మాత్రాన గర్భం అనుకోవడానికి వీల్లేదు. అందుకే - లేడీ డాక్టరు చెప్పాకే - మీకు ఆ సంగతి చెప్పాను."

"సుజాతా—నీకు యీ వార్త యిచ్చింది [illegible] లేదూ?"

సుజాత ఉలిక్కి పడింది. మురళి అంటున్నది యిబ్బంది గురించా? ఎందుకు ఏ విధమైన యిబ్బంది?

అదే అడిగింది మురళిని.

"అంటే... ఇలా మనం. మనది రిజిస్టర్ మారేజ్ కాదు గదా? అందువల్ల...?"

"అదా." మురళి అనుమానానికి నవ్వొచ్చింది సుజాతకు. "రిజిస్టర్ మారేజ్ కాదు. రైటే! కాపీ పెళ్లి అనేది [illegible] [illegible]? ఆ సంగతి చెప్పండి."

మురళి గొంతులో పచ్చి వెలక్కాయ పడింది.

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

[illegible] సుజాత అడిగింది.

"[illegible], [illegible], మన యిద్దరి మధ్య.."

మురళి ఏదో చెప్పి తాళి అంటూ కప్పేసాగాడు. [illegible]

భర్తలమధ్య వుండాల్సిన సంబంధ బాంధవ్యాలు అన్నీ మనమధ్య వుంటూనే వున్నాయి. ఇక ఆ ఒక్కటే—సగే—ఇంకో నెలో, రెండు నెలల్లో చట్టరీత్యా నేను వేచి చూడాల్సిన కాలమూ అయి పోతుంది. అప్పుడే మీరు కొత్త తాళి కడుదురుగాని.—"

మురళికి నవ్వొచ్చింది 'కొత్త తాళి'

"మన పెండ్లి హాలన్నీ తీరిపోయినట్లేనా మరి—"

మురళి కొంచం ఏమీ అనలేదు. అతనికి ఏం అంటే, ఏం తప్పో తెలియటంలేదు. కోరి తెచ్చుకున్న బాధ యిది. విజయతో కొంచెం తొందరపడ్డా. ఆ అందం వేరు. ఆ బంధం వేరు. ఇప్పుడు తనకూ సుజాతకూ మధ్య ఉన్న ఈ సంబంధం....ఎవరూ మెచ్చనిది. భగవాన్!

"సుజాతా....మరి నీ సంగతి....బిడ్డకు తల్లివైతే....తండ్రి ఎవరనే...." ఆగిపోయాడు మురళి.

"ఎవరనే సందేహం ఎందుకు? పదిమంది ముందూ చెప్ప గలను, నా బిడ్డ తండ్రి మీరని. ఇక పోతే మన ఇద్దరి సంబంధం గురించే అయితే చెప్పానుగా! నా మెడలో మంగళసూత్రం మీరు కట్టినదే అవుతుంది. భార్యగా నాకూ, మన బిడ్డకూ ఏ భయమూ ఉండదు." అంది సుజాత నిబ్బరంగా.

సుజాత అంటున్నది వింటోంటే మురళికి వళ్ళు చెమటలు పోశాయి ఎలాగైనా బిడ్డకు తల్లి అయ్యే తీరుతుందన్న మాట. మరి ఆఫీసులో—మురళి ఆఖరి అస్త్రం ప్రయోగించాడు.

"సుజాతా.. బయటవారికి చెప్పగలం కానీ మన ఆఫీసులో... ఆ సంగతి ఆలోచించు. మన పెళ్ళి గురించి ఎవరికీ ఏమీ చెప్పలేదు మనం. ఈ రోజున ఉన్నట్టుండి ఇలా మన సంబంధం బయటపడితే నవ్వులపాలయిపోతాము. ఆలోచించు..."

ఆ సంగతి సుజాత అంతవరకూ ఆలోచించలేదు. నిజమే మురళి చెబుతున్నది రైటే. ఇది కొత్త పరీక్ష. ఏం చేయాలి దీనికి ప్రతిగా...అప ఆలోచించటం ప్రారంభించింది. ఉన్నట్టుంటి ఆమెకో ఆలోచన వచ్చింది. "ఏమండీ ఒక పనిచేస్తే సరి..."

"ఓఁటుకి" లేకగా అడిగాడు మురళీ. సుజాత కూడా తన లాగే ఆలోచిస్తోందా? ఇద్దరు ఇష్టపడకుండా చేసుకొంటే....?

"ఆఫీసుకు వెళ్ళ వద్దనను. జీతం నష్టమయిన సెలవుపెట్టినా ఏ గొడవా వుండదు. పాపకు ఓ రెండు నెలలు రాగానే మళ్ళీ చేరి పోతాను. ఈలోగా కొంచెం ఆర్థికంగా యిబ్బందులు వున్నా. నష్టానికి గురయ్యేది నా కష్టమే."

మురళి స్తంభితుడై పోయాడు.

తాను అనుకొంటున్నది ఏమిటి? జరుగుతున్నది ఏమిటి?

తను కోరుకొన్నట్లు యీ జీవితంలో ఏ ఒక్క సంఘటనా జరగనే జరగదా?

మురళికి జీవితం అంతటా చీకట్లు-నలుమూలలనుంచీ కమ్ముకొని వస్తున్నట్లుగా అనిపించింది. తాను ఒక్కడూ, తాను ఒక్కడే ఈ చీకటిలో యిలా కూరుకుపోతున్నట్లుగానూ అనిపించింది.

భయం అతన్ని అణువణువునా ఆక్రమించింది.

"చెప్పండి. ... ఈ పద్ధతి మీకు అభ్యంతరం కాదుగా?"

సుజాత అడిగినదానికి ఏమని జవాబివ్వాలో మురళికి తెలీదు.

"అలా అయితే. ఈ రోజే వెళ్ళి సెలవుపెట్టి వస్తాను. ఓ ఆరునెలల వరకూ ఆఫీసు ముఖం చూడకపోతే సరి! ఆ తర్వాత ఒకేసారి మిసెస్ మురళిగా, మాస్టర్ మురళికి తల్లిగా అందరికీ పరిచయం అవుతాను" సుజాత నవ్వుతూ అంటున్నా. ఆ నవ్వు వెనుక ఆమెలో ఆ క్షణంలో పోరాడుతున్న బాధను మురళి గమనించగలిగాడు. అయినా ఏమీ అనకుండా వూరుకుండిపోయాడు!

తండ్రిని అవుతున్నాననే సంతోషం లేకపోగా మురళికి ఒక విచిత్రమైన భయం కలగటం ప్రారంభమయింది.

తల్లిని అవుతున్నానన్న ఆనందం వున్నా, ఇలా నలుగురికంటా పడకుండా వుండాల్సి వస్తోందే అన్న అవమానం కలిగింది సుజాత మనసులో.

* * *

అనుకున్నట్లుగానే మర్నాడు ఆఫీసుకు వెళ్ళి సెలవు కోరుతూ

అప్లికేషన్ పెట్టింది సుజాత. ఆరేడు నెలలూ.... ఈ అలవాటుపడ్డ ప్రాణానికి యింట్లో గడపటం కొంచెం ఇబ్బందిగానే వుంటుంది. కానీ ... తప్పదు. ఎంతకష్టమైనా, ఒక్కోసారి మనిషి అన్నవాళ్ళు సమాజానికి భయపడి తీరాల్సే వస్తూంది. మరొక విధంగా ఆలోచిస్తే, అది తనకు మంచిదిగానే కనపడసాగింది సుజాతకు.

సెలవు చీటీ రాసి యివ్వగానే యింక పని చెయ్యాలనే ధ్యాస లేకపోయింది సుజాతకు.

కొంచెంసేపు అక్కడే, సీట్లోనే కూర్చొని ఆ ఫైలు యిటూ, ఈ ఫైలు అటూ తీసి సర్దింది. ఇంకా ఏమీ తోచకపోతే నెమ్మదిగా వెళ్ళి నందినిని పిలిచింది.

నందిని పలకరింపులా నవ్వింది.

"రా. కాఫీ తాగి వద్దాం. ఒకటే బోరుగా వుంది." అంది సుజాత.

నందిని చేతిలో కాగితాలన్నీ బొత్తుపెట్టి, దానిమీద ఓ పేపరు వెయిట్ పెట్టి, కుర్చీలోంచి లేచింది. ఆ లేవటంలో నందిని మెళ్ళోంచి తళుక్కుమని మెరిసాయి మంగళసూత్రాలు....

సుజాత నెమ్మదిగా నడిచింది, వెనుకనే నందిని.

కాంటీన్‌లోకి రాగానే అడిగింది సుజాత - "సూత్రాలు ఎప్పుడు చేయించావు?"

నందిని నవ్వింది. ఆ నవ్వులో ఎంత ఆనందం, ఎంత గర్వం, ఎంతటి తృప్తి! ఆడది ఎంత ఎదిగినా, ఆ క్షణం కోసమేనా ఏం? మంగళసూత్రమే ప్రతి స్త్రీకి ధ్యేయమా? ఆ మూడు ముళ్ళు తన మెడలో పడగానే స్త్రీ అన్నీ సాధించినట్లైనా? అయి వుంటుంది. లేకపోతే - నందినిలో యింత సంతోషానికి అర్థం లేదు.

"చేయించలేదు. కొన్నాను. మొన్న బంగారు షాపుకు వెళ్ళాను. పెళ్ళయిందని ఎంత అనుకొన్నాగానీ, మెళ్ళో మంగళ సూత్రం అనేది వుండటంలో వున్న తృప్తి ఇంకెందులోనూ వుండదుగదా. ఎన్ని రకాల సూత్రాలో తెలుసా? ఆవగింజ సైజు నుంచి రావి ఆకు సైజువరకూ... రకరకాల మోడల్స్ చూస్తోంటే

ఎలా అనిపించిందో తెలుసా? అన్నీ కొనుక్కుంటే ఎంత బాగుండును అనిపించింది. కట్టేవాడు ఒకడే అయితే ఎన్ని రకాల మాత్రాలు ఎన్నిసార్లు కట్టించుకొంటేనేం?" సుజాత నవ్వు చూసి ఆగిపోయింది నందిని. అయినా ఆగలేక మళ్ళీ ప్రశ్నించింది - "చెప్పు. బాగున్నాయా?"

రూపాయి కాసంత బిళ్ళ. మధ్యలో ఓ రాయి, చూడ ముచ్చటగా వుంది. అదే అంది సుజాత.

కాఫీ తెచ్చాడు సర్వర్.

తాగుతోంటే అంది సుజాత "నేను సెలవు పెడుతున్నాను."

"ఊఁ....ఎంతకాలం?" అడిగింది నందిని.

"ఎందుకు అవి అడగలేదేం?"

"చెబుతున్నావుగా నువ్వే! నన్నే. ఇదీ అడుగుతా చెప్పు. ఎంతకాలం? ఎందుకు? ఎక్కడికి అయినా వెళుతున్నావా?"

నవ్వింది సుజాత. "ఊఁ, అలా అడిగితే చెప్ప బుద్ధివేస్తుంది. సెలవు జీతం నష్టం మీద. ఓ ఆరేడు నెలలు....దిహాగా అంతేను కుటాను. ఇంక ఎందుకూ అంటే పూర్కనే - కొంచెం ఛేంజ్ కోసం. యీ వూళ్ళోనే వుండాలనుకుంటున్నాను."

నందిని కాఫీ తాగటం పూర్తిచేసి కప్పు పక్కన పెడుతూ అంది—"బాగుంది. ఛేంజ్ కోసం ఆరేడు నెలలు జీతం నష్టం మీద సెలవు పెడుతున్నానంటే నమ్మేంత పిచ్చిదాన్ని కాను...మీ ఆయన ఏమైనా ఉత్తరం రాశారా. ఆయన జాడేమైనా తెలిసిందా—"

సుజాత ఉలికిపడింది. ఎందుకు అడిగింది నందిని ఇలా? పెదవుల మీద నవ్వు తెచ్చుకుంటూ అంది తనే: "నా జీవితంలో ఆయన చాప్టర్ ఎప్పుడో అయిపోయింది."

"అంటే...?"

"అంటే...? ఆయన తిరిగి వస్తారనే ఆశ ఎప్పుడో చచ్చిపోయింది. ఇప్పుడు ఆ గతం మర్చిపోవటమే మంచిది. కాదంటావా?" అడిగింది సుజాత.

నందిని ఏమీ అనలేదు.

చాలా సేపు తర్వాత అంది నందిని "సుజాతా, ఒక్క విషయం చెబుతా ఏమీ అనుకోవుగదా!"

"చెప్పు" అంది సుజాత.

"సుజాతా...స్నేహితురాలు అంటే అర్థం మంచి కోరేది అనేగా! అందుకే ఈ విషయం చెబుతున్నాను. ఇలా చెబితే నువ్వు నన్ను అపార్థం చేసుకోవన్న నమ్మకంతోనే చెబుతున్నాను."

"చెప్పు, వింటున్నాను." అంది సుజాత, ఏం చెప్పాలని ఇంత అవస్థపడుతుంది నందిని?

"జీవితం అంటే ఏమిటో, అది ఏయే దారులలో ఎందుకు వెడుతోందో మనకు తెలీదు. కాని మనం వెడుతున్న దారి మంచిదా, కాదా అని క్షణం ఆలోచించి, పీవైతే, అది చెడుదారి అయితే—పక్కకు తొలగటం మంచిది..."

"ఎందుకు చెబుతున్నావు ఇదంతా?-" అడిగింది సుజాత.

"ఏమీ అనుకోకు. పదిమందీ పదిరకాలుగా అనుకొంటున్నా. విని ఊర్కొగలిగాను ఇన్నాళ్ళు. కానీ నువ్వు సెలవుపెడుతున్నా వంటే...అదీ ఆరేడు నెలలు అంటే...అందుకే ఇపుడు చెబుతున్నాను."

"ఏమిటి?-" సుజాత కంఠంలో అసహనం,

"అదే చెబుతున్నాను. ఇవి నా అనుమానంగానే మిగిలిపోయి, నిజం కాకపోతే నా అంత సంతోషించేది ఇంకెవరూ ఉండరు. నీ జీవితం ఒక్కసారి అప్పుడే దారి తప్పిపోయింది, అయినా నిలదొక్కుకుని బతుకుతున్నదానివి నువ్వు. నువ్వు ఇలా చేస్తావు అన్న నమ్మకం నాకుంది. కానీ...సుజాతా, వింటున్నావుగదా-"

"చెప్పు! ఏం చెప్పాలని వుంటే అది చెప్పు, వింటూనే ఉన్నాను."

"అలా కాదు సుజాతా! నేను చెప్పబోయే విషయం. అసలు నీకు చెప్పవచ్చో, కూడదో నాకే తెలీదు. అయినా స్నేహితురాలిగా నిన్ను హెచ్చరించటం మంచిదనే ఉద్దేశంతో చెబుతున్నాను. నీ గురించి ఆఫీసులో పదిమందీ చెడుగా అనుకొంటున్నారు. దానికి నీ బాధ్యత ఎంతో నాకు తెలీదు. కానీ...నువ్వు జీవితాన్ని సరిదిద్దుకోవా

లను కోవటం బాగుంది. కానీ నవ్వు చేసుకొన్న ఉద్దేశమే బాగుండ లేదు. మురళీ..."

"అతనెందుకు మధ్యలో?" అంటూ లేచింది సుజాత.

నందిని సుజాతను కూర్చోబెడుతూ అంది "నిజాన్నుంచి పారి పోవటం మంచిలక్షణం కాదు. విను నేను చెప్పేది. నీకూ మురళికీ ఏవేవో సంబంధాలు ఉన్నాయంటున్నారు అందరూ. మురళి గురించి నీ కెంత తెలుసో నాకయితే తెలీదు. కానీ నీకూ దాదాపుగా ఏమీ తెలిసే ఉండదనే నా ఉద్దేశం. మురళి ఒకవేళ నీకు ఏమైనా ఆశలు చూపి, నిన్ను లొంగదీసుకోనే ప్రయత్నం చేస్తాడేమో! అనుకునే నేను ఇవి చెబుతున్నాను. అతని ఆధారంగా నువ్వు ఎప్పుడూ జీవితాన్ని నడిపించుకోలేవు. కారణం-అతనికి ఇప్పటికే పెళ్ళయింది గనుక..."

సుజాత ఉలికిపడింది.

నందిని ఏం చెప్పింది, తను నిజమే వినటం జరిగిందా! కాకపోతే...

"అవును సుజాతా. అతనికి ఇప్పటికే పెళ్ళయింది. ఇప్పటి వరకూ ఉన్నదంతా సాగే అయితే, నిన్ను నువ్వు రక్షించుకో. వెళ్ళి వెళ్ళి అతని వలలోపడి జీవితం నాశనం చేసుకోకు! నీ మంచి కోరటం నా బాధ్యత గనుక చెబుతున్నాను. నన్ను అపార్థం చేసు కోకు..." అంటూ లేచింది నందిని.

సుజాతలో ఉన్న చైతన్యం అంతా ఎక్కడికి పోయిందో ఆమెకే తెలీదు. అక్కడనుంచి లేవలేకపోయింది సుజాత.

ఆమె జీవితం చుట్టూ మొలవవలసిన మల్లెతోట్లు క్షణంలో జిల్లేళ్ళుగా మారిపోయాయి.

కల్పించుకొన్న అందాల సౌధం సమాధిగా రూపుదిద్దు కొంటోంది.

సుజాత కళ్ళల్లో చీకటి నిండుకొంది.

13

నందిని చెప్పింది నిజమో, అబద్ధమో- దాన్ని నమ్మాలో నమ్మకూడదో కూడా అర్థం కాలేదు సుజాతకు.

నందిని చెప్పింది నిజమేనేమో! కాకపోతే ఎందుకు చెబుతుంది తనతో, ఏ వ్యక్తికీ అబద్ధం చెప్పి, ఇంకో జీవితంలో నిప్పులు చెరగాలనే కోరిక పుడనే పుండదు. నందిని తన స్నేహితురాలు. అందుకే, తన శ్రేయస్సుకోరి - అంతకన్నా యింకేం వుంటుంది- మాత్రమే తనకు ఈ దారుణాన్ని చెప్పటం జరిగింది

మురళికి యింతక్రితమే పెళ్ళయిందట! - ఎంత ఘోరమైన సంగతి. మగవాడన్నాక, ఇలాంటి మోసాలు చేయటమనేది మామూలేనేమో! లేకపోతే ... అవును - తన భర్త రమణారావు - వదిన సముద్రంలో నన్ను ముంచేసి పోవటం జరిగింది. ఆ సముద్రం లోంచి కొంచెం తేరుకొని, ఓ ఆసరా చూసుకోబోతే - అదీ.... అవును, మగవారంతా మోసగాళ్ళే. అయినా వాళ్ళను నమ్మే ఈ స్త్రీ జనం ఎంతటి పిచ్చివాళ్ళు!

అయినా తప్పు తనదీ వుందేమో! ఆ రోజున....ఆ రోజున మురళి తన్ను దగ్గరకు తీసుకొంటోంటే పురుష స్పర్శకు దూరమై పోయాక ఆ క్షణంలో తన బలహీనత ఏమిటో తనకు తెలిసి వచ్చింది. అందుకే మురళి చేతుల్లో ప్రతిఘటన అనేది లేకుండా మైనంలా కరిగిపోయి, పాత రుచులను కొత్తగా నెమరు వేసుకోవటం జరిగింది.

సుజాతకు ఆమె జీవితం ఏమిటో స్పష్టంగా తెలుసు. అనాథై పుట్టిన తను, ఎవరినో ఒకరిని ఆశ్రయించుకుని బతకటం అవసరం అన్న సంగతి తెలిసాక, కొత్త ఆధారంకోసం అంతరాంతరాల్లో వెతుకుతున్న క్షణాల్లో తనంత తానుగా వచ్చిన వ్యక్తి మురళి.

మురళికి తన జీవితం తెలుసు. దైవం చేసిన అన్యాయం కన్నా భర్త చేసిన మోసం ఎక్కువ. అయినా తన్ను ఆదరిస్తానన్న వ్యక్తి మురళి. ఆ ఆసరా కలకాలం మిగుల్చుకోగలిగితే ఇంకన్నా

తనను కావాల్సింది యేముంది అని అనుకొందేగానీ, ఇలా యింకో వ్యక్తికి బలిఅయిపోతూనన్న సంగతీ, అయిపోతున్న విషయమూ సుజాత ఊహకు కూడా అందలేదు

ఏం చేయాలి?

మురళిని ఈ విషయం గురించి అడిగితే? కానీ మోసం చేసిన వ్యక్తి అబద్ధం చెప్పడని యేమిటి? రంకు నేర్చినమ్మ బొంకు నేర్చిందనేదే కదా లోకోక్తి!

జీవితాన్ని చూసుకొని నవ్వుకోవాలో, బండలయిపోతున్న బతుకును చూసి గుండెలవిసేలా యేడ్వాలో కూడా తెలీలేదు సుజాతకు కష్టాన్ని ఒకేసారి దాడి చేస్తూన్నట్లు కనుపాపల్లో ప్రాణం పోసుకుంటున్న మురళీ ప్రతి రూపం!

సుజాతకు కళ్ళల్లో నీళ్ళు కమ్ముకొచ్చాయి,

నందిని చెప్పిన విషయం అబద్ధం అనుకోడానికి వీల్లేకుండా నిజం అనుకోవడానికి మనసొప్పుకోకుండా వుంది. కానీ ... మురళిని అడిగినా ఈ విషయంలో ప్రయోజనం యేమీవుండదనేది తథ్యం. తను ఒకవేళ తెలివి తక్కువతనంగా అడిగినా యేం చెబుతాడు అబద్ధం చెప్పచ్చు. ఫర్వాలేదు. అబద్ధానికైతే తను ఎలాగూ సిద్ధంగానే వుంది,

ఒకవేళ నిజం చెప్పి తన జీవితంలోంచి తప్పుకుంటా నంటే...

సుజాతకు ఆ వూహకే భయం వేసింది. తాను కూర్చున్న కొమ్మను తను నరుక్కోకూడదు, మురళి యేం ఆశించి... యేం ఆశిస్తాడు? శ్రీని తప్ప! యేం ఆశించి ఈ పని చేశాడో! యేం మనసులో వుంచే యిలా అబద్ధం చెప్పాడో? అతను చెప్పిన అబద్ధాన్ని అబద్ధంగానే వుండనీ. దాన్ని తను నిజమా అబద్ధమా అని తేల్చుకొనే ప్రయత్నం చేసి తెలుసుకొని తన కాపురంలో నిప్పు పోసుకోవటం అనవసరం. తన కాపురం ... నవ్వొచ్చింది తన ఆలోచనా ధోరణికి సుజాతకు.

ఏం కాపురం ఇది? ఏం సంసారం యిది...

ఇద్దరి మధ్యా ఏ విధమైన ఆంక్షలు లేవు. ఒక్క- కోరిక మినహా తమ ఇద్దర్నీ బంధించింది ఏదీ లేదు.

పదిమందికీ చెప్పుకొన్న వలనకాని సంసారం తనకు ఏమిటింది తన దగ్గర మురళి తన వాడేనని చెప్పుకోవడానికి బయటపెట్టుకోవటానికి సైతం వీలులేని గర్భస్థ శిశువు మినహా.

తమ ఇద్దరి మధ్యా పెళ్ళిళ్ళు లేవు; మేళతాళాలు లేవు; మామిడితోరణాలు లేవు; మాంగల్యాలు అసలే లేవు; అక్షింతలు లేవు. ఏమున్నాయి గనక ఇవి లేవు అనుకోటానికి, ఇద్దరి మధ్యా జరిగే సంసారం కూడా మరో పురుషుడు కట్టిన తాళి వెనుక జరిగే రహస్యమే!

రమణారావు పారిపోయినా తనకు ఇలా న్యాయపడటం కూడా అపూర్వంగా కష్టపడింది సుజాతకు.

ఆ క్షణంలో గుర్తొచ్చింది సుజాతకు, మురళికి అసలు భార్య అనే స్త్రీ ఒకరుండాలని.

ఎవరో ఆ దురదృష్టవంతురాలు? ఎక్కడుందో! అయినా మురళి ఎందుకిలా చేయాల్సివచ్చింది?

ఇద్దరి మధ్యా ఏమైనా ఘర్షణలు.... అయినా అవి సహజం.

ఘర్షణలు రావటం అనేది ఎంత సహజమో, అవి సర్దుకోగలగటమూ అంతే సహజం అయి వుండాలి. కాకపోతే...

కాకపోతే యిదిగో, ఇలాగే వుంటుంది కాపురం! ఎద్దు ఒడ్డుకు లాగితే, దున్న నీటిలోకి లాగిందట!

సుజాతకు, మనిషిగా తను ఎవరి గురించి ఆలోచించినా తన శ్రేయస్సు ముఖ్యమన్న సంగతి తెలియంది కాదు.

అందుకే—ఇలాటి సున్నితమైన విషయాలను తెగేంత వరకూ లాగి, తన సంసారాన్ని ముక్కలుచేసుకోవటం ఇష్టంలేక, మురళి వచ్చినా ఏమీ ప్రశ్నించకుండా ఉండిపోయింది. పైగా మురళి ప్రవర్తన సైతం ఆమెకు తన అనుమానం నిరాధారం ఏమో అన్న ఊహ కలిగించేలా వుండేది—అతను ఉంటే ఆఫీసులోగానీ లేదా సుజాతతోగానీ ఉండేవాడు.

ఒక్కోసారి సుజాతకే అనిపించేది — ఇంకో భార్య ఉంటే ఆలోచనలు అటు మళ్ళకనే ఉంటాయా అని!

• • •

మురళి ఊహల్లోంచి, ఆలోచనల్లోంచి విజయ పూర్తిగా ఏ రోజూ లేకుండా లేదు.

మొదట్లో చిన్న తుంపరగా ప్రారంభమయిన ఆ సంఘర్షణ మాటకు మాటలో పెరిగి, పెద్ద తుఫాను అయి.... చివరకు.... అప్పుడు — మురళి ఒక ఒడ్డున విజయను మరో ఒడ్డున చేర్చేశాయి. మొదట్లో కొంచెం సహనం కలిగివుంటే ఇద్దరూ ఒకే గూట్లో ఉండేవారు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య అగాధాలు ఏర్పడి పోయాయి.

మురళి తనపై సుజాత వేస్తున్న ప్రభావం బలమైనది రూపు దిద్దుకోక మునుపే — తను నడుస్తున్న దారి పెడదారి అనీ, ఏనాటి కైనా ఆ దారిలోంచి వెనుదిరిగిపోవటమే మంచిది అన్న సంగతి అర్థమైపోయింది.

నెల మొదట్లో ఓ నూటయాభై రూపాయలు పంపటంతో తన బాధ్యత పూర్తికాలేదని అతనికి తెలుసు.

కానీ.... ఏదో అశక్తత ఆవహిస్తే సాయంత్రం అయేసరికి సుజాత దగ్గరకు చేర్చి పడేసేది.

అలాటి క్షణాలలోనే ఒకసారి మురళి తన ఇంటికేసి నడిచాడు - విజయకు తను చేసింది తప్పనీ, అయినా ఆ తప్పు జరగటానికి కారణం విజయేననీ, అందుచేత... విజయ ఒప్పుకొంటే సుజాతతో కూడా...

నచ్చచెప్పటం కష్టం. ముఖ్యంగా విజయలాంటి భార్యకు. కానీ.... తమ ఇద్దరిమధ్యా ఆ బంధం కలకాలం నిలవాలంటే, చిన్న చిన్న పొరపాటలవల్ల కుటుంబాన్ని నాశనం చేసుకోకుండా వుండాలంటే - కొన్నిసార్లు కష్టమైనా, అయిష్టమైనా - నిజాన్ని చెప్పాల్సి వుంటుంది.

తను దాచుకొంటున్న నిజం ఏనాడో తన్నే కాటువేసి తీరు

తుంది. ఆ రోజున తన్ను లాలించగలిగే వ్యక్తి ఒక్క విజయేనన్న సంగతి మురళికి తెలుసు.

ఆ ఆలోచనతోనే యింటికేసి నడిచాడు మురళి.

ఇల్లు చేరేసరికి అతనికోసం కొండంత ఆశ్చర్యం కాసు క్కూర్చుంది.

వెక్కిరిస్తూ పెద్ద తాళం యింటి తలుపుకు వేలాడుతోంది.

మురళికి ఆశ్చర్యం కలిగింది - ఎక్కడికి వెళ్ళింది విజయ?

మురళి ఏమీ నిశ్చయించుకోలేక అటూ యిటూ తిరిగి మళ్ళీ ఓ అరగంటకు యిల్లు చేరాడు. తను ఊహించినట్లుగానే తాళం అలాగే వుంది. క్షణం తటపటాయించి పక్క యింటి తలుపు తట్టాడు.

పక్క యింటి ఆవిడ తలుపు తెరిచి, మురళిని చూసి నవ్వుతూ అంది "అదేమిటి, అప్పుడే వచ్చేశారు!"

ఎక్కడికి వెళ్ళాడు గనుక తను? మురళి చిన్నగా నవ్వి వూరుకొన్నాడు.

"మీ టూర్ ఇంకా మూడు నెలలు పట్టొచ్చునని చెప్పిందే విజయ...వస్తానండి. ఇదుగో, తాళం తెచ్చి యిస్తా" అంటూ వెళ్ళి తాళం చెవి తెచ్చి యిచ్చింది ఆవిడ. "క్షమించండి, విజయ అప్పుడప్పుడు ఇల్లు తుడిపించమని చెప్పింది కాని, నాకే వీల్లేకపోయింది" అంది ఆవిడ క్షమాపణ చెప్పుకుంటూ.

మురళి ఏమీ అనలేదు.

తాళం చెవి తీసుకొని, తాళం తీసి యింట్లోకి వచ్చాడు. ఇల్లంతా దుమ్ము పట్టిపోయింది.

మురళికి అర్థమైపోయింది. తన సంసారం ఎలా పాడైపోయిందీనూ!

ఇంట్లో ఎక్కడవేవి వీరసమూ అనిపించుకొంటోంటే వెళ్ళి కుర్చీలో కూలబడ్డాడు. డ్రా లాగితే డైరీ కనపడింది. మురళి తీశాడు. - అందులోంచి విజయ రాసిన ఉత్తరం కనబడింది. ఆత్రుతగా తీసి చదివాడు.

"మీరు ఎప్పటికైనా వస్తారని నాకు తెలుసు. ఎందుకంటే

అబద్ధం ఎప్పటికీ అబద్ధంగానే వుండిపోదుగనుక! వచ్చిన రోజున మీరు చూస్తారనే యిది నేను రాస్తున్నాను. మీకు నిజం ఒప్పుకో గలిగేటంతటి ధైర్యం లేదని నేను కలలో కూడా అనుకోలేదు.

నా కలలన్నీ కల్లలైపోయాయి - అ[illegible]ట్టాక నేను కన్న కలలలాంటివి ఎవరూ కంటారేమో కూడాను. పెళ్ళి రోజున నిజంగా నా జీవితంలో వెన్నెల కాయబోతుందనుకున్నాను అందాల రాజకుమారుడి ఒడిలో పడ్డ నా అదృష్టానికి నేనే అసూయపడ్డాను.

కానీ .... కాలం గడిచేకొద్దీ తెలిసింది - వెన్నెల వెనుక అమావాస్య చీకటి ఎంతో వుందని. అందాల రాజకుమారుడి ఒడిలో కాదు, దుష్టసేనాని వలలో పడ్డానని!

మిమ్మల్ని అనుమానించటం తప్పేమోనని అనుకున్న క్షణాలూ నా జీవితంలో వున్నాయి.

కానీ....

నా కళ్ళు మిమ్మల్ని ఆ రోజున పార్కులో చూసి మీరు చెప్పలేకపోయిన నిజాన్ని అవి చెప్పాయి. ఆ సంఘటన నా జీవితాన్నే మార్చివేసింది.

వివాహమనేది ఒక అందమైన బంధం. [illegible] స్వామి అన్న శబ్దాలలో యిద్దరి మధ్య ఒక ఒప్పందమూ అవుతుంది.

మీరు ఆ బంధాన్ని నాశనం చేశారు.

ఒప్పందాన్ని [illegible]లా ఉల్లంఘించారు.

నా నమ్మకాన్ని సజీవంగా చంపేశారు. ఏ ఆడదానికీ యింత కన్నా శిక్ష [illegible] వుండదేమో!

పోనీయండి యిదంతా గతం. కానీ ఆ గతం క్షణ క్షణం నా భవిష్యత్తును చంపేస్తుంటే చూస్తూ వూరుకోటం మంచిపని కాదు. అలా నేను చేయలేను. అందుకే - నా భవిష్యత్తును బాగుచేసుకోవటానికి, వర్తమానంలో ప్రయత్నిస్తున్నాను. ఆ ప్రయత్నంలో మొదటిదే - మీ జీవితంలోంచి నిష్క్రమించటం!

నేను మీకు అక్కర్లేదన్న సంగతి మీరు [illegible]తో కనబడ్డ రోజునే తెలిసిపోయింది. ఈ రోజున నేనూ అంటున్నాను, నాణానికి ఒక్క బొమ్మే కాదు, బొరుసూ వుంటుంది — మీరూ నాకు

అక్కర్లేదని నిర్ణయం చేసుకొన్నాకనే యీ పత్రం వ్రాయటం జరిగింది.

జీవితంలో మలుపులు వుండటం సహజం అనుకున్నాను. కానీ, మరీ యింతటి ఘోరమైన మలుపు నా జీవితంలో వుంటుం దని ఊహించుకోలేకపోయాను...."

విజయ రాసింది చదివిన మురళికి మతిపోయింది. ఆ పత్రం అతను అలా చదువుతూనే వున్నాడు.

14

ఆ రోజు ఆరు నెలల తర్వాత ఆఫీసులోకి అడుగు పెట్టింది సుజాత.

ఎన్నో ఏళ్ళ తర్వాత ఆప్యాయంగా పలకరిస్తున్నట్లే చిరుగాలిలా ఆఫీసు ఆవరణలో వున్న చిన్న లాన్ మీదనుంచి వచ్చిన గాలి సుజాతకు తగిలింది. మెట్టినింటి నుంచి తిరిగి వచ్చిన ఆడపడుచును ఆదరిస్తున్న పుట్టింటివాడులా ఆఫీసులో పనిచేసే స్నేహితులు కొందరు ఆమెను చూసి పలకరించగా వచ్చారు.

సుజాతకు మనసంతా హాయిగా వుంది.

ఎన్నాళ్ళ తర్వాత మళ్ళీ యీ స్వేచ్ఛా వాయువులు తను హాయిగా పీల్చుకోగలుగుతోంది!

ఇన్నినాళ్ళ బాధల్లో తనకు తానుగా విధించుకున్న హౌస్ అరెస్టు అయిపోయి విడుదల పొందినట్లుగా తోచింది సుజాతకు.

కానీ, ఇంతక్రితం సుజాతకూ, ఇప్పుడు ఆఫీసులో అడుగిడిన సుజాతకూ ఎంత తేడా!

అప్పుడు సుజాత ఒంటరిది. జీవితంలో ఏమీ ఎక్కువగా చవి చూపని అభాగ్యురాలు. చీకట్లు ముసురుకొనిపోయిన ఆకాశంలో ఒంటరి నక్షత్రంగా వుండిపోయేది.

ఇప్పుడో?....

సుజాతకు జీవితం అంటే కొంచెం ఆశ కలిగింది. భవిష్యత్తు అంటే భయంపోయి ఆ స్థానంలో కొంచెం ఆత్మవిశ్వాసం

పాటు చేసుకొంది. ఒంటరి తనపు రాక్షసి ఎటు పారిపోయిందో తెలీదు. ఇంటిగా ప్రపంచంలో వున్న హాయి, ఆ సంతోషం, ఆ తృప్తి కొంతకాలం అనుభవించింది. ఇంతక్రితంలా చీకట్లు పడుతున్నా ఆకాశంలా కాకుండా జీవితపు ఆకాశంలో వెన్నెలయి విరబూసిన తరుణం అయింది ఒంటరి నక్షత్రంలా మిణుకు మిణుకుమంటూ ఉండే ఇష్టము లాగా విస్మృతిలోకి చొచ్చుకుపోతున్న కిరణాలా ఉంది సుజాత.

పెళ్ళి ఐకన్నా సుజాతకు బ్రతుకంటే ఆశ. భవిష్యత్తుపై కోరిక కలిగింది. సుజాతకు కలిగిన కోర్కె - మరికొన్నాళ్ళ తను తల్లి కాగలిగింది. జీవితంలో ఆదరాగా పోయిన ఆ మనిషికి తను అతగా దక్కకపోతే, తన జీవితం అందంగా విరిసి మొగ్గ తొడిగి బాబుగా-తన జీవితంలో ఆకాశమంతగా పొందగలిగింది

బాబుకు తన్ను తల్లి చేసినందుకు మురిసి తనకు చేసిన ద్రోహాన్ని మాత్రం తేలికగా మర్చిపోగలిగింది సుజాత.

ఎప్పుడైనా అనుకొందా తను, తల్లి కాగలిగే అదృష్టం పొందగలనని?"

ఎన్ని జన్మల పుణ్యమో తన్ను మాతృమూర్తిగా మార్చగలిగింది!

సుజాత ఆఫీసుకి వెళ్ళి, తను మళ్ళీ ఉద్యోగంలో ప్రవేశిస్తున్నట్లుగా రాసి యిచ్చింది. ఆ రాసి యిస్తున్న క్షణంలో ఎంతో గర్వంగా అనిపించింది సుజాతకు, గృహిణిగా వుంటే ఎంత ఆత్మ సంతృప్తి వుంటుందో, సుజాతకు ఆ క్షణంలో ఉద్యోగినిగా వున్నందుకు అంత ఆత్మ విశ్వాసమూ కలిగింది.

ఆఫీసులో అయిదారుగురు అడగనే అడిగారు "ఏం చేశారు యిన్నాళ్ళూ?" అంటూ.

ఒకటే సమాధానం.... చిన్న చిరునవ్వు.

తను తల్లినయిన సంగతి నలుగురికీ గర్వంగా చెప్పి, తన తల్లి జన్మ పొందిన ఆ బాబును నలుగురికీ చూపించుకోవాలనే కాంక్ష సుజాతను ఎంతగా కోసేసినా - తన్ను తాను సంబాళించుకొంది సుజాత.

తను ఏం చెబుతుంది? ఎలా చెబుతుంది? భర్త కట్టినది అంటూ ఒక్క తాళి మిగిలిందా. భర్త జాడ అంటూ తెలియక పోయినా తను మాత్రం తల్లిని కాగలిగానంటూ .... ఎలా చెప్పుకోవటం?

చెప్పుకొన్నా. ఆ తర్వాత ఏ ముఖంతో తిరగటం?....

లాభం లేదు. ఈ రహస్యం ఎంతకాలం ఓపైతే అంత కాలమూ రహస్యంగానే వుంచితీరాలి. ఇప్పటికే కొంతమందికి తెలిసి, వాళ్ళు గుసగుసలు ఆరంభించుకొన్నా. అది వాళ్ళ ఖర్మ అనుకోవటం తప్ప తనుమాత్రం ఏం చేయగలదు గనుక?

లంచ్ టైం వరకూ ఎలాగోలా కాలం గడిపి ఆ తర్వాత వెళ్ళి నందినిని చేరింది.

నవ్వుతూ పలకరించింది నందిని.

"చెప్పు సుజాతా, ఏం చేశావు ఇన్నాళ్ళు?"

నందిని ప్రశ్నకు జవాబివ్వకనే అడిగింది సుజాత. "చెప్పు. నువ్వేం చేశావో-సారీ, మీరేం చేశారో."

సుజాత నవ్వేస్తూ అడిగిన ప్రశ్నకు నందిని నవ్వుతూనే జవాబిచ్చింది. "నీకు తెలీదనే నన్ను అడుగుతావా. ఏం? పెళ్ళయిన వాళ్ళందరూ ఏం చేస్తారో అదే! పెళ్ళి కాకముందు సెలవులన్నీ ఎందుకిస్తారో అర్థమయ్యేదే కాదు. పెళ్ళయ్యాక...."

"సెలవులు సరిపోవటం లేదు కదూ!"

"నిజమే! అందుకే అప్పుడప్పుడూ ఆఫీసు కూడా ఎగ్గొట్టి...." ఆగిపోయింది నందిని.

"ఛీ, బొత్తిగా సిగ్గులేకపోయిందే నీకు!" అంటూ సుజాత క్షణం ఆగి అడిగింది మళ్ళీ. "ఏమైనా విశేషమా, ఏం కొంచెం సన్నగా తయారయ్యావు?"

"ప్రభుత్వం ఏమంటోందో తెలుసా? ఎర్ర త్రికోణం, ఎర్ర త్రికోణం-అంటూ ఒకటే గొడవగదా! ఎందుకులే దేశద్రోహం చెయ్యటం అనుకొంటూ ఊరుకుంటూ పోతున్నాము."

"ఊరుకోవటం మరీ దారుణం కదా!—" అంది సుజాత.

"ఊరుకోవటం అంటే....—" నవ్వేసింది నందిని. "చెప్పు—పి సంగతి—ఏం చేశావు ఇన్నాళ్ళు?"

సుజాత చిన్నగా నవ్వి అంది—"ఎవరో కవి అన్నాడులే—బాగుపడిన సంసారాలన్నీ ఒకే తీరు. బాగుపడనివన్నీ రకరకాలు అని."

"నీదే గ్రూపు?"

"త్రిశంకు స్వర్గం."

"ఎలా ఎందుకు అంటావులే—చూస్తుండు. మీ రమణారావుగారు రాకపోరు. నీ జీవితం మళ్ళీ ఓ వెలుగు వెలక్కా పోదు."

"వస్తారంటావా?"

"ఆ తప్పకుండానూ! నాకు ఈ మధ్య కల కూడా వచ్చింది. మీ ఆయన తిరిగొచ్చినట్లు."

నవ్వింది సుజాత—"మా ఆయన చేస్తున్న పని ఇదా—వాళ్ళ కలల్లోకీ, వీళ్ళ కలల్లోకీ వెళ్ళటమా?—తప్పు కదూ."

"నిజమేలే. ఈ సారి రానీ అడుగుతా. తప్పుకదూ అంటూ!"

"ఏమి చేప్. ఇప్పటికి ఒకసారి రావడమే అన్యాయం అనుకొంటే. ఇంకోసారి కూడానా! ఏం ఖర్మ?"

నవ్వుతున్న నందినితో తనూ శృతి కలిపింది సుజాత. లేచి వెళ్ళబోతోంటే అంది సుజాత "ఇదిగోనే. ఇలాటి కొన్ని అందమైన క్షణాలే జీవితంలో మిగిలేవి. మిగిలినవన్నీ అంతే."

నందినికి బాధ కలిగింది సుజాత అంటున్న విధానానికి.

"సారీ సుజాతా. నవ్వు నవ్వు నవ్వు. నమ్మకపో. నాకయితే చాలా నమ్మకం వుంది నీ జీవితం దారికి పడే తీరుతుందని. ఈ రోజు కాకపోతే రేపు—మీ రమణారావుగారు వచ్చి తీరతారు. నాకా విశ్వాసం వుంది. ఏదొచ్చి. ఆ రేపటి కోసం వెయిట్ చేయటమే మన ధర్మం."

సుజాత నవ్వుతూ అంది—"థ్యాంక్స్. కానీ ఒక సంగతి చెబుతున్నాను విను. ఆయన్ను మర్చిపోయి చాలాకాలమే అయింది. ఇంకా ఎంతకాలం ఆయన్ను గుర్తుపెట్టుకోమంటావో చెప్పవే నందినీ."

నంటని నిర్ఘాంతపోయింది. సుజాత నవ్వుతూ బయటకు నడి చింది. నవ్వుతూ వుండే అనిపించింది తను అలా అనకుండా ఉండా ల్సింది అని. కానీ, నోరు జారింది.

నందిని అనుకొన్నట్లుగా ఆయన తిరిగివస్తే....వద్దు. గత జీవితం మళ్ళీ ఈ క్షణంలో తలెత్తి రావటం అంత మంచిది కాదు అనుకొంది సుజాత. అలా జరగకుండా వుండాలనే కోరుకొంది కూడా!

కానీ, సుజాత సామాన్య స్త్రీ—అనుకొన్నవన్నీ అనుకొన్నట్లు జరిగితే బాగుండేది.

సుజాత సాయంత్రం అయిదింటికి ఆఫీసునుంచి ఇంటికి చేరు కొంది. పాత జీవితపు దినచర్య మళ్ళీ క్రొత్తగా ప్రారంభింను కోవటం సుజాతకు తృప్తిగా ఉంది.

ఇన్టి తాళంవేసి ఉంది. అంటే ఆయా బాబును ఎక్కడికో తీసుకెళ్ళిందన్న మాట!

ఒకటి రెండు నిమిషాల నిరీక్షణ తర్వాత, దూరంగా ఆయా వస్తూ కనబడింది. చేతిలో టిఫిన్ కారియర్. అంటే పాలకోసం వెళ్ళిందన్న మాట!

ఆయా దగ్గరకు రాగానే గబ గబా రెండడుగులువేసి బాబును అందుకొంది. బాబు సైతం కేరింతలు కొడుతూ నవ్వుతూ....సుజా తకు జీవితం అంటే ఇదే నన్న భావన కలిగింది.

తాళం తీసి ఇంట్లోకి అడుగుపెడుతోంటే అంది ఆయా—

"అమ్మా, మీకు ఉత్తరం వచ్చింది."

"ఎక్కడా" అంది సుజాత బాబుతో ఆడుకొంటూనే

ఆయా ఉత్తరం అందించింది ఉత్తరంమీద ఉన్న వ్రాత చూడ గానే సుజాతకు ఒక్కసారిగా వంట్లోంచి వణుకు పుట్టింది.

ఉత్తరం మీది అక్షరాలు, ఆ ఉత్తరం రాసిందెవరో చెబు తోనే ఉన్నాయి—రమణారావు!

జీవితంలో బహిష్కరించినక్లేనని నిర్ణయించుకొన్న రమణా రావు మళ్ళీ ఎందుకు తొంగిచూస్తున్నట్లు?

భయంగా ఉత్తరం చింపింది.

"...ఇన్నాళ్ళు నేను చేసిన నేరానికి దైవం నీకు వేసిన శిక్ష పూర్తయింది సుజీ. మన్నే మాఫ్ఫేసుకుంటున్నా. ఈ రోజే పేపర్లో వచ్చింది చూశావా — కష్ట కాలంలో తమ్ముని వద్ద పనిచేస్తూ యుండా దొంగిలించిన వ్యక్తిని పట్టుకోవడం జరిగిందనీ. అది తనే కాషియర్ గా ఉన్న సమయంలో దొంగిలించాడని ఆ వ్యక్తి ఒప్పుకోవడం జరిగిందనీ వార్త — ఎంతటి దురదృష్టమో చూడు. చెయ్యని నేరంతో పారిపోయి. చివరకూ నీకూ సైతం నా జాడ తెలిపే ఉత్తరం రాసినా అది పోలీసుల చేతబడితే. నాకు మళ్ళీ అనుమానం నీకు కూడా ఉత్తరం రాయక ఇంతకాలంలో అజ్ఞాతవాసం చేస్తున్న నాకు ఈ రోజు — రోజే శాపవిమోచనం.

వచ్చేస్తున్నా రాణీ — ఇన్నాళ్ళు ఒంటరిగా ఎలా బ్రతికావో. దాన్ని మర్చిపో — మళ్ళీ కలిసి. సంసార సౌధాన్ని కట్టుకొందాం.

ఇన్నాళ్ళు నీకు ఇంతటి దుఃఖం కలుగజేసినందుకు చింతిస్తున్నాను.

పదోతారీఖు సాయంత్రానికి ఇక్కడ చేరుకొంటాను నేను. నీకోసం. ఆఘమేఘాలమీద వస్తున్నాను. విమానంలో టికెట్ పదోతారీఖు కనీ దొరికింది కాదు.

ఇంకేం — ఇంకో అయిదు రోజులు...."

సుజాతకు మళ్ళీ మబలా తోచాయి.

పదోతారీఖు అంటే. ఈ రోజు అష్టమి ఏమిటి. రేపు. ఎల్లుండి ....ఎల్లుండి సాయంత్రం ..

ఆ రోజు చేసు చూపించె సుజాత. గాయత్రి అని ఉంది పోస్టర్ వార ప్రాంప్తం.

ఎక్కడి ఆంధ్ర దేశం ఎక్కడి అస్సాం — ఆ అస్సాం అలా అక్కడే ఉండిపోక మళ్ళీ ఈ ఆంధ్ర దేశంలోకి ఎందుకు వస్తున్నట్టు?

'..గనం ... అనుకొంది సుజాత.

మరికొన్నాళ్ళకోసం నిమిషాలు లెక్కపెడుతూ కూర్చొంది ఆ తర్వాత సుజాత.

15

చీకటి పడిన ఓ గంట తర్వాత ఇల్లు చేరుకున్నాడు మురళి.

మురళిని చూడగానే అంది సుజాత "అబ్బ! ఇంత లేటు యిందేం? మీ కోసం ఎప్పటినుంచి వెయిట్ చేస్తున్నానో తెలుసా!"

నవ్వాడు మురళి. "తెలుసు. అయిదింటికి ఆఫీసు అయ్యాక అరగంట ప్రయాణం, ఆ తర్వాత యిల్లు చేరటం .... అప్పటినుంచీ వెయిటింగ్—అవునా!"

"మరెందుకింత ఆలస్యంగా వచ్చారేం?" అడిగింది సుజాత గ్లాసుతో మంచినీళ్ళు అందిస్తూ.

మంచినీళ్ళు తాగి, బూటు విప్పుకొంటూ అన్నాడు "చెప్పాగా. యీ రోజు గేమ్సు పెడతామని. చదరంగం ఫైనల్సు కూడా యీ రోజే గదా! అందుకే ఆలస్యం."

"ఏమయింది!"

"ఆ పాప రాజుగాడు గెలిచేశాడు. ఒకే ఒక్క ఎత్తు .... చిత్తయిపోయే అంతటి ఎత్తు వేశాడు. అంత టెట ఆ వెధవకెలా వచ్చిందో నా కర్థంకాలేదు" అన్నాడు మురళి.

సుజాతకి నవ్వొచ్చింది—ఓడిపోయాడు మురళి చదరంగం ఆటలో ఒకే ఎత్తుతో ఓడిపోయిన పెద్ద మనిషి.... [illegible] సహజం. అయినా నమ్మటం అనేది ఏ రోజో జరిగిపోయిన సంఘటన. రోజుల్లో మార్చిన తల తపనప్పుడు. పెద్ద రోజీటి ప్రాప్లకు వెరపటం తెలియకున్నావి వివి.

క్షణం ఆగి అడిగింది, "కాఫీ తాగుతారా!"

"ఇస్తే మహాప్రసాదం!" మురళి బట్టలు మార్చుకోబోతుంటే సుజాత స్టౌ అంటించి నీళ్ళు పడేసింది.

మురళి వచ్చి పక్కన కూర్చున్నాక అంది సుజాత "ఈ వేళ ఉత్తరం వచ్చింది."

"ఎక్కడ నుంచి!"

"ఉత్తరం వచ్చింది నాకు!" అంది సుజాత ఈసారి 'నాకు' అన్నమాట వత్తి పలుకుతూ.

మురళి భ్రుకుటి ముడివడింది. "ఎవరి దగ్గర్నించి? అతనేనా?"

సుజాత అవునన్నట్లు తల వూపుతూ, పీక్కలోకి కాఫీ పొడి వేసింది.

"ఏం రాశాడు?"

సుజాత జవాబు యివ్వకనే జాకెట్లో దాచిన వుత్తరం తీసి అందించింది అతనికి. కవరుమీద అక్షరాలు పరిశీలనగా చూసి ఆ తర్వాత ఉత్తరం తీసి చదివాడు మురళి.

మురళికి వుత్తరం చదవటం అయ్యాక ఏం అనాలో తెలీలేదు.

ఎక్కడినుంచి వస్తోంది ఈ కొత్త వరద?

తను .... సుజాతకన్నా ఎక్కువే కోల్పోయాడు. విజయను కోల్పోవటంపై రావటం దౌర్భాగ్యం. ఈ రోజున రమణారావు వస్తే తన్ను కాదని, అతను ఒప్పుకోవాలేగాని. అతన్ని చేసుకుంటుంది సుజాత కానీ. తను — రెండు పడవల మీద ప్రయాణం తన్ను ఏటిపాలే చేస్తుందా?

మురళిలో ఒక రకమైన పిరికితనం, భయం ఆవరించాయి.

గొంతులో తడి ఆరిపోతోంటే, అతి కష్టంమీద మాటలు పేర్చుకుంటూ అడిగాడు సుజాతను "ఏం చేద్దామనుకొంటున్నావు?"

సుజాత చివాలున ఒకసారి తల ఎత్తింది.

"ఏం చేద్దామనుకొంటున్నావు?" అడిగాడు మళ్ళీ సుజాతను.

సుజాత యీసారి తీవ్రంగానే అంది "ఏం ప్రశ్న అది? ఏం చెయ్యాలో యిద్దరమూ కలిసికదా నిర్ణయించుకోవాలి!"

మురళి నవ్వాడు. "అవుననుకో. కానీ నా నిర్ణయం నీకు నచ్చకపోతే ..."

"నచ్చకపోవటం ఏమిటి? అయినా మనం యిద్దరమూ ఏనాడో నిర్ణయించుకొన్నదేగదా అది!" అంది సుజాత.

"ఏమిటది?"

"మనం పెళ్ళి చేసుకోవాలని."

"అవును, అది నువ్వు ఓ పదవి పొందాక కదా!"

"మరి అలాగే అనుకొని దూరంగా వుండలేకపోయావా? పట్టింపు ఆ విషయంలో లేదు కాబోలు, కదూ—?"

సుజాత పలుకులలో చాటుగా వస్తున్న ములుకుల్లాంటి ఈటెలు అతనికి తగులుతూనే వున్నాయి.

"సుజీ..ఒక విషయం చెబుతున్నా విను. ఏ విషయం ఎప్పుడు చెయ్యాలో అప్పుడు చెయ్యలేకపోవటం యిద్దరిదీ తప్పు. నీది తప్పు అని నేనంటే కాదు. మీదే తప్పు అని నువ్వనటం వల్లా వచ్చే లాభం లేదు అందుకని ..."

"అందుకనే, ఒక్క సంగతి చెప్పు. ఏం చెయ్యమంటారు అని అడుగుతున్నాను." అంది సుజాత.

"ముందు కాఫీ ఇయ్యి—" అన్నాడు మురళి.

సుజాత యింకేమీ అనకుండా కప్పుతో కాఫీ అందించింది. మురళి కాఫీ తాగుతున్నంతసేపూ ఆలోచిస్తూనే వున్నాడు.

సహజంగా ఎప్పుడో గట్టిగా జరిగిపోవాల్సిన కార్యం యిం జరగనంతకాలం ఆగవస్తే....అసలు రమణారావు యిలా ప్రత్యాంతరంగా తిరిగి వస్తాడని తను ఏ రోజునైనా వూహించగలిగివుంటే ఆ రోజే అలాంటి పరిస్థితుల్లో తానేం చెయ్యాలో నిర్ణయించుకొని వుండేవాడు. సుజాత జీవితంలో రమణారావు యిక తిరిగి ప్రవేశించడనే తన వూహ. కానీ .... ఏది ఎందుకిలా ఎదురు తిరుగుతోందో!

జీవితంలో అడుగు అడుగునా తను ఎదురుదెబ్బ తింటు న్నాడు. ఈ సారి .. ఈ రమణారావు రావటం తన అదృష్టం. ఈ దెబ్బతో తను సు—దః అస్త్రాన్ని బాగా ఉపయోగించుకోగలిగితే —తన జీవితంలో కోల్పోయిన వాటిల్లో కొన్నింటిని—ముఖ్యంగా విజయాన్ని పొందగలనని పించింది మురళికి. సుజాతకు ఎలాగో నచ్చ చెప్పి, రమణారావుతో ఉద్దేశా చేస్తే.. తను కనదాన ఈ బాదర బందీ వదిలించుకో పోవచ్చు.

కానీ సుజాత.. సుజాతతో తనకున్న అనుబంధం...ఉహూ! మనిషి మనుగడకన్నా అనుబంధం అనేది ముఖ్యం కాదు. మని షి

దికికి ఉంగే సెలొకో కొత్త అనుబంధం కలిగించుకోవటం కష్టమైనది కాదు. మరికి తన ఆలోచన. తనకే కొత్తగా కనబడ్డాయి—అనుబంధాలు అంత తేలికగా కలిగేవే అయితే.... ఈ మనిసి అప్పుడప్పుడూ [illegible]....

అవును, అనుబంధాలంటేనే బంధాలు. అవి బంధించగలిగేవే కానీ అంత తేలికగా వదిలించుకోగలిగేవి కావు.

అయినా ... మనుషులకే మార్పు వచ్చినప్పుడు....తప్పదు. సుజాతకు తన జీవితంలో మార్పు తప్పదేమో. అనుకున్న ఈ రోజున తనంత తానుగా వచ్చి తలుపు తట్టింది ఈ అవకాశాన్ని వినియోగించుకొని తను సంఘంలోంచి తప్పుకోగలిగితే....

మురళి ఆలోచనలు అలా నడుస్తుండగా అంది సుజాత. "చెప్పండి. ఏం చేద్దామంటారు?"

మురళి ఆలోచనలు ఆగిపోయాయి. వర్తమానంలోకి వచ్చి పడ్డాడు—తన ఆలోచనలకు కళ్ళెం వేసి సుజాతకు సమాధానం చెప్ప గలిగితే ..

"సుజీ, ఒక్కపని చేద్దాం—రమణారావు ఎప్పుడు వస్తున్నారు?"

"ఎల్లుండి...."

"ఎల్లుండి పొద్దున్నో, సాయంత్రమో తెలుసుగదా నీకు—నువ్వు వెళ్ళి అతన్ని మామూలుగా రిసీవ్ చేసుకో. అతనికి మన కస్తూరి గురించి తెలియనివ్వకు. పిల్లలిద్దరి విషయం గురించి ప్రస్తావించి ఆ తర్వాత ఏం జరుగుతుందో ఆలోచిద్దాం."

"మరి బాబు గురించో ...?" అడిగింది సుజాత.

"ఊఁ—అదీ ఒక ప్రాబ్లమే. సరే! అయితే రేపు సాయంత్రం బాబును మనకు తెలిసినవాళ్ళ ఇంట్లో వదిలేద్దాం. యూ గోయింగ్ వెళ్ళి అయ్యాక బాబును తిరిగి తెచ్చుకుందాం. బాబు ఇంట్లో ఉంటే—వాడి గురించి ఇంక చెప్పాల్సిందికాని. అతను విశ్లేషించుకోవడానికి వీలు ఉండదు కదా—అందుకే అతను వచ్చినప్పుడు బాబు ఇంట్లో లేకుండా ఉండటమే మంచిది!"

సుజాతకు మురళి అంటున్నది సబబే అనిపించింది, కానీ....

మురళి విడాకులు తీసుకోమనే చెబుతున్నాడు. తీసుకొన్నాక....ఏం చేస్తాడు? తన్ను పెళ్ళిచేసుకుంటాడా? ఎలా చేసుకోగలడు? ఆ విజం తనకు తెలియదనే అతని ఊహ కాబోలు!

అయినా .. తను రమణారావును మోసంచేయటం అన్యాయం అనిపించింది. వద్దు, మురళితో జీవించగలిగినా లేకపోయినా సరే, రమణారావును మాత్రం మోసం చెయ్యకూడదు విడాకులు తీసుకొన్నాక మురళి గురించి నిజం తేల్చుకోవాలి... అప్పుడు, అప్పటి సంగతి అప్పుడే నిర్ణయించుకోవచ్చు అనుకొంది సుజాత

భర్త రాగానే విడాకుల గురించే ప్రస్తావించాలని నిర్ణయించుకొంది సుజాత.

16

ఆ రోజే రమణారావు వస్తానన్న రోజు. సుజాత సెలవుపెట్టి ఇంట్లోనే వుండిపోయింది, ఇంట్లో మురళికి సంబంధించిన వస్తువులేవీ కనబడకుండా జాగ్రత్త తీసుకొంది బాబును మురళి తీసుకుపోయాడు. రేపు సాయంత్రం కానీ వెళ్ళింది కానీ అతను తిరిగిరావటం!

ఈ లోపల .. తను ఎంత తమాషాగా ఉంది అగ్నిసాక్షిగా జీవితం అంతా నీతో పంచుకొంటానని ప్రమాణంచేసిన వ్యక్తిని తను శాశ్వతంగా తన్ను విడిచిపోవాల్సిందిగా కోరాల్సి వస్తోంది! మంచికే జరిగిందో, చెడుకో జరిగిందో తనకు వివాహమన్నది మాత్రం ఒక పీడకలలాగే మిగిలిపోయింది. ఆ పీడకలను మరచిపోవాలనుకొంది తను, ఆ స్థానంలో మరో అందమైన కలను సుస్థిరం చేసుకోవాలని ప్రయత్నిస్తే. అదీ వస్తూలో అడుగే అయింది. జీవితం ఏ గాడిలో పడవలసి వుంటే ఆలాగే నడుస్తుందేమో, తప్ప, మనుషులుగా మనం ఏమీ చేయలేకపోవటం కొంచెం ఆశ్చర్యంగా కూడా అనిపిస్తోంది.

రమణారావును ఎలా విడాకులు ఇమ్మని కోరటం?

కోటి కోర్కెలు తీర్చుకోవాలని వచ్చే భర్తకు తను యివ్వబో తున్న కానుక....విడాకులకోసం అభ్యర్థన

భార్య అంటే భర్తకోపం ఎంతకాలం అయినా వేచి చూస్తా ఉంటారు. కానీ అది ఎంతగా జరిగే వరకేనా అని క్షణం ఎవరూ ఆలోచించరు. భర్త భార్య ముఖం చూడక ఏండ్లూ పూండ్లూ గడిపినా, ఆ తర్వాత ఓ రోజు రెక్కలు కట్టుకొని వచ్చి భార్య ముందు నిలబడితే, అన్నాళ్ళ దుఃఖస్థా ఆ క్షణంలో మరిచిపోయి, ఆదరంగా పిలిచి అందాలన్నీ మీ కోపం ఎన్నేళ్ళు అలా నే వున్నాయి. మీరొచ్చి నయుకోండి ఇది పిలిచే పతివ్రతలు ఎవరున్నారు ఈ రోజుల్లో — అసలు 'అమానుషమైన' పనులన్నీ చేసిన పతివ్రతలందరూ పుస్తకాల్లో పాత్రలే అయ్యాయి కానీ. నిజ జీవితంలో ఎవరూ అలా ఉండదు. ఏ స్త్రీ అయినా ప్రకృతి ధర్మాలన్నిటికీ లొంగిపోదా సహజంగా కొంతమంది ఉండి ఉండొచ్చు — ఏ రోగమో లేకపోతే అవకాశం లేని దౌర్భాగ్యంలో.. కానీ.. కోరికలు కొత్తగా రేగుతుంటే, అవకాశం అందుకోమని ఆహ్వానిస్తోంటే. అసలు గడ్డనే పడకట్టుకొని కూర్చోగలిగే స్త్రీ శిరోమణి ఎవరూ ఉంటారు.

సుజాతకు ఎన్ని రకాల ఆలోచించినా తను చేసింది ఇసుమంత అనైతికత కనపడటం లేదు. కాని ఎప్పటి నుంచో ఈ సంగతులన్నీ... భర్త అనబడే ఆ వ్యక్తికి... చెప్పటం ఎలాగ అనేదే ఆమెకు అంతుబట్టలేదు

ఉదయం మధ్యాహ్నం అయింది మధ్యాహ్నం మెల్లగా సాయంత్రంలా రంగులు మార్చుకుంటోంది.

వేళల్లో మార్పు వచ్చినట్లుగానే సుజాతలో కూడా కొంచెం మార్పు రానే వచ్చింది ఉదయం అంతా భయం ఆమెను ఆవరిస్తే మధ్యాహ్నం ఆమెలో కొంచెం నమ్మకం కలిగి సాయంత్రం అయ్యేసరికి కొంచెం ధైర్యం పుంజుకొంది. భర్త కోసం ఎదురు చూడటం ప్రారంభించింది.

సాయంత్రం అయింది.

పక్షులన్నీ గూళ్ళు చేరుకొంటున్నాయి.

రమణారావు కూడా యిన్నేళ్ళ తర్వాత మళ్ళీ గూడు వెతుక్కుంటూ . . తన దగ్గరికి ...

తన దగ్గర ఏమి మిగిలి వుందని

తను అతనికి ఏం యివ్వగలదు?

భర్త అంటే తనకుందనలపిన దృష్టి అంతా మారిపోయింది.

సుజాత ఆలోచనలు అన్నీ ఇలా వున్నప్పుడు ఇంటి ముందు టాక్సీ ఆగిన చప్పుడు అయింది. గుండెలన్నీ దగ్గర చేర్చుకొని ఇంటి ముందుకొచ్చింది సుజాత. టాక్సీలోంచి రమణారావు దిగుతూ కనబడ్డాడు.

పుల్‌సూట్‌లో అందంగా వున్నారు రమణారావు. మనిషి కొంచెం ఎర్ర రంగులోకి దిగాడు కూడాను. కొంచెం డబ్బు చాచేదేమో. ఆ లక్షణం అతని ప్రవర్తనలోనే స్పష్టంగా కనబడుతోంది.

సుజాతకేసి చూసి నవ్వాడు రమణారావు.

"రండి" అంటూ టాక్సీలో వున్న సామానును తెచ్చి లోపల డ్రయివర్ పెడుతోంటే వాటిని పరీక్షగా చూస్తూ సుజాత

జేబులోంచి పర్సు తీసి టాక్సీ వాడికి డబ్బులు యిచ్చి, వాడు వెళ్ళాక తలుపు దగ్గరగా వేసి వచ్చాడు రమణారావు.

ఒక్క క్షణం అంతులేని సిగ్గు, ఆశ్చర్యం అన్నీ కలిగాయి. ఇన్నాళ్ళూ ధైర్యము వదిలి దూరంగా ఉండిపోయి వచ్చిన తన దుర్వృత్తకు సిగ్గు, అలా అయినా ధైర్యంగా ఉండగలిగిన తన భార్యను చూసి ఆశ్చర్యం!

"ఎనీ.... అయామ్ సారీ...."

సుజాతకు యిబ్బంది కలిగింది. "వద్దండీ. ఇవన్నీ ఇప్పుడు ఎందుకు. కాఫీ తెస్తా ఉండండి. కొంచెం ఫ్రెష్ అవుదురుగాని ..."

సుజాత అలా అని వంటింట్లోకి వెళ్ళిపోయేసరికి ఆమెలో చాలి రకాలుగా సిగ్గుగా ఉంది. వాతావరణం ఇద్దరి మధ్యా కృత్రిమంగా కనబడుతోంది. ఒకరికొకరు మోసగించుకొన్న భార్యా భర్తలు తామిద్దరూ....!

కాఫీ కాచి తీసుకొని వచ్చేసరికి రమణారావు బట్టలు మార్చుకొని ఉన్నాడు.

సుజాత తెచ్చిన కాఫీ అందుకుంటూ అన్నాడు "సారీ సుజాతా! పరిస్థితులన్నీ అలా వచ్చాయి. ఓకే మాట మాత్రం

యినా చెప్పలేకపోవటం నా దౌర్భాగ్యం. మీకు ఏ మాత్రం చెప్పినా అది నా అసూకే నేనే ఇచ్చి, నా సమాధి కట్టుకొన్నట్టే అయేది. అందుకనే....!"

"కాఫీ తాగండి, చల్లారిపోతుంది"

రమణారావు నెమ్మదిగా సుజాతకేసి చూసి అన్నాడు. "నువ్వు చాలా మారిపోయావు సుజాతా!"

సుజాత తలెత్తి చూసింది రమణారావుకేసి.

"అప్పుడు సుజాతా! ఈ ఊర్లో దిగిన వెంటనే నువ్వు ఎదురొస్తావనుకొన్నాను. రాలేదు. చివరికి ఇంటి దగ్గర....ఇంటి దగ్గర అయినా నేను వూహించుకొన్నదేదీ జరగలేదు. ఎన్ని ఊహలతో వచ్చానో నీకేం తెలుసు! నా వూహలకు నీళ్ళు పోస్తూ నువ్వు ఇలా ... ఇంత దూరంగా...ఎంత మారిపోయావు సుజాతా!"

"మన ఇద్దరి మధ్యా దూరం ఏడేళ్ళు."

"ఏడేళ్ళు, కాదనను. కానీ...ఏడడుగులు కలిసి నడిచిన మనకు ఏడేళ్ళ దూరం తర్వాత ఎంత ప్రేమ, ఎంత ఇష్టం-అవన్నీ ఉంటాయో ఆలోచించు"

"ఏడేళ్ళ తర్వాత... అన్నిటికీ విలువ తగ్గి వుండాలి!"

"సుజాతా...."

"పోన్లెండి. కాఫీ తాగండి" అంది సుజాత మాటను తప్పిస్తూ.

"నేనన్నది నిజం సుజాతా — నువ్వు మారిపోయావు నా విశ్వాసాలను అర్థం చేసుకుంటావనే వూహించాను. కాని ఇలా రాయిలా మారిపోయావు."

సుజాత ఏమీ అనలేదు.

రమణారావు కూడా కాఫీ తాగటం పూర్తి చేశాడు. అతనికి అంతా చేదుగా కనిపించింది. ఊహించుకొన్నవన్నీ జరగకుండా, జరుగుతున్నదానికీ ఎక్కడా పొంతన అనేది లేకుండా...

చీకట్లు నెమ్మదిగా పరుచుకోనారంభించాయి. సుజాత లేచి లైటు వేసింది.

రమణారావుకు ఆ క్షణంలో సుజాతను దగ్గరకు లాక్కోవాలని ... ఎంతటి అయిష్టత అయినా కౌగిలిలో కరుగదు. ఎంతటి కోపమైనా

కౌగిలిలో కరిగిపోతుంది — అనిపించింది. కానీ — పూరు వచ్చి పరుగెత్తటం అవసరం.

ఇంకొంచెం అయ్యాక — ఇంకొంచెం చీకట్లు పడ్డాక — సుజాతను దగ్గరకు తీసుకొని ... అప్పుడే. అన్నీ పటాపంచలై పోయి తెల్లవారుతుంది. ఇన్నాళ్ళ చీకట్లూ పోయి కొత్త జీవితంలో కొత్త సూర్యుడు తల ఎత్తటం జరుగుతుంది తను వేచి చూడాల్సింది ఇంకొంచెం సమయం మాత్రమే అనుకొన్నాడు రమణారావు.

సుజాత స్టౌ అంటించి వంట మొదలుపెట్టింది. పక్కన చేరాడు దగ్గరగా చేరి తను ఏ పరిస్థితుల్లో చెప్పాల్సి వచ్చిందీ, అందుకు తను ఎంత కించపడుతున్నాడీ. ఇన్నాళ్ళ [illegible]నైనా సుజాతను చేరగలిగిన తన అదృష్టాన్ని ఎంతగా పొగడుకొంటున్నదీ అన్నీ చెప్పసాగాడు రమణారావు

సుజాత అంతా మౌనంగా వింటోందే కానీ ఏమీ అనటం లేదు. ఇన్ని ఆశలతో, ఇంత ప్రేమతో దగ్గర చేరిన భర్తకు ... సుజాతకు బాధగానే ఉంది. కానీ తప్పదు. భర్తను తను మోసగించటం - కాదు, మర్చిపోవటం ఎప్పుడో జరిగింది. ఈ రోజు మళ్ళీ ఆ పాత అధ్యాయం కొత్తగా రాసుకోగలగటం తనవల్ల కాని పని.

మునపటివల్లె తనకు అన్యాయమే జరగనీ. పర్వాలేదు కానీ. తను మాత్రం రమణారావుకు అన్యాయం చెయ్యదు. ఆ రోజు ఆ నిజాన్ని దాచగలిగినా. ఇలాంటివి దాచగలిగేవి కావు - ఓ రోజు తన జీవితంలో కొత్తగా తలెత్తి, ఆ రోజునే వేయి పడగలతో బుసలు కొట్టి, జీవితాన్ని భయంకరంగా చేసి తీరే నిజం ఇది. దీన్ని ఈ రోజే చెప్పుకోవటం మంచిది అనుకొంది సుజాత.

వంట వండటం పూర్తి అయ్యాక, రమణారావుకు అన్నం వడ్డించింది. పక్కనే తనూ వడ్డించుకొని భోజనం కానిచ్చారు.

ఇద్దరు మనుషులు. ఇద్దరిలోనూ రకరకాల ఆలోచనలు. ఎవరికి వారే తాము దోషులనుకొంటూ ఉన్న క్షణాలు.

ఆ క్షణాలన్నీ భారంగా గడిచిపోయాయి.

పగలెక్కడో దూరానికి నెట్టివేయబడింది.

రమణారావుకు పక్క వేసి. వంటింట్లో తను దావ పరుచుకొంటూంటే సుజాతను అడిగాడు రమణారావు "ఇదెవరికి" అని.

సుజాత ఏమీ అనలేదు. ఏమని చెప్పాలో ఆమెకు తెలీలేదు.

నెమ్మదిగా అక్కడే కూర్చుండిపోయింది సుజాత. రమణారావు పక్కమీదనుంచి లేచి సుజాత పక్కకు వచ్చి కూర్చున్నాడు.

"సుజీ ..తప్పయిపోయింది అని చెప్పాను. జరగకూడని అన్యాయం నేను నీకు చెయ్యకూడనిదే చేశాను. కానీ... దానికి శిక్ష ఇంకా వేసి నన్ను చంపటం ఏం బాగుంది చెప్పు" అతని గొంతులో మార్దవం, అభ్యర్థన, కోరిక అన్నీ వున్నాయి.

సుజాత క్షణం ఆగి అంది "మీరు నా జీవితంలోంచి వెళ్ళిపోయి ఏడేళ్ళయింది."

"కావచ్చు కానీ .."

"వద్దండి — ఈ మాట ఎలా చెప్పాలా అనుకొంటున్నాను. వద్దు. ఆ పాత జీవితం ఇంకొద్దు. పడ్డ కష్టాలూ, సరదాలూ అవే చాలు నాకు. ఒంటరిగా బ్రతకటం అనేది అలవాటు అయిపోయి కూడా చాలా కాలమే అయింది."

"క్షమించి వుంటున్నా గదా!"

"క్షమించటం వరకూ ఎందుకూ! అది మీ వ్యక్తిగత భావన విస్మరించారుగా. ఏదిమంది! లోకువ అయి "మేలా చేసి వెళ్ళిపోగలిగారు మీరు. ఈ రోజు మళ్ళీ మీ జీవితం దిక్కులేక వచ్చి...."

"నా చేతుల్లో లేకపోయింది సుజాతా....నన్ను ఆడించే ఎకోకీ యింకెవరున్నారు నాకు!"

సుజాత పేలవంగా నవ్వింది.

"పోనీయండి, ఆ రోజున అలాగ. ఈ రోజున యిలాగ చేసారెందుకు అని అడగటంలేదు. మీ జీవితంలో వచ్చిన మార్పుల గురించి చెబుతున్నాను."

"జీవితం అంటే మార్పు రావటమే గదా!"

"నేనంటున్నది అది... జీవితం అన్నాక మార్పులంటూ వస్తాయి. అందుకే....అలాగే నా జీవితంలో మార్పు లొచ్చాయి.

జీవితానికి ఎదురుతిరిగి నిలిచే ధైర్యమూ కలిగింది నాకు. [illegible] జీవితం ఈ రోజున నేను కోరుకోవటంలేదు [illegible]."

"సుజాతా"

"అవునండీ... ఏ రోజున మీరు నన్ను కోరుకోవటం జరిగిందో ఆ తర్వాత మెల్లిగా నా జీవితంలోంచి వెళ్ళిపోయారు."

"సుజాతా ప్లీజ్."

"ప్లీజ్... నన్ను చెప్పనివ్వండి—కారణం ఏదైనా కానీండి. ఈ రోజున ఆ పాత జీవితం తిరిగి ప్రారంభించగలిగే స్థితిలో లేను నేను—"

"అంటే?"

"అంటే నన్ను అర్థం చేసుకోవాలి ఆలోచించమంటాను. మీ స్వప్రయోజనాలలాగే నాకూ స్వప్రయోజన స్థితులుంటాయి [illegible] ఆ పరిస్థితులు అర్థం చేసుకోవాలి.. వస్తూవస్తూనే... నన్ను [illegible] పెట్టింది... వదిలిపెట్టటమే కాదు. ఓదారిస్తే...."

"సుజాతా... ఓదార్పులు.. చెప్పేంతటిది విడాకులేనా?"

చాల దృఢంగా అంది సుజాత—"అప్పుడున్న పరిస్థితి ఈ రోజు మీరు అందిస్తున్న చెయ్యి అందుకొనే స్థితిలో లేను. పెద్దలైతే నాకు సాయమే చెయ్యండి."

సుజాత ఆగిపోయింది.

రమణారావు మనసంతా మొద్దుబారిపోయింది.

ఎన్ని కలలు—ఎన్ని తలంపులతో వచ్చాడు [illegible] ఎన్ని ఆశలతో వేచాడు తను.?

ఏమైపోయాయి అవన్నీ?

ఏ కొండచరియ తగిలి తన జీవితనౌక యిలా తునాతునకలై పోయింది?

ఏనాడు చేసిన పాపం తన్ను ఇలా చిదుముతూ తరుము కొడుతుంది?

కొండంత కొత్త జీవితం తునాతునకలైపోతుంటే రమణారావుకు బాధ కలిగింది.

"సుజాతా... ఆలోచించు సుజాతా—నీ జీవితంలో మార్పులు

కాపటం నీ దృక్పథంలో మార్పు రావడం సహజమే. కానీ, ఆ మార్పులన్నీ నవ సహజ బంధాన్ని తెంపగలిగేటం అసాధ్యం. ఆ సన్నిధి లభించేను. నీ మెడలో వున్న మంగళసూత్రం...."

అతన్ని అపుతూ అంది సుజాత—"వద్దు డీ—ఏ క్షణంలో దాని తుంచి స్వతంత్రం పొందుతానా అని చూస్తున్నాను నేను. ఇంతకన్నా ఏం చెప్పను! మీరే నాకో దారి చూపించాలి."

రమణారావు ఏమీ అనలేకపోయాడు సుజాత అంత నిర్మొహమాటంగా విడాకులు కోరటం అతనికి మొదట ఆశ్చర్యాన్ని కలిగించినా, నెమ్మదిగా అది సహజంగానే తనకు తోచింది

చాలసేపు తర్వాత అన్నాడు—"సుజాతా—నన్ను కొంచెం ఆలోచించుకోనీ..ఈ లోగా నీ ఆలోచనలో మార్పు వస్తుందేమో—"

రమణారావు సుజాత పక్కలోంచి లేచి వచ్చి. తన పక్క మీద చేరాడు.

వీళ్ళిద్దరూ ఏం నిశ్చయించుకొంటారో నన్నట్లుగా, ఆ నిర్ణయం ఎలా వుంటుందో నన్నట్లు. ఆ గదిలోని లైటు వెలుగు తగ్గిపోయి, అలా వెలుగుతూనే ఉంది.

17

రాత్రంతా నిద్ర లేకపోవటంతో రమణారావు కళ్ళు ఎర్రగా ఉన్నాయి. ఆలోచనా భారంతో మనిషికి ఒక్క రోజులోనే పదేళ్ళ వయసు పెరిగినట్లుగా వుంది.

...ట అతను ఈ రోజుకు లేవ నిన్నటి కోర్కెలకు నిన్న ...నే అతను సమాధి కట్టుకోవాలి వచ్చింది. నిన్నటివరకూ ... పెంచుకొన్న మమతలు యీ క్షణంలో అతను ... పోవలసి వుంది వాటి స్థానంలో ఇం.. ఏవీ చోటు చేసుకోలేదు.

...త జీవితానికి మంగళ హారతులు పాడుకోవాలి. కొత్తగా ... ప్రారంభించవలసిన జీవితానికి అతను ... వచనాలు పలికే స్థితిలో

లేదు. ఏం చేయాలో, ఏం చేయకూడదో అతనికి అంతుపట్టటం లేదు.

ఒకే గూటిలో వున్న శత్రువులలాగ రాత్రంతా యిద్దరూ కాలం గడిపారు.

కొన్నేళ్ళ క్రితం ఇద్దరూ ఇద్దరే!

ఒకరి జీవితంతో ఇంకొకరికి అవసరం లేకపోయింది. కానీ పెళ్ళి అంటూ జరిగాక ఇద్దరి జీవితాలు పెనవేసుకొనిపోవాలి... అలా జరగలేదు. అలా జరగక పోవడానికి తనెలా బాధ్యుడు కాడో, అలాగే సుజాత కూడా బాధ్యత లేదు.

జీవితం అలా జరగాల్సి వుంది జరిగిపోయింది.

ఇన్నేళ్ళ తర్వాత-ఇప్పుడు-తనపై ముసురుకొన్న మబ్బులన్నీ దైవికంగా తొలగిపోయి, ఈ రోజే వెలుగు కిరణాలు తన జీవితం అంతా పరుచుకోవాల్సివుంది. కాని జరగటం లేదు.

సుజాత మళ్ళీ ఒంటరి బ్రతుకు ఎందుకు కోరుకొంటోందో అతనికి అర్థం కావటం లేదు.

ఒంటరితనపు బ్రతుకులో ఏం ఆనందం వుందని? ఏం వెలుగు వుంది? చీకటి కౌగిళ్ళల్లో మగ్గిపోవాలని ఎందుకు కోరుకొంటోంది సుజాత?

సుజాత ఆఫీసుకు వెళ్ళిపోయాక, రమణరావుకు ఏం చేయాలో తోచలేదు. గదిలో కాలుగాలిన పిల్లిలా తిరిగాడు.

దారి తప్పిన పిల్లాడిలా గందరగోళపడి పోయాడు.

పుస్తకాల షెల్ఫులోంచి ఒక్కొక్క పుస్తకం తీసి చూశాడు. మళ్ళీ అన్నీ అక్కడే పెట్టేసాడు. ఎంత పరిశీలించి చూసినా, ఎంత ఆలోచించినా అతనికి, సుజాత విడాకులు ఎందుకు కోరుకొంటోందో అర్థం కాలేదు.

కొంపదీసి, దురదృష్టవశాత్తూ... సుజాతకు ఎవరితోనయినా ... అనే ఊహ వస్తూనే అంతకే ఊహలను అక్కడే ఆపుచేశాడు

దాదాపు పదకొండు గంటల ప్రాంతంలో ఇంట్లోంచి బయట

కొచ్చాడు రమణారావు. కొంచెం టీయో, కాఫీయో తాగిన ప్రశాంతంగా తాగుందుననే ఉద్దేశంతో.

హోటల్లో టేబిల్ ముందు కూర్చున్నారు. టీకి ఆర్డరిచ్చి దగ్గరే వున్న పేపరు అందుకొన్నాడు రమణారావు. పేపరు నిండా ఏవేవో వార్తలు, ఎన్నో రకాల విచిత్రాల సంగతులు!

ఆమె ఎంతగా ఎదిగిపోయిందో రమణారావుకు ఆశ్చర్యాన్ని కలిగజేసింది. లేకపోతే, సుజాత... పెళ్ళి చూపుల్లో ముడుచుకుని కూర్చున్న సుజాత... పెళ్ళి పీటలమీద పుస్తెలు కట్టేటప్పుడు సిగ్గుతో తలవంచిన సుజాత... ఆ తర్వాత తన జీవితంలో సుఖజీవితంలో కోటి వెన్నెలలు విరియింప జేసిన సుజాత...

ఎంత అందంగా, ఆనందంగా వుండిపోవాల్సిన రోజులు! ఎంత అమాయకంగా వుండే సుజాత!!

ఆ రోజులు మారిపోయాయి. ఆ సుజాతా మారిపోయింది. మార్పు అనేది ప్రకృతి సహజం. కాని ఇంత మార్పా? మనిషినే గుర్తించలేనంత మార్పా!!

రమణారావుకు అంతా అయోమయంగా వుంది.

సర్వర్ టీ తెస్తే, నెమ్మదిగా కొంచెం కొంచెంగా తాగ ప్రారంభించాడు.

"ఎక్స్‌క్యూజ్ మి—"

తలెత్తాడు రమణారావు. అతనెవరో ఎదురుగా కూర్చుంటూ అన్నాడు "మీరు రమణారావుగారేనా?"

రమణారావు ఒకసారి అతనికేసి పరీక్షగా చూశాడు. ఎవరో పూర్తిగా అపరిచితుడు. తన రమణారావు అని చెప్తే ఏం ఇబ్బందులొస్తాయో అని క్షణం ఆలోచించి, ఆ తర్వాత అన్నాడు—"నేనెవరో తెలీటంలేదు నాకు."

"నేను సుజాతగారి ఆఫీసులో పనిచేస్తున్నాను లెండి."

"ఆహా... అలాగా..." అన్నాడు రమణారావు.

"మీ కోసం నేనే వెదుకుతున్నాను. మీకో కబురు చెప్పాలని వుంది."

"చెప్పండి, ఏమిటో విశేషమో—" అన్నాడు రమణారావు

అతన్ని పరిశీలనగా చూస్తూ. ఎవరో అనని ఎతడు ఎన్ను కలుసుకోవ టానికి రావటం అతనికి ఆశ్చర్యంగా వుంది.

తను ఇక్కడినుంచి వెళ్ళేటప్పుడు ఈ ఊరు ఎంత అందంగా వుండేది! ఎంత నిర్మలంగా వుండేది! ఇప్పుడు..ఎందుకిలా మారిపోయింది ఈ ఊరు? ఊరు మారిందా, మనుషులు మారారా?

లేకపోతే ..తన దృక్పథమే మారిందా?

"నేను ఈ విషయం చెప్పటం అంత బాగుండదు అనుకోండి. కాని కొన్ని విషయాలు చెబితేనే మంచిది..."

"చెప్పండి. వింటాను." అన్నాడు రమణారావు అతను చెప్పేది వింటూ.

"సుజాతగారి గురించి మీకు చెప్పాల్సింది ఏమీ ఉండదు. కాని, మీకూ సుజాతగారికీ సంబంధం లేక చాలకాలమే అయింది. క్షమించండి. ఇలా చెబుతున్నానని ఏమీ అనుకోవటం లేదు గదా! నిజం అనేది కొంచెం చేదుగానే వుంటుందిలెండి."

"పర్వాలేదు, చెప్పండి....నాకు తెలీని విషయం అయితే తెలుసుకోవటం మంచిదేగదా."

"అందుకే నేను చెప్పటం! ఈ విషయం ఏ భార్యా భర్తతో చెప్పదు. కాని చూస్తూ చూస్తూ — నాకు ఈ విషయంలో ఏమిటి ఇంటరెస్టు అనుకోకండి. సుజాతగారు నాకు ఆప్తమిత్రులు. ఎంత స్నేహితులైనా కొన్ని విషయాలు చెప్పటం కష్టం కదా! — అయినా యీ సంగతి ఆవిడకూ చెప్పాను. ఫలితం లేకపోయింది. అందుకే మీకు చెప్పటం."

"ఏ విషయమో చెబితే—"

"చెబుతున్నాను—పెళ్ళనేది నూరేళ్ళ పంట. దాన్ని కాపాడి ఉంచుకోవాలని యత్నించటం మనుషులు చెయ్యాల్సిన పనికాదు గదా! సుజాతగార్ని మీరు విడిచి వెళ్ళిన దగ్గర్నుంచి మేం అంద రమూ ఆవిడ్ని కళ్ళల్లో పెట్టుకొని కాపాడుకొస్తున్నాము. కాని చూడండి—కొన్ని దుష్టశక్తులు ప్రతిచోటా ఉండనే ఉంటాయి. వాటినుంచీ మా ప్రయత్నం మేం చేసి, ఆవిడ్ని దూరంగానే

ఉంచాము అనుకోండి.... మా ఆఫీసు ఆఫీసంతా ఒకటే గోల. సుజాతగారు ఎవరితోనో ....క్షమించండి"

"పర్వాలేదు, చెప్పండి. నేనేమీ అనుకోవటంలేదు. ఇలాటివి చెప్పేవారు మాత్రం ఎవరుంటారు?-" అన్నాడు రమణారావు, అతను మధ్యలో ఆగిపోవటం చూసి.

"....మీరు ఏమీ అనుకోరనే ధైర్యంతోనే చెబుతున్నాను. సుజాతగారు మీరు రావటం జరిగినా జరగకపోయినా, మా ఆఫీసులో ఓ కుర్రాణ్ణి పెళ్ళి చేసుకోవాలని అనుకొంటున్నారని ఆఫీసు అంతా పుకారుగా ఉందనుకోండి. అందులో నిజం ఉందో లేదో తెలీదు. ఇదుగో ఇపుడు మీరొచ్చారు గనుక కథ కొంచెం మారే ఉండొచ్చు."

రమణారావు ఒక్కసారి ఉలికిపడ్డాడు.

తను ఊహించుకోవటానికి సైతం ఇష్టపడనిది, కొంపదీసి నిజం కాబోతోందా?—

సుజాత అందుకే తన్ను విడాకులు....

"....ఆవిడ కోర్టులో విడాకులకోసం అప్లయి చేస్తారనీ, ఆ తర్వాత వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకొంటారనీ కూడా ఉందనుకోండి పుకారు. పుకార్లకేం, అక్షరకాలు!- కానీ అవి మంచికి దారితీసేవి అయితే పర్వాలేదు. కానీ ఇలా ఇంకో సంసారం ఆ పుకార్లవల్ల కూలిపోవటం బాగుండలేదు....అయినా ఇదంతా సుజాతగారితో కూడా అన్నాననుకోండి...."

"ఏమంది?"

"అందులో నిజం లేనేలేదంది ఆవిడ. నిజం లేకపోతే సంతోషమే. ఒకవేళ అందులో నిజం ఉండిఉంటే ఆలోచించండి. వెయ్యి అబద్ధాలైనా చెప్పి ఒక పెళ్ళి చెయ్యమన్నారు. కానీ ఆ తర్వాత పెళ్ళి విలుపుకోవటం గురించి ఎవరూ చెప్పలేదు. దానికోసం అన్ని అబద్ధాలు ఆడినా పర్వాలేదు కానీ.... సుజాతగారన్నది అబద్ధమే అయి, పుకార్లే నిజం అయితే.... వద్దులెండి. అలా అవకూడదనే అనుకుందాం - మిమ్మల్ని ఒకవేళ ఆవిడ విడాకులే కోరటం జరిగితే...." ఆగిపోయాడు అతను.

రమణారావు అతనికేసి చూస్తూ అన్నాడు- "చెప్పండి. సుజాత నన్ను విడాకులు అడగనే అడిగింది."

"అరె! అంటే.... మేం అనుకొన్నది నిజమేనన్నమాట! ఎంత ప్రయత్నించినా వీల్లేకపోయింది. అయితే.... ఇక మీరే మీ కుటుంబాన్ని కాపాడుకోవాలి. విడాకులు ఇస్తే....వద్దండీ నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేయొద్దు! అవిడకు నచ్చచెప్పి, మీ సంసారాన్ని చక్కదిద్దుకోవటం కూడా మీ విధేగదా!...."

రమణారావు నెమ్మదిగా అన్నాడు- "పోనీండి, సుజాతకు అతన్ని వివాహం చేసుకోవాలనిఉంటే చేసుకోనివ్వండి. నేనుమాత్రం ఎంతవరకు ఆపగలను?"

"మీరు ఈ మాట అంటారని నాకు తెలుసు. కానీ, మీకు తెలీని సంగతి ఇంకోటి చెబుతున్నాను. మీరిచ్చే విడాకులవల్ల మీ కుటుంబమే కాదు, ఇంకో కుటుంబంకూడా నాశనం అయిపోతుంది! ఎందుకు అంటే...."

"చెప్పండి...." రమణారావు అడిగాడు.

"ఎందుకంటే అతనికి ఇదివరకే పెళ్ళయింది గనుక- పైగా అతను సుజాతను చేసుకోడనే నమ్మకం నాకుంది గనుకే - ఎక్కువ నష్టపోయేదీ, అన్ని విధాలా నాశనం పొందేదీ మీ కుటుంబమే, మీ సుజాతే - ఆలోచించుకోండి...." అంటూ లేచిన అతనికేసి చూస్తూ అడిగాడు రమణారావు-.

"ఇంతకీ మీ పేరు చెప్పనే లేదు...."

"నా పేరు మురళి." అంటూ ఆ వ్యక్తి హోటల్‌లోంచి బయటకు వడివడిగా నడిచి జనసముద్రంలో కలిసిపోయాడు.

రమణారావు మతి పూర్తిగా మొద్దుబారిపోయింది.

సుజాత విడాకులు కోరటంలో వున్న కారణం అతనికి పూర్తిగా అర్థమైపోయింది.

సుజాత ఇంతగా ఎలా మారిపోయిందో అనుకుంటూ హోటల్ లోంచి బయటికొచ్చాడు రమణారావు.

18

సాయంత్రం అవుతోంది.

పగలంతా తీక్షణంగా కాసిన ఎండ నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది.

రమణారావు-మురళి చెప్పింది విన్నాక, మతి పోయిన వాడిలా యాంత్రికంగా ఇల్లు చేరాడు.

సుజాత విడాకులు కోరటం కేవలం మరొకర్ని చేసుకోవటానికే అయితే తనకు అభ్యంతరం లేదు.

కానీ అతనికి ఇప్పటికే పెళ్ళి అయిందన్న సంగతి....

ఈ సంగతి మరి సుజాతకు తెలుసో, తెలియదో అర్థం కాలేదు.

పెళ్ళయినవాడికి రెండో పెళ్ళాంగా వెళ్ళటానికి....

సుజాతకు తెలిసివుండదు.

తెలిస్తే చెయ్యగలిగే పని కాదు.

పైగా పెళ్ళి....

అవును.

అన్నట్లు అదీ కుదరదు.

అది అసంభవం——

సుజాతకు తను విడాకులు ఇచ్చినా, సుజాత అతన్ని చేసుకోవటం కుదరదు.

బ్రతికివున్న భార్య వుండగా, రెండో పెళ్ళి చట్ట సమ్మతం కాదు.

అంటే, చట్టాన్ని కాదని చేసుకోవటం....

అవతలి వ్యక్తి ఏ ధనికుడో అయివుంటే....

కాదు.

మధ్య తరగతి మనుషులకు మధ్య తరగతి మనుషులే పరిచయస్థులు,

పైగా సహోద్యోగి అయివుంటే....

అంతే—

ఇదంతా వెళ్ళివెళ్ళి గోతిలో పడే పద్ధతిలో కనపడింది రమణారావుకు.

ఏ కోణంలోంచి చూస్తున్నా అవతలి మనిషి ఎవరో సుజాతను మోసం చేయడమే తన లక్ష్యంగా వుంచుకున్నట్లు తోస్తోంది.

రమణారావు చాలసేపు ఆలోచించాక ఒక నిర్ణయానికి వచ్చాడు.

ఇదంతా సుజాతకు తెలిసి జరిగిందే అయితే....

వాళ్ళు అన్ని విషయాలను కలిసే ఆలోచించి వుంటారు.

ఒకవేళ తెలియకపోతే, ఈ రోజు ఈ విషయం తను చెప్పి ....చూద్దాం. పరిస్థితి ఎలా మారుతుందో అనుకొన్నాడు రమణారావు.

అలా అనుకొన్న తర్వాత సుఖంగా నిద్రపోసాగాడు—సుజాత నిజంగా తననుంచి విడాకులే కోరితే ఇవ్వటానికి సైతం సిద్ధంగా వున్నాడు ఆ క్షణంలో రమణారావు.

పగలంతా నిద్రపోయి లేచిన రమణారావుకు సాయంత్రానికి హాయిగా వుంది. బరువు అంతా దింపుకున్నంత తృప్తిగా వుంది.

సుజాత రాకకోసం ఎదురుచూడ ప్రారంభించాడు.

అయిదున్నర, ఆరు, ఆరున్నర కూడా దాటిపోయింది.

చీకట్లు నెమ్మదిగా పరుచుకోనారంభించాయి.

రమణారావులో కొంచెం సందేహం తలఎత్తింది. ఇలా తరుముకు వస్తున్న ఈ చీకట్లు తమ ఇద్దరి జీవితాల్లోనూ చీకటినే నింప బోతోందా? సుజాతకు తెలీదు మగవారి గురించి. ముఖ్యంగా తను నమ్ముకొన్న ఆ గోముఖ వ్యాఘ్రం గురించి అసలే తెలీదు.

ఏండ్లు పూండ్లు ఎన్ని గడిపినా ఆడది ఎప్పుడూ మోసగించబడుతూనే వుంది. వుంటుంది. దానికి కారణం బహుశా ఆడదాని దృష్టి భవిష్యత్తులోకి ప్రయాణం చెయ్యకపోవటమే అయి వుంటుంది! తాము చేస్తున్న పనికి కొన్నేండ్ల తర్వాత రాబోయే పరిణామాల గురించి ఊహించుకోగలిగితే ఏ స్త్రీ కూడా తప్పటడుగు వెయ్యనే వెయ్యదు అనుకొన్నాడు రమణారావు. కాలం అనేది మగాడికి నేర్పినన్ని పాఠాలు ఆడవారికి నేర్పదేమో!

చిక్కని చీకట్లు దట్టంగా ఆవరించుకున్నాక సుజాత ఇంటికి వచ్చింది.

సుజాత రావటం, వచ్చిన వెంటనే బట్టలు మార్చుకొని స్టౌ అంటించటం అన్నీ గమనిస్తూనే ఉన్నాడు రమణారావు. సుజాత ఆ తర్వాత ఇచ్చిన కాఫీ అందుకొని తాగుతూ, నెమ్మదిగా అడిగాడు రమణారావు—"ఏం ఆలోచిస్తావు సుజాతా?"

"చెప్పు సుజాతా- నీ భవిష్యత్తు అంటే నాకు ఆదుర్దా సహజం ..." అంటూ ఆగి సుజాత ముఖంలోకి చూసి-

"నాకు తెలుసు-నీకు నవ్వొస్తూ వుండి వుంటుంది. ఏడేండ్లుగా లేని ఆదుర్దా ఇప్పుడెందుకూ అని! అప్పటి పరిస్థితి వేరు. కోరి తెచ్చుకొన్న వియోగం కాదది. బలవంతంగా నేను నీ నుంచి వేరుపడ్డాను. పోలీసుల బారినుండి నేను తప్పించుకోవాలనుకున్నానే గాని నింద బారినుంచి తప్పించుకోలేకపోయాను. క్షణం ఆలోచించే సమయం వారికేసరికే అంతా జరిగిపోయింది. నా చేతిలో అంటూ ఏదీ లేకపోయింది. అందుకే మనసులో మరణించి పోయినా నీమీద నమ్మకంతో కొన ప్రాణంతో దేశంలో ఆ మూల బతకగలిగాను"....

సుజాత అంతా వింటూ నిర్లిప్తంగా వుండిపోయింది.

ఏం మాట్లాడలేదు. మళ్ళీ రమణారావు అన్నాడు.

"కాని! ....

ఈ రోజు....నీతో నా జీవితం అంతా పంచుకోవచ్చని. నా పాత జీవితంలో నేను చేసిన తప్పులకు క్షమాపణ కోరుకుని.

కొత్త చిగుర్లు తొడుగుకొందామని వచ్చిన నాకు....నీ భవిష్యత్తు అంటే అద్దా ఉండనే ఉంటుంది. చెప్పు సుజాతా! ఏడేళ్ళ ఒంటరి జీవితంలో ఏం ఉందని మళ్ళీ ఆ బ్రతుకే కోరుకొంటున్నావు?—"

సుజాత ఏమీ అనలేకపోయింది.

ఎలా చెప్పాలి తను ఒంటరి మనిషి కాదని?....

"ప్రపంచంలో ఏ వస్తువూ ఒంటరితనాన్ని కోరుకోనే కోరుకోదు. కానీ నువ్వు ఇలా ఒంటరి పక్షిలా ఎందుకు బతకాలనుకొంటున్నావో నాకు తెలీటంలేదు. నీకు తెలుసో తెలియదో, ఒంటరి స్త్రీకి మన సమాజంలో రక్షణ ఉండదు. ఎందుకు నీకు ఆ శిక్ష?...."

సుజాత క్షణం ఆగి అంది.

"నేను ఏమీ చెప్పలేను. కారణాలు అడక్కండి....దయ చేసి ..."

"అడగను. పోనీ నేనే చెబుతాను. అవునో, కాదో చెప్పు-నువ్వు ఒంటరిదానివి కావు. అవునా?—"

"అవును...."

"విడాకుల తర్వాత పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావా?—"

సుజాత ఏమీ అనలేదు.

తన బతుకులో ఏం గొప్పతనం ఉందని దాన్ని పదిమందికీ, ముఖ్యంగా భర్తకు చెప్పుకోవటం?

తన గతమే కాదు, వర్తమానం. వర్తమానంతో పాటుగా భవిష్యత్తూ....

అన్నీ తనకు శాపాలే అన్న సంగతి ఎలా చెప్పాలో తెలీలేదు సుజాతకు.

"సుజాతా....నువ్వొట్టి పిచ్చిదానవు. నీకు నీగురించే సరిగా తెలీదు. ఇంక ప్రపంచం గురించి నీకేం తెలుస్తుంది?-సుజాతా! నీకు తెలుసో, తెలియదో-నువ్వు నమ్ముకున్న వ్యక్తి....అతన్ని నమ్మటం తెలివి తక్కువ పని!—"

"అంటే?...."

"అంటే నీకు అతని గురించి సరిగ్గా తెలీదనే నా ఊహ-

నిన్ను అతను కబళించాలనే కోరికతో ఉన్నాడేగానీ నీతో కలిసి బతకాలని కాదు సుజాతా....నీకు...." అంటూ ఆగిపోయి క్షణం తర్వాత అన్నాడు రమణారావు.

"నువ్వు అతన్ని పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నావేమో! ఆ పెళ్ళి జరిగేది కాదు. ఒకవేళ జరిగినా దానికి విలువ అనేది ఉండదు. ఎందుకంటే....సుజాతా—అతనికి ఇదివరకే పెళ్ళయింది కనుక...."

సుజాతకు భయం వేసింది.

ఈయనకెలా తెలిసిపోయింది?

వచ్చి ఒక్కరోజు కాలేదు, ఒక్క రోజులోనే ఎలా తెలుసుకో గలిగాడు?—

ఒక్క రోజులోనే ఆయన తెలుసుకోగలిగిన సంగతి, తను ఎందుకు తెలుసుకోలేకపోయింది?

తెలీదు.

ఆయనే అన్నట్లు ప్రపంచం గురించి తనకు తెలీదు.

"సుజాతా....ఆలోచించు సుజాతా—అతన్ని చేసుకోవటం జరగని పని. ఒక భార్య బ్రతికి ఉండే ఇంకొకర్ని చేసుకోవటం చెల్లదు. చెల్లక పోవటమే కాదు, అది నేరం కూడాను!—ఒకవేళ అలా చేసుకొన్నా ఆవిడ ఊరుకోదు. అప్పుడు మీఇద్దరి ఉద్యోగాలకూ ఎసరువచ్చి, ఇద్దరూ ఉద్యోగంకూడా పోగొట్టుకొంటారు. వద్దు సుజాతా....అదంత మంచిపని కాదు. జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకోకు!...."

సుజాత మౌనంగా వుంది.

"విశాఖలు కోరటం కేవలం దానికే అయితే! వద్దు సుజాతా-గతాన్ని మర్చిపో, అతనితో పరిచయం పీడకల అనుకో....!"

సుజాత ఇంక ఉండబట్టలేకపోయింది. "అతనికి పెళ్ళయిం దన్న సంగతి నాకు ముందే తెలుసు!...."

"సుజాతా! అంటే తెలిసి తెలిసీ.... వద్దు సుజాతా! ఎప్పటికి అయినా అతనికి భార్యే ముఖ్యం కానీ నువ్వుకాదు. ఇప్పుడు విన్న

మోసంచేసి ఆ తర్వాత ఎంగిలాకులా విసిరే తీరతాడు. ఆలోచించు సుజాతా...."

"అన్నీ ఆలోచించుకొన్నాను." అంది సుజాత.

"అంటే- అతనితో ఉండిపోవాలనే....? విడాకులు తీసుకొని తీరాలనే?...."

"కాదండీ....ఎలాచెప్పను మీకు?.... విడాకులు మీ నుంచి కోరడం అతన్ని చేరటానికి కాదు-"

"మరెందుకు?".... మళ్ళీ అడిగాడు రమణారావు. "చెప్పు సుజాతా, ఇంకెందుకు?"

"అతను నన్ను మోసం చేశాడో, లేదో నాకు తెలీదు. నేను మోసపోయానన్నది మాత్రం నిజం. కానీ, నేను మిమ్మల్ని మోసం చేయటం నాకు ఇష్టంలేదు గనుకనే.... మీనుండి ..."

"సుజాతా....అంటే....అంటే?...." రమణారావు ఆగిపోయి అన్నాడు- "ఎంతపనిచేశావు సుజాతా!...."

"ఇంతవరకూ చెప్పి. ఇక దాచడం ఎందుకు? మీకు నేను చెప్పలేదు కానీ—మురళికీ, నాకూ ఒక బాబు కూడా....!" సుజాత ఆగిపోయింది.

రమణారావు ఉలికిపడ్డాడు. ఏంపేరు చెప్పింది? అంటే.... అతను....

"సుజాతా- ఏంపేరు చెప్పావు?...."

"మురళి...."

"మురళా? సుజాతా! మురళి మధ్యాహ్నం వచ్చి నాతో ఏం చెప్పాడో తెలుసా? సుజాతకు ఏ పరిస్థితిలోనూ విడాకులు ఇవ్వకండి. ఆమె ఇంకొకర్ని చేసుకోవాలనుకొంటోంది. అది ఆపాలని ఎంత ప్రయత్నించినా మావల్ల కాలేదు అంటూ ఎన్నిరకాలుగా చెప్పాడో తెలుసా?....సుజాతా....వాడొట్టి మోసగాడు సుజాతా! ఆఖరికి వాడి చేతుల్లో పడ్డావా? ఇంతకీ బాబెక్కడ సుజాతా?...."

సుజాత ఉలికి పడింది. అవును, ఇంతక్రితం తను వెళ్ళి

నప్పుడు కూడా.... ఆఫీసునుంచి నందినితో కలిపి మురళి ఇంటికి వెడితే....ఇంటికి తాళం వేసివుంది.

దాదాపోగంట అక్కడే వెయిట్ చేసి.... అవును బాబు....

సుజాత నెమ్మదిగా జరిగిందంతా చెప్పింది. రమణారావు అన్నీ మౌనంగా వినడం ప్రారంభించాడు తన సంసారానికి చెదలు ఎలా పట్టాయోనన్న సంగతిని!

19

రమణారావుతో తనకప్పటికే పెళ్ళయిందన్న సంగతి చెప్పి, అక్కడి నుంచి పారిపోయినట్లు ఇంటికి తిరిగి వచ్చాడు మురళి.

అతను తిరిగి ఇంటికొచ్చి చూసేసరికి బాబు ఇంకా నిద్ర పోతున్నాడు.

మురళి బాబు పక్కనే క్షణం కూర్చుని బాబు ముఖంలోకి తదేకంగా చూశాడు.

ఎంతటి నైర్మల్యం!

ఎంతటి ప్రశాంతత!!

ఎంతటి అమాయకత!!!

—తనూ సుజాత గడిపిన అందమైన క్షణాలకు అందమైన సాక్ష్యం!....

తనద్వారా సుజాతలో రూపు దిద్దుకున్న తన ప్రతిరూపం!

మురళికి బాధ కలిగింది.

నిరాశ చుట్టుముట్టింది.

ఆ నిరాశ నిలువునా దహించి వేస్తోంది. హృదయాన్ని కోసి వేస్తోంది.

అతను ఏంచేస్తున్నాడో అతనికే అర్థం కాలేదు.

ఏం చేయడమో కూడా బోధపడటం లేదు.

మనస్సు నిండా చిక్కని చీకట్లు అలుముకున్నాయి.

గతమంతా కారువెగటు;

రేపంటే విపరీతమయిన భయం;

ఇక ప్రస్తుతం సరేసరి!

జీవితాన్ని ఒక్కసారి సింహావలోకనం చేసుకొంటే ఏం మిగులుతోంది?

విజయతో గడిపిన అందమైన జీవితమా?

విజయను మోసగించిన....కాదు, అది తను చేయటం కాదు- అలా జరిగిపోయింది.

ఆ అసహ్యపు క్షణాలా?

ఇవేవీ కాకపోతే-సుజాతతో గడిపిన అబద్ధపు జీవితమా?

ఏం మిగిలింది?

ఏం కోరుకొని ఇలా తన్నే తాను నాశనం చేసుకొన్నాడు??

కొన్నాళ్ళ క్రితం-

తనకు అందమైన భార్య ఉండేది.

ఆ భార్యతో ముచ్చటైన గొడవలు ఉండేవి. ఆ గొడవలు పడడంలోకూడా ఎంతో ఆనందం వుండేది; ఎంతో మధురిమ వుండేది.

కలతలూ, కలుసుకోవడాలూ బొమ్మా బొరుసుల్లాగా జీవితం అంతా ఆవరించి ఉండేవి.

ఈరోజున....

ఈరోజున ఏం మిగిలింది!

అందమైన భార్య అందమైన గతంలా మారిపోయింది.

ముచ్చటైన గొడవలు ముచ్చటగానే మిగిలిపోయాయి.

పచ్చని కాపురంలో తనకు తానుగా చిచ్చు రగుల్చుకొన్నాడు. కలతలూ, కలుసుకోవడాలు-సమాంతరాలై జీవితం అంతా హాస్యాస్పదం అయిపోయింది.

ఇంకా ఏం మిగిలింది?....

జీవితంలో చెయ్యకూడని పనులు....

ఒకటా, రెండా?

అన్నీ చెయ్యనే చేశాడు.

సుజాతతో గడిపిన జీవితం అలాగే ఉండిపోతే బాగుండేది.

ఎక్కడో సుదూరమైన భవిష్యత్తులో జరగాల్సిన సంఘటన అతనికి ఆ క్షణంలోనే జరుగుతున్నట్లుగా అనిపించింది.

లేకపోతే, రమణారావు ఇలా అర్థాంతరంగా రావటం ఏమిటి?

అబద్ధపు జీవితం అయినా, మోసపు బతుకే అయినా ఏదో గుట్టుగా జరిగిపోతూనే ఉండేది.

అలాటిది ...

మురళిలో భయం కలిగింది.

ఎందుకు చేసింది విజయ ఇలా?

తన జీవితాన్ని ఇన్ని వంకరలు తిప్పిన వ్యక్తిగా కనపడింది విజయ.

తమాషాకు మొదలైన హస్తసాముద్రికం....

ఎక్కడికి, ఎన్ని మలుపులతో తీసుకుపోతోంది?

అంతవరకూ సుఖంగా ఉన్న సంసారం.

ఎన్ని జారుడు మెట్లలోంచి జారి, ఏ అగాధాలకు చేరుకుంది??

ఉన్నన్నాళ్ళూ హాయిగా ఉన్న బతుకుపోయి, ఇలా దొంగ బతుకుకు దాప్తీసింది!

ఏమైపోయింది ఆ జీవితం?

ఏమైపోయింది తన స్వంత సంసారం??

ఈ క్షణంలో వెతికి చూసుకొంటే ఏం కనబడుతోంది?

తన ఇంట్లో - తనూ విజయా కలిసి బతికిన గూట్లో-సుజాత కాపురం....

ఇంతకన్నా ఏముంది తను కావాల్సిన పతనం?

అయినా రమణారావు ఏంచేస్తాడు? తన కుటుంబం ఒక్కటే కాదు, మరో కుటుంబం కూడా నాశనం అయిపోతోంది తనవల్ల.

మురళికి తెలియకుండానే అతని కన్నులలోనుంచి నీరు కార నారంభమయింది. గతంలోని బాధంతా అతని కన్నులలోనుంచి నీరుగా కారిపోయాక, మురళి గుండెలు కొంచెం తేలికపడ్డాయి. ఆ క్షణంలో అతనికి-ఎవరి ఒడిలోనైనా కొంచెం విశ్రాంతి తీసుకొంటే బాగుండునని పించింది. కానీ ఎవరున్నారు-ఎవరున్నారు!

ఒకరు తన్ను కాదంటే, మరొకర్ని తను కోల్పోయాడు.

చాలాసేపు అలాగే కూర్చున్నాక, కొంచెం ఓపిక తెచ్చుకొని లేచి కాగితమూ, కలమూ అందుకున్నాడు.

"విజయకు........

ఇంతకన్నా ఇంకెలా పిలవమంటావు! ఎంత ఆప్యాయతతో పిలుద్దామనుకున్నా....నాకు తెలుసు ఆ హక్కు నేను కోల్పోయానని. అందుకే-ఇంత దూరాన్నుంచి ఇలా పిలవటం....ఈ క్షణంలో ఈ ఒడ్డున నిలబడి ఆలోచిస్తోంటే తెలుస్తోంది-ఒక్కో సంఘటన జీవితంలో ఎందుకు జరుగుతుందో తెలియదు. ఆ సంఘటన ఆ క్షణంలో చిన్నదిలా, ప్రాముఖ్యతే లేనిదిగా అనిపించినా కొన్నేళ్ళ తర్వాత ఆ సంఘటనకు ఎంత ప్రాముఖ్యముంటుందో తెలుస్తుంది. కానీ అప్పటికే చాలా జీవితం జరిగిపోయి....ఏం లాభం అపుడనుకోవటంవల్ల! అలాగే ఒక్కొక్కరిలో స్నేహం అనేది ఎందుకు ఏర్పడుతుందో చెప్పలేం. ఆ స్నేహం అలా అలా పెరిగి....కొన్నేళ్ళ తర్వాతో, కొన్నాళ్ళతర్వాతో జీవితంలో కూడని ప్రాముఖ్యం పొంది, అనుకోని విధంగా జీవితాన్ని మార్చటమూ జరగొచ్చు-అపుడు ఆలోచించినా, కాలిన చేతులు మాత్రం కాలినట్లే ఉంటాయి!

విజయా!....

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే-ఆ హస్త సాముద్రికుడు చెప్పింది చాలా తమాషాగా అనిపించింది నాకు. కానీ నీకో...?-నీకు కనపడ్డ కోణం వేరు. జీవితాన్ని జాగ్రత్తగా చూచుకోవాలనుకొన్నావు. అందుకే నా చుట్టూ అంక్షలు పెట్టబోయి, అనుమానం పెంచుకున్నావు. ఆ క్షణంవరకూ నా జీవితంలో....అవును, మచ్చ అంటూ ఏదీ లేదు.

ఝాన్సీ....ఝాన్సీ గురించి నీకు చెప్పినమాట నిజం.

ఆమెతో నేను కలిసి తిరిగిన మాటా వాస్తవం.

సినిమాలకు వెళ్ళిందీ నిజం. కానీ....ఆమెతో నాకు నువ్వు అనుకొన్నట్లుగా శారీరక సంబంధం లేనేలేదు.

చాలామంది నమ్మకపోవచ్చు కానీ మాది....కోరికలున్న స్నేహమే కానీ, హద్దు మీరలేదు.

కారణం-కోరికలన్నీ తాళి కట్టాకే తీర్చుకోవాలి అన్నది మేం ఇద్దరమూ అనుకొన్నాం గనుక.

కానీ ...తాళి కట్టేంతవరకూ కథ రాలేదు. మధ్యలో-ఎందుకో ఆగిపోయింది. కానీ నీ ఊహ....

నువ్వు నమ్మలేకపోయావు నన్ను.

ఝాన్సీతో ఇంకా కాపురం చేసే ఉంటాననేది నీ ఉద్దేశం—

నవ్వుతూ తీసిపారేసినా, నా నవ్వును కూడా నువ్వు అపార్థమే చేసుకొన్నావు. చేసుకొని క్షణక్షణం నా ఇంటిని నరకం చేసి నాలో అశాంతి రేపావు. అలాటి క్షణాలలోనే....

అనుకోకుండా సుజాత తటస్థ పడింది.

ఆమెతో స్నేహం కూడా....

ఏ పని ఎందుకు ఎవరు చేస్తారో చెప్పటం కష్టం.

నాకు తెలుసు-నేను చేస్తున్నది తప్పు అని।

నాకు తెలుసు-దానివల్ల నాకు నష్టం అని।।

నాకు తెలుసు-దానివల్ల నేనూ, నా కుటుంబం-రెండూ నష్టపోతాం అని।। అయినా అలా జరిగిపోయింది.

ఆగిపోవాల్సిన చోట ఆగిపోక, మా ఇద్దరి స్నేహం, రోజుల్లోనే చిలువలు పలువలుగా పెరిగి....

అప్పను, వెర్రితలలు వేసింది—

నేను వేస్తున్నది తప్పటడుగు అని తెలిసినా, అడుగు అటే పడింది. జీవితం దెబ్బతింటుందని తెలిసినా నేను అటే వెళ్ళాను.

అలా ఎందుకు చేశానా అని ఆలోచిస్తే-అసలు అలా ఎవరైనా ప్రవర్తించగలరా అనీ ఆలోచిస్తే....

ఏమో—

నాకే నా ప్రవర్తన విచిత్రంగా కనిపిస్తోంది.

ఏ క్షణంలో ఏ పని చేస్తున్నానో నాకే తెలీటం లేదు...."

* * *

ఉన్నట్టుండి బాబు నిద్ర లేచాడు.

మురళి రాయటం ఆపి బాబుకు సీసాలో కలిపి ఉంచిన పాలు పట్టాడు.

బాబు పాలు తాగి ఆప్యాయంగా ఆడుతోంటే, ఆదరంగా దగ్గరకు తీసుకొన్నాడు.

పకపక నవ్వుతూ, తుళ్ళుతూ, నిర్మలమైన నవ్వుతో బాబు....

ఎంత అందంగా ఉన్నాడు బాబు!!... బాబును భుజంమీదకు ఎత్తుకొని సరదాగా కొంచెంసేపు ఆడాడు.

ఆ తర్వాత బాబు అలసిపోయి, నిద్రపోతే—పక్క మీద పడుకో బెట్టి లేచాడు.

కిటికీలోకి చూస్తే దూరంగా....

అవును, వాళ్ళే....

దూరంగా వస్తూ సుజాత, రమణారావు కనబడ్డారు.

మురళి ఉలికిపడ్డాడు. అతనిలో ఆ క్షణంలో భయం అణు వణువునా ఆవేశించింది.

ఏం జరగబోతోందన్న భయం అతన్ని పూర్తిగా ఆవహిం చింది. మురళి భయం భయంగా కదిలాడు.

తన నెవరో అష్టదిగ్బంధం చేసినట్లుగా అనిపించింది అతనికి.

దారులన్నీ మూసుకొనిపోయినట్లూ తోచింది. ప్రపంచంలోని చీకట్లు అన్నీ అతని మీదకే దండయాత్రకు వచ్చినట్లు అనిపించింది మురళికి. భయం-భయంగా-ఆవేశానికి తావు ఇచ్చింది.

మురళికి-క్షణంతర్వాత తను ఏం చేస్తున్నాడో-అతనికే తెలీదు.

* * *

"ఇదే ఇల్లా?—" అంటూ సుజాతను మరోమారు అడిగి. ఋజువు చేసుకొని తలుపు తట్టబోయిన రమణారావుకు—

తలుపు దగ్గరగా వేసి ఉన్నట్లుగా అనిపించి, తలుపు లోపలకు తోశాడు. రమణారావు ముందు నడుస్తోంటే. వెనకగా నడిచింది సుజాత.

లోపల-మంచంమీద అడ్డంగా పడి ఉన్నాడు మురళీ—

అతని నోట్లోంచి నురగలు—

కెవ్వుమంది సుజాత ఒక్కసారి.

రమణారావు మురళి దగ్గరగా వచ్చాడు—

చేసిన తప్పేదో చెప్పమన్నట్లుగా అతని నోట్లోంచి నురగ పైపైకి వస్తోంది.

అతడు మృత్యువుకు దగ్గరే అయ్యాడో, బ్రతుకుకు పూర్తిగా దూరం అయ్యాడో తెలీలేదు రమణారావుకు.

అతను దగ్గరగా రావటం చూసి కళ్ళల్లోకి ఒకసారి జీవాన్ని అంతా తెచ్చుకొని, చిన్నగా నవ్వాడు మురళి. ఆ నవ్వు తర్వాత ఇక నవ్వలేనన్నట్లుగా, తనకూ అర్థంతా లేదన్నట్లుగా నవ్వడం మానేశాడు మురళి ఏం జరుగుతుందో తెలీటం లేదు సుజాతకు.

ఆఖరు కాబోతున్నది తన జీవితంలాగే అనిపించింది సుజాతకు. మురళిదీ తనదీ చిన్ని స్నేహం.

కానీ....

ఎన్ని వింత మలుపులు తిరిగి....చివరకు ఇక్కడకా....? ఇలాగా....?

భయంగా రమణారావుకు దగ్గరగా చేరింది సుజాత.

రమణారావు సుజాత భుజం మీద తట్టి, టేబిల్ మీద కాగితాలన్నీ అందుకొని చూశాడు—

మొదటి వాక్యం చదివి, సుజాతకు అందించాడు.

సుజాత మౌనంగా అందుకొంది.

రమణారావు నెమ్మదిగా మురళి పక్కకు చేరాడు—

ఏం చేశాడో ఏమో గానీ ఈ చివరి క్షణాలు ఇలా గడపవలసి వస్తోంది!

అందమైన జీవితం కావాల్సినదాన్ని తనంతట తానుగా చెప్పేసుకున్నాడు.

తనకు, తన కుటుంబానికీ తీరని అన్యాయం చేసిన వ్యక్తే అయినా రమణారావుకు ఆ క్షణంలో మురళి అంటే అపారమైన జాలి కలిగింది.

అయిదారు నిమిషాల తర్వాత మురళి జీవితం ఆఖరు పోయింది అని నిర్ణయించుకొన్నాక- రమణారావు సుజాత దగ్గి చేరాడు.

అప్పటివరకూ ఉగ్గబట్టుకొని దుఃఖాన్ని ఆపుకోగలిగిన సుజా మంచి స్నేహితుడి పలకరింపులా చల్లగా తగిలిన భర్త స్పర్శకు బావురుమంది. రమణారావు సుజాతను దగ్గరగా తీసుకున్నాడు.

గదిలోనూ గది బయటా చిక్కని చీకట్లు.

తెల్లవారటానికి ఇంకా చాలా సమయం ఉంది—

ఈ చీకట్లన్నీ తొలగిపోయాక గదా తెల్లవారటం!!

—: అయిపోయింది :—



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA133M130
పుస్తకం పేరు	ఓ జయో
తారీఖు	31/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	113
✓ పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	no
తయారు చేసినది	Susmitha
పేజీలు విడదీసినది	Tasin
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	HASEEMA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good